అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

గురువారం 10-8-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 221 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 14 పేజీలు వెల : 6.50

నోరు అదుపులో పెట్టుకో..

బీజేపీ ఎంపీ దూబే వ్యాఖ్యలపై సీపీఐ (ఎం) ఆగ్రహం

న్యూఢిల్లీ : బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే నోరు అదుపులో పెట్టుకోవాలని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో గట్టిగా వార్నింగ్ ఇచ్చింది. లోక్‌సభలో చర్చ సమయంలో బీజేపీ ఎంపీ దూబే సీపీఐ (ఎం) పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. సీపీఐ(ఎం) పార్టీని ఉద్దేశిస్తూ.. 'దేశ ద్రోహ పార్టీ' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ.. పొలిట్‌బ్యూరో బుధవారం ఓ ప్రకటనను విడుదల చేసింది. పార్లమెంటరీ విధానాలను ఉల్లంఘిస్తూ.. తన వాదనను వాస్తవమని నిరూపించేందుకు వేలాది మెయిల్స్‌ను రికార్డు చేయాలని చూశారు. ఈ విధంగా చేయడం ద్వారా ఆయన ఆరోపణలు అవాస్తమని రుజువయ్యాయని ...13లో



నేడు అవిశ్వాసంపై ఓటింగ్

ప్రధాని మోడీ హాజరయ్యేనా?

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు పెట్టిన అవిశ్వాస తీర్మానంపై నేడు (గురువారం) ఓటింగ్ జరగనుంది. పార్లమెంట్‌కు రాకుండా ఉన్న ప్రధాని మోడీని సభకు రప్పించి, మాట్లాడించడానికి ఒక సాధనమే ఈ అవిశ్వాస తీర్మానమని ప్రతిపక్షాలు మొదటి నుంచి చెబుతున్నాయి. అది నేడు నెరవేరనుంది. అవిశ్వాస తీర్మానంపై ప్రధాని మోడీ నేడు సమాధానం ఇవ్వాల్సి ఉన్నది. అయితే ఈ తీర్మానంపై జరిగే ఓటింగ్‌లో ...6లో

'అవినీతికి ప్రతిరూపం ఇండియా కూటమి'


- కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ



కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ మాట్లాడుతూ అవినీతి, వారసత్వ రాజకీయాలు దేశాన్ని విడిచిపెట్టిపోవాలన్నారు. "మీది ఇండియా కాదు, అవినీతికి ...6లో

మణిపూర్ సీఎంను మార్చాల్సిన అవసరం లేదు

- బీరెన్‌కు అమిత్‌షా సమర్థన



మణిపూర్‌లో హింసను అరికట్టడంలో పూర్తిగా విఫలం అయిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని కేంద్ర హోం మంత్రి అమిత్ షా సమర్థించారు. బుధవారం ...6లో

మణిపూర్‌కు అఖిలపక్షాన్ని పంపాలి

- అన్ని రంగాల్లో తెలంగాణ నెంబర్ 1
- కేంద్రం నయా పైసా సాయం చేయటం లేదు : బీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వరరావు



మణిపూర్‌కు అఖిలపక్షాన్ని పంపాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత నామా నాగేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. వ్యవసాయం, విద్యుత్, సాగు, తాగు నీటి వంటి రంగాల్లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా ఉందని, కేంద్రం మాత్రం నయాపైసా సాయం చేయడం లేదని విమర్శించారు. కొత్తగా ...13లో



మణిపూర్‌లో భారతమాత హత్య

అందుకే ప్రధాని మోడీ మణిపూర్ వెళ్లలేదు : కేంద్రంపై రాహుల్ గాంధీ ఫైర్

మణిపూర్‌లో మహిళలను హత్య చేయడమంటే, భారత మాతను హత్య చేయడమేనని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. అందుకే ప్రధాని మోడీ మణిపూర్ వెళ్లలేదని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్ష కూటమి 'ఇండియా' ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై బుధవారం రెండోరోజు కూడా చర్చ కొనసాగింది. ఈ సందర్భంగా చర్చలో పాల్గొన్న రాహుల్ గాంధీ బీజేపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. 'భారత్ అంటేనే ఓ గొంతు. భారత్ మన ప్రజల గొంతుక. అది ప్రజల హృదయ స్పందన. అలాంటి గొంతుకను మీరు(బీజేపీ ప్రభుత్వం) మణిపూర్‌లో హత్య చేశారు. అంటే భారత మాతను మీరు మణిపూర్‌లో ...6లో



సంపదపై సమాన హక్కు ఇవ్వండి

దేశంలో వెలిగిపోతున్నది ఆ నలుగురే

- ప్రజలపై విపరీత భారాలు..కార్పొరేట్లకు రాయితీలు
- బీజేపీ ప్రభుత్వ విధానాలపై క్విట్ ఇండియా స్ఫూర్తితో ఉద్యమాలు
- మోడీ కార్మిక, రైతు వ్యతిరేకి
- ఇందిరా పార్కు వద్ద ట్రేడ్ యూనియన్లు, రైతు సంఘాల ఆధ్వర్యంలో మహాపడావ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పౌరులందరికీ ఉమ్మడి పౌరస్మృతి ఉండాలని అంటున్నది గదా..దమ్ముంటే దేశ సంపదపై ప్రజలందరికీ సమాన హక్కు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర కార్మిక, రైతు సంఘాల నేతలు డిమాండ్ చేశారు. దేశంలో నేడు కేవలం నలుగు వ్యక్తులు మాత్రమే వెలిగిపోతున్నారని విమర్శించారు. నిత్యావసరాల ధరలు పెంచుతూ, పన్నుల పేరుతో కేంద్ర పాలకులు భారాలు మోపుతూ ప్రజల బతుకులను కేంద్ర పాలకులు చిదిమేస్తున్నారనీ, అదే సమయంలో కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రూపాయల రాయితీలిస్తున్నారని విమర్శించారు. మోడీ సర్కారు అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా పోరాటాలను ఉధృతం చేస్తామనీ, దేశాన్ని కాపాడుకుంటామని ప్రతినబూనారు. కేంద్ర కార్మిక, రైతు సంఘాల సంయుక్త పిలుపు మేరకు బుధవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద మహాపడావ్ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ అఖిల భారత కోశాధికారి ఎం.సాయిబాబు, ఐఎన్‌టీయూసీ ఆలిండియా ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగన్న గౌడ్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం, బీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారన్న, హెచ్ఎంఎస్ ఆలిండియా కార్యదర్శి సుదర్శన్‌రావు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్‌కె బోస్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ఆర్.జనార్ధన్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ, ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాయల చంద్రశేఖర్, రైతు కూలి సంఘం రాష్ట్ర కార్యదర్శి మండల వెంకన్న, తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వెంకటయ్య, రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకులు విస్సా కిరణ్, తెలంగాణ రైతు కూలి సంఘం కార్యదర్శి ఎం.భిక్షపతి, తదితరులు మాట్లాడారు. బీజేపీ పాలనలో ప్రతి ఒక్కరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రయివేటు పరం చేస్తున్నారన్నారు. బ్రిటీష్‌పాలకులపైనా, స్వతంత్ర్యం వచ్చాక మన పాలకులపైనా పోరాడి, కొట్లాడి తెచ్చుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడానికి మోడీ ఎవరు? అని ప్రశ్నించారు. బ్రిటీష్ పాలకుల కంటే దుర్మార్గంగా ఆయన వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కుల, మత, ప్రాంతాల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతూ ఓట్లు సాధించి గద్దెనెక్కడంపైనే బీజేపీ దృష్టి ఉందని ఆరోపించారు. మోడీ పచ్చి ఫాసిస్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. హక్కుల గురించి, పాలకుల విధానాల గురించి ప్రశ్నించే మేధావులు, రచయితలు, కార్మిక, రైతు ...13లో



భారత క్రికెటర్ మిన్ను మణిని సత్కరిస్తున్న కేరళ సీఎం పినరయి విజయన్

కేరళ కాదు..కేరళం

- కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం..
- పేరు ఎందుకు మార్చాలో చెప్పిన సీఎం పినరయి విజయన్

తిరువనంతపురం: కేరళ పేరును 'కేరళం' గా మార్చాలనే తీర్మానాన్ని ఆ రాష్ట్ర అసెంబ్లీ బుధవారం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని ముఖ్యమంత్రి పినరయి విజయన్ సభలో ప్రవేశ పెట్టారు. ఈ తీర్మానానికి సభలోని అన్ని పక్షాల నాయకులు ఏకగ్రీవంగా, ఎలాంటి సవరణలు లేకుండా ఆమోదం తెలిపారు. దీంతో రాష్ట్రం అధికారిక పేరును అన్ని భాషల్లో 'కేరళం'గా మార్చాలని సీఎం కేంద్రాన్ని కోరారు. ఈ తీర్మానాన్ని సభలో ప్రవేశపెడుతూ.. ...13లో

రేవంత్‌రెడ్డి.. తెలంగాణకు పట్టిన వ్యాధి

బీజేపీవి.. పొద్దున లేస్తే హిందు, ముస్లిం గొడవలే

- ఎంపీ అరవింద్ సంస్కారహీనుడు : నిజామాబాద్‌లో మంత్రి కేటీఆర్



నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/నిజామాబాద్ రూరల్

'మూడు గంటలు కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలా? మతం మంటల బీజేపీ కావాలా? మూడు పంటలు పండించే కేసీఆర్ కావాలో మీరే తేల్చాలి. రేవంత్ రెడ్డి నువ్వు నిఖార్సయిన తెలంగాణ వాదివా? తెలంగాణ వాదివి కావు.. తెలంగాణకు పట్టిన వ్యాధివి. నోట్ల కోసం ఓట్లు అమ్ముకున్న క్రిమినల్‌వి. రైతులకు మూడు గంటలు కరెంట్ ఇస్తే చాలు అంటావా? కాంగ్రెస్‌లో నువ్వు కూర్చోవాలన్నా.. నిలబడాలన్న.. ఢిల్లీకి వెళ్లి అనుమతి తీసుకోవాలి' అంటూ ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. నిజామాబాద్ నగరంలో బుధవారం పర్యటించిన మంత్రి కేటీఆర్.. పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. నిజామాబాద్ ఐటీ హబ్‌ను ప్రారంభించిన అనంతరం ఎన్ఏసీ సెంటర్‌ను ప్రారంభించారు.

అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయంతో పాటు, మినీ ట్యాంక్ బండ్, అత్యాధునిక హంగులతో నిర్మించిన శ్మశానవాటికను మంత్రి వేముల, ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తతో కలిసి ప్రారంభించారు. మధ్యాహ్నం మున్సిపల్ కార్మికులతో సహపంక్తి భోజనాలు చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ ...13లో

రాజకీయం కాదు.. బాధితులను ఆదుకోండి

పేదలకు నిత్యం అండగా ఎర్రజెండా : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి, పోతినేని

- మోరంచపల్లి, గోవిందరావుపేటలో బాధిత ప్రజలకు ఆర్థిక సాయం





నవతెలంగాణ-భూపాలపల్లి/గోవిందరావుపేట

ప్రభుత్వాలు వరద రాజకీయాలు చేయడం మానుకొని, చేతనైతే బాధితులకు సహాయక చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్‌రావు సూచించారు. ఎలాంటి కష్టాలు, సమస్యలు వచ్చినా పేదలకు ఎల్లప్పుడూ ఎర్రజెండా అండగా ఉంటుందని స్పష్టంచేశారు. బుధవారం ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో ప్రేరణ స్వచ్ఛంద సేవా సంస్థ ...13లో

ముస్లిం వ్యాపారాలపై నిషేధం

- హర్యానాలో 50 పంచాయతీలు కీలక నిర్ణయం



చండీగఢ్: బీజేపీ పాలిత రాష్ట్రమైన హర్యానాలో ముస్లిం వ్యాపారుల ప్రవేశంపై పంచాయతీలు నిషేధం విధించాయి. అలాగే గ్రామాల్లో నివసించే ముస్లింలు వారి పత్రాలను పోలీసులకు సమర్పించాలని పేర్కొన్నాయి. ఈ మేరకు సర్పంచులు సంతకం చేసిన లేఖలను ...13లో

గాంధీ మునిమనవడు అరెస్టు

- మహా పోలీసుల నిర్బంధంలో తుషార్ గాంధీ, తీస్తా సెతల్వాద్



ముంబయి : క్విట్ ఇండియా డే నిరసనల్లో పాల్గొనకుండా మహాత్మాగాంధీ ముని మనవడు తుషార్ గాంధీ, ఉద్యమకారిణి తీస్తా సెతల్వాద్‌ను మహారాష్ట్ర పోలీసులు బుధవారం నిర్బంధించారు. శాంత క్రూజ్ పోలీస్ స్టేషన్‌లో తనను నిర్బంధించినట్టు తుషార్ గాంధీ సోషల్ మీడియా ...13లో

న్యూస్‌క్లిక్ ఎడిటర్-ఇన్-చీఫ్ ఫ్లాటు జప్తు

- మనీలాండరింగ్ కింద ఈడీ చర్య



న్యూఢిల్లీ : మనీ లాండరింగ్ ఆరోపణలపై విచారణ జరుపుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) న్యూస్‌క్లిక్ పోర్టల్ ఎడిటర్-ఇన్-చీఫ్ ప్రబీర్ పుర్కాయస్థకు చెందిన ఫ్లాటును జప్తు చేసింది. పోర్టల్‌పై వచ్చిన ఆరోపణలకు సంబంధించి ఈడీ త్వరలోనే ఛార్జిషీటు దాఖలు చేసే అవకాశం ఉంది. పుర్కాయస్థ నివాసంపై ఈడీ 2021 సెప్టెంబర్‌లో దాడి ...6లో



విచారణ నుంచి తప్పుకున్న సుప్రీంకోర్టు జడ్జి

- ఉమర్ ఖాలీద్ బెయిల్ పిటిషన్ విషయంలో అనూహ్య పరిణామం


న్యూఢిల్లీ: ఢిల్లీ అల్లర్లలో ఉమర్ ఖాలీద్ ప్రమేయం ఉందన్న ఆరోపణలపై జరగనున్న బెయిల్ పిటిషన్‌ను విచారణలో కీలక పరిణామం చోటు చేసుకున్నది. సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పి.కె. మిశ్రా ఈ బెయిల్ పిటిషన్ విచారణ నుంచి తనంతట తాను తప్పుకున్నారు. దీంతో జస్టిస్ ఎ.ఎస్.బోపన్న నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ పిటిషన్ విచారణను వాయిదా వేసింది. ఇది వేరే బెంచ్ ముందుకు వస్తుందని జస్టిస్ బోపన్న అన్నారు. తదుపరి న్యాయమూర్తుల కూర్పుతో ఆగస్టు 17న తదుపరి విచారణ చేపట్టనున్నట్టు ధర్మాసనం పేర్కొన్నది. అయితే, ఈ పిటిషన్ విచారణ నుంచి జస్టిస్ మిశ్రా తప్పుకోవడానికి గల కారణాలు తెలియరాలేదు.

ఉమర్ ఖాలీద్ ఇప్పటికే 1050 రోజులు జైలులో ఉన్నాడు. అంతేగాక, ఆయనపై చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివారణ) చట్టం కింద అభియోగాలు మోపారు. బెయిల్ కోసం ఆయన చేసిన పిటిసన్‌ను ఢిల్లీలోని ట్రయల్ కోర్టు గతేడాది మార్చిలో తిరస్కరించింది. అతను గతేడాది ...13లో

గజ్వేల్ నుంచి.. కేటీఆర్..

స్థానిక బీఆర్ఎస్‌లో రెండు గ్రూపులు

- ఇతరులెవ్వరు పోటీ చేసినా నెగిటివ్ ఫలితం
- ఇంటలిజెన్స్ రిపోర్టుతో తెరపైకి యువరాజు పేరు
- కామారెడ్డి లేదా పెద్దపల్లిలో కేసీఆర్..!
- మెదక్ ఎంపీ సీటుపై వంటేరు కన్ను



ఇప్పటి వరకూ కేసీఆర్ అంటే గజ్వేల్.. గజ్వేల్ అంటే కేసీఆర్ అంటారు.. ఇక నుంచి గజ్వేల్ అంటే కేటీఆర్.. కేటీఆర్ అంటే గజ్వేల్ కానుందా..? అంటే అవుననే చర్చ నడుస్తోంది. తండ్రి స్థానంలో తనయుడు పోటీ చేయబోతున్నట్టు తెలుస్తోంది. దాంతో సీఎం కేసీఆర్ కామారెడ్డి లేదా పెద్దపల్లికి షిఫ్ట్ అవుతారనే చర్చ సాగుతోంది. ఉత్తర తెలంగాణలో పట్టుబిగించేందుకు ఆ ప్రాంతంలో కేసీఆర్ పోటీ చేయాలనే వ్యూహంలో భాగంగానే ఈ మార్పులకు అవకాశముందంటున్నారు. కేసీఆర్ స్థానంలో కేటీఆర్ గజ్వేల్‌కు వస్తే గెలుపు సునాయాసం కావడమే కాకుండా స్టార్ క్యాంపెయినర్‌గా ఇతర జిల్లాలకు ఎక్కువ సమయం ఇవ్వడానికి వీలుంటుందనే ఆలోచన చేస్తున్నట్టుగా ప్రచారం జరుగుతోంది.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం నుంచి సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2014, 2018లో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రి అయ్యారు. కేసీఆర్‌పై పోటీ చేసిన వంటేరు ప్రతాప్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడంతో రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మెన్ పదవి ఇచ్చారు. అప్పటి నుంచి గజ్వేల్ నియోజకవర్గంలో విపక్షాల ఉనికే లేకుండా పోయింది. బీఆర్ఎస్‌గా పార్టీ పేరు మారినందున కేసీఆర్ దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించే అవకాశముంది. అందుకే వచ్చే ఎన్నికల్లో ఆయన గజ్వేల్ నుంచి కాకుండా కామారెడ్డి లేదంటే పెద్దపల్లి.. పరిస్థితులను బట్టి మరో చోటి నుంచి పోటీ చేయొచ్చంటున్నారు. మహారాష్ట్రలోని ఓ నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీ చేసి అక్కడ పట్టు బిగించాలని చూస్తున్నట్టు కూడా తెలుస్తోంది. కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మీడియాతో మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేయబోతున్నట్టు వెల్లడించారు. అదే జరిగితే గజ్వేల్ నుంచి ఎవరు పోటీ చేస్తారనే చర్చ ముందుకొచ్చింది. స్థానికంగా బీఆర్ఎస్ బలంగానే ఉంది. కానీ..! పార్టీలో గ్రూపులున్నాయి. అనైక్యత వల్ల కేసీఆర్ తప్ప ఇంకెవ్వరు పోటీ చేసినా బీఆర్ఎస్‌కు నెగిటివ్ ఫలితం వస్తుందంటూ ఇంటలిజెన్స్ చేసిన సర్వేలో తేలడంతో ...3లో

వైసీపీ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు ప్రజలు సిద్ధం

- బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షులు తోట

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కూల్చివేతలతో ప్రారంభమైన వైసీపీ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు ఏపీ ప్రజలు సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షులు తోట చంద్రశేఖర్ విమర్శించారు. బుధవారం విజయవాడకు చెందిన వైసీపీ రాష్ట్ర లీగల్ సెల్ మాజీ సభ్యులు పూజల సాయికృష్ణ ఆజాద్, పాలడుగు నగేష్, వెంకటేష్ సహా పలు జిల్లాల నాయకులు ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా తోట మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ప్రజా సమస్యలు పట్టని పాలకులు ప్రతిపక్షాలపై విమర్శలు చేసేందుకే ప్రాధాన్యమివ్వడం దురదృష్టకరమని అన్నారు. ఎంతో విలువైన సహజ సంపదను వైసీపీ నేతలు దోచుకుంటూ రాష్ట్రాన్ని దివాళా తీయిస్తున్నారని చెప్పారు. సీఎం జగన్ ప్రత్యేక హోదా, విభజన హామీలను సాధించకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి సాగిలపడిపోయారని ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతుంటే ఏపీలో పాలకులు కులరాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు.

12న పాత పెన్షన్ సాధనకు చలో హైదరాబాద్

- ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఉద్యోగుల రాష్ట్రస్థాయి మహాసభ
- ఎన్‌పీఎస్‌ను అంతం చేసేందుకే పోరాటం : సీపీఎస్ యూనియన్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్)ను అమలు చేయాలంటూ తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్‌ఈయూ) ఆధ్వర్యంలో ఈనెల 12న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టింది. నాంపల్లిలోని ఎగ్జిబిషన్‌గ్రౌండ్‌లో మధ్యాహ్నం మూడు గంటలకు రాష్ట్రస్థాయి మహాసభను నిర్వహించనుంది. ఈ సభను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నరేందర్‌రావు ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. 'అభి నహీతో కభీ నహీ' నినాదంతో రాష్ట్రంలోని అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో పాత పెన్షన్ సాధన సంకల్ప యాత్రను 33 జిల్లాల్లో నిర్వహించామని టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్ చెప్పారు. ఉద్యోగుల పొట్ట కొట్టి పెట్టుబడి దారుల పెట్టెలు నింపడానికి పుట్టిందే సీపీఎస్/ఎన్‌పీఎస్ అని విమర్శించారు. దాన్ని అంతం చేయడం కోసమే ఈ పోరాటం చేస్తున్నామనీ, అందులో భాగంగానే ఈనెల 12న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, అర్చన, సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కోటకొండ పవన్, హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి, శ్యాం సుందర్, నాయకులు అరవింద్, అంజిరెడ్డి, రెడ్డప్ప, మల్లేష్, ప్రవీణ్, భాస్కర్, మల్లేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సబ్బండ వర్ణాల సాహిత్య సృష్టి

- ఎవరి గురించి రాశామో వారితోనే ఆవిష్కరణలు : సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరి గౌరీశంకర్



నవతెలంగాణ- కల్చరల్

సబ్బండ వర్ణాలు, వృత్తి కులాల కోసమే సాహిత్య సృష్టి చేసినప్పుడు అది వారి వద్దకు చేరుకుంటే అంతకన్నా సాహిత్యానికి వేరే ప్రయోజనం లేదని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరి గౌరీశంకర్ అన్నారు. బుధవారం హైదరాబాద్ రవీంద్రభారతిలోని సాహిత్య అకాడమీలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వనపట్ల సుబ్బయ్య రాసిన 'బహుజన బావుటా', దామెర రాములు రాసిన 'నేను సావిత్రిబాయి పూలే మాట్లాడుతున్నాను' దీర్ఘ కవితలను తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రచురించిందని చెప్పారు. వాటిని చేతివృత్తుల వారిచే రాష్ట్రంలోని 33 జిల్లాలతోపాటు ఇతర రాష్ట్రాలతో కలిపి మొత్తం 150 ప్రాంతాల్లో ఆవిష్కరింపజేశామన్నారు. జ్యోతిబాపూలే, సావిత్రిబా పూలేలు బడుగు బలహీన బహుజన వర్గాల ప్రజలకు అమ్మానాన్నల వంటి వారని చెప్పారు. అలాంటి త్యాగధనులపై రాసిన పుస్తకాలను సాహిత్య అకాడమీ ప్రచురించిందని వివరించారు. కష్టజీవుల కన్నీళ్ళ కథలే నిజమైన ప్రజా సాహిత్యమనీ, కమ్మరి కొలిమి, కుమ్మరి చక్రం, జాలరి పగ్గం, సాలెల మగ్గం, శరీర కష్టం స్ఫురింపజేసే గొడ్డలి, రంపం, కొడవలి, నాగలి సహస్రవత్తుల, సబ్బండ వర్ణాలకు సంబంధించిన పుస్తకాలు ప్రచురించి, ఆ పుస్తకాలను ఆ చేతివృత్తుల వారితో ఆవిష్కరింపజేయడంతో వారి ముఖాల్లో ఆనందం వెల్లి విరిసిందని తెలిపారు. తెలంగాణాతోపాటు మహారాష్ట్రలోని ముంబయిలో డా.అంబేద్కర్ ఇంటి ముందు ఆవిష్కరించి నట్టు చెప్పారు. అలాగే జ్యోతీబాపూలే తిరుగాడిన పూణేలో, సావిత్రిబా పూలే విశ్వవిద్యాలయంలోని విగ్రహం వద్ద ఆవిష్కరణలు జరిగినట్టు తెలిపారు. నాందేడ్, షోలాపూర్, నాగపూర్లతో పాటు పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో ఈ పుస్తకావిష్కరణ జరిగిందన్నారు. ఎవరి గురించి సాహిత్యం రాయబడిందో వాళ్ల వాకిలి వద్దకు చేర్చాలన్నదే తమ ఉద్దేశమని చెప్పారు. ప్రజల వద్దకు సాహిత్యాన్ని తీసుకు పోవాలన్న సీఎం కేసీఆర్ దార్శనిక ఆలోచనలకు అనుగుణంగా సాహిత్య అకాడమీ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. సామాజిక చైతన్యాన్ని కలిగించే సాహిత్యం బతుకులను మార్చుకునే ప్రేరణ అవుతుందన్నారు. తెలంగాణ భూమిలో ఉన్న విలువైన యక్షగానాలు, జముకుల కథల వంటి అనేక కళారూపాలు, సాహిత్య ప్రక్రియల సంపదను వెలికితీసే బృహత్తర బాధ్యత ఉందన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ ఇంతకు ముందు గిరిజన కథా సంకలనం "కేస్లా కథలు" తీసుకొచ్చిందని, విస్మృత సాహిత్యాన్ని పునరుద్ధరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. "మనవూరు-మనచెట్లు" కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల మంది విద్యార్థులు తమ ఊరిలోని చెట్ల గురించి కథలు రాశారని, 33 జిల్లాల బాలసాహిత్యాన్ని 33 పుస్తకాలుగా ఈ నెలాఖరులోగా ప్రచురించి విడుదల చేస్తామని తెలిపారు.

రైతు ఆత్మహత్యలు లేని పాలన కోసం దేశంలో కేసీఆర్ నాయకత్వంలో సర్కార్ రావాలి

మహారాష్ట్ర రైతుల తీర్మానం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో రైతు ఆత్మహత్యలులేని పాలన కోసం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దేశంలో అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ రావాలని మహారాష్ట్ర రైతులు తీర్మానించారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ మోడ్ పాలనతో తెలంగాణలో అన్నదాతల ఆత్మహత్యలు కనిపించడం లేదనీ, ఇప్పుడు వ్యవసాయం పండగలా మారిందనీ, అదే పాలన మహారాష్ట్రలోనూ కోరుకుంటున్నామని తెలిపారు. తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో లక్షల ఎకరాలకు సాగునీరు, వ్యవసాయానికి 24 గంటల పాటు ఉచిత కరెంట్, రైతు బంధు, రూ.5 లక్షల రైతు బీమా లాంటి పథకాలతో రైతులంతా సంతోషంగా పంటల సాగు చేస్తున్నారని చెప్పారు. ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్ రాష్ట్రాన్ని దాటేసి మొదటి స్థానంలో నిలిచిందని షెట్కారీ సంఘటన నేతలు గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రైతన్నలు ఇప్పుడు దేశానికి అన్నంపెట్టే అన్నదాతలయ్యారని ప్రశంసించారు.

షెట్కారీ సంఘటన్ మహారాష్ట్ర అధ్యక్షుడు రఘునాథ్ పాటిల్ ఆధ్వర్యంలో సాంగ్లీ జిల్లా, ఇస్లాంపూర్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రాష్ట్రవ్యాప్తంగా వున్న షెట్కారీ సంఘటన నేతలు కార్యకర్తలతో సహా పలు రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. మహారాష్ట్ర బీఆర్ఎస్ ఇంచార్జీ కల్వకుంట్ల వంశీధర్ రావు సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. లక్ష్యంతో కూడుకున్న రాజకీయాలు చేసే కేసీఆర్ పనితీరు, మిషన్ మోడ్ పాలన ఇప్పుడు దేశమంతా కోరుకుంటున్నదని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

బాసర ఆర్జీయూకేటీ వద్ద ఆందోళన

- విద్యార్థి కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
- రాజకీయ పార్టీల నేతల డిమాండ్



నవతెలంగాణ-బాసర

నిర్మల్ జిల్లా బాసర ఆర్జీయూకేటీ యూనివర్సిటీ వద్ద బుధవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆందోళన చేశారు. యూనివర్సిటీలో ఏడాది కాలంలో నలుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించకపోవడంపై వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర జన సమితి విద్యార్థి విభాగం అధ్యక్షుడు సర్దార్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నాయకులు ఆర్జీయూకేటీ ప్రధాన ద్వారం నుంచి లోపలికి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. వారిని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆనంద్‌రావు పటేల్, ఇతర నాయ కులను ప్రధాన ద్వారం వద్ద పోలీ సులు అడ్డుకొని అరెస్టు చేశారు. యూనివర్సిటీలో విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించక పోవడం, సమస్యలపై తల్లి దండ్రులు యూనివర్సిటీ అధికారుల దృష్టికి తీసు కెళ్లినా పరిష్కారానికి మొగ్గు చూపడం లేదని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి అరవింద్ ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీలో చదువుతున్న పేద ప్రజల బిడ్డలు ఆత్మహత్య చేసుకుంటున్నా మంత్రులు, అధికారులు భద్రత చర్యలు తీసుకోవడంలో విఫలమ య్యారని అన్నారు.

బాసర ట్రిపుల్‌ఐటీలో ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరపాలి ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బాసర ట్రిపుల్ ఐటీలో వరుసగా జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ ఏడాది బబ్లూ ఆత్మహత్యతో ఇది నాలుగోదని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు చనిపోతున్నా విశ్వవిద్యాలయ అధికారులు, ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ట్రిపుల్ ఐటీలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆత్మహత్యలపై ప్రభుత్వం స్పందించి సమగ్రమైన విచారణ జపించాలని డిమాండ్ చేశారు. చనిపోయిన విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

విద్యార్థుల ఆత్మహత్యలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కాంగ్రెస్ ముథోల్ ఇన్‌చార్జి ఆనంద్‌రావు పటేల్ డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణకు కమిటీల పేరుతో కాలయాపన చేయడం తప్ప సంబంధిత అధికారులపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని, ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి మృతి నేపథ్యంలో ఆర్జీయూకేటీ ప్రధాన ద్వారం వద్ద పోలీసు బలగాలను భారీగా మోహరించారు. తనిఖీలు చేసిన తర్వాతే యూనివర్సిటీలోకి అనుమతిస్తున్నారు.



సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకరత్ నేతృత్వంలో ఐద్వా అధ్యక్షురాలు పికె శ్రీమతి, ప్రధాన కార్యదర్శి మరియం ధావలే, తదితరుల బృందం మణిపూర్‌లో పర్యటించింది. కాంగ్‌పోక్పీ జిల్లాలో పలువురు బాధిత కుటుంబ సభ్యులను బృంద సభ్యులు పరామర్శించారు. హింసాకాండలో తన ఏడేండ్ల కుమారుడిని, భార్య, ఆమె స్నేహితురాలిని కోల్పోయిన జాషువా అనే వ్యక్తిని కూడా వారు పరామర్శించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. లైంగిక దాడి, అనంతరం హత్యకు గురైన ఇద్దరు యువతుల తల్లిదండ్రులను కూడా ఐద్వా ప్రతినిధులు కలిసి.. ఓదార్చారు.

మణిపూర్ తగలబడుతుంటే మోడీ, షా ఓట్ల వేట

లోక్ సభలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

గడిచిన తొమ్మిదేండ్లుగా ఈ దేశంలో విభజించు పాలించు అనే విధానాన్ని బీజేపీ అవలంభిస్తోందని, మణిపూర్‌తో సహా దేశంలోని పలు చోట్ల జాతుల మధ్య వైరాన్ని పెంచిపోషిస్తూ బీజేపీ పార్టీ తన అధికారాన్ని పదిలం చేసుకోవాలని చూస్తోందని మల్కాజ్ గిరి ఎంపీ, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం లోక్ సభలో ఇండియా కూటమి ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. ప్రధానికి ఆదివాసీలు, గిరిజనుల పట్ల చులకనభావం ఉందని, ప్రపంచ ఆదివాసీ దినోత్సవం రోజైనా పార్లమెంట్‌కు వచ్చి దేశంలో ఆదివాసీలు, గిరిజనులపై జరుగుతున్న దాడులపై స్పందిస్తారని అంతా భావించామని కానీ ఆయన రాలేదన్నారు. ఆదివాసీలు, గిరిజనులపై ప్రధానికి చులకనభావమన్నారు. మణిపూర్‌లో జరిగిన దాడులపై ప్రధాని జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో ఆడబిడ్డలు కాలిపోయి, అక్కడి ప్రజల తలలు తెగిపడుతుంటే బాధ్యత వహించాల్సిన ప్రధాని మోడీ, హోంశాఖ మంత్రి అమిత్ షాలు కర్నాటకలో ఓట్ల వేటలో ఉన్నారని ఆరోపించారు.

కేసీఆర్ బీసీ ద్రోహి : బూర నర్సయ్య గౌడ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేసీఆర్ బీసీ ద్రోహి అనీ, ఎన్నికల్లో లబ్ది కోసమే లక్ష భిక్ష మాట ఎత్తుకున్నారని బీజేపీ నేత బూర నర్సయ్య గౌడ్ విమర్శించారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. ఈ నెల 12న బీసీల ఆత్మగౌరవం కోసం రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్నామని ప్రకటించారు. రూ.18 లక్షల కోట్ల తెలంగాణ బడ్జెట్‌లలో బీసీలకు ఏం చేశారో శ్వేత పత్రం విడుదల చేసే దమ్ముందా అని ప్రశ్నించారు.

నేడు ఆర్‌బీఐ సమీక్షా ముగింపు

వడ్డీ రేట్లు యథాతథం..!

ముంబయి : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ద్వైమాసిక ద్రవ్య పరపతి సమీక్షా నేటితో ముగియనుంది. మూడు రోజుల పాటు సాగిన ఆర్‌బిఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) భేటీలో వడ్డీ రేట్లపై కీలక నిర్ణయం తీసుకోనున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ సమీక్షా నిర్ణయాలను వెల్లడించనున్నారు. దేశంలో టమాట ధరలు భారీగా పెరగడం, ఉల్లి, పప్పుల ధరలు ప్రమాద ఘంటికలను మోగిస్తున్న వేళ ఆర్‌బీఐ సమీక్షా అత్యంత కీలకం కానుంది.

స్వరాజ్ నుంచి కొత్త హార్వెస్టర్ విడుదల

హైదరాబాద్ : ప్రముఖ ట్రాక్టర్ బ్రాండ్ మరియు మహీంద్రా గ్రూప్‌లో భాగమైన స్వరాజ్ ట్రాక్టర్స్ బుధవారం కొత్త 'స్వరాజ్ 8200 వీల్ హార్వెస్టర్' ను విడుదల చేసింది. ఇందులో మెరుగైన ఇంధన సామర్థ్యం, సాంకేతికంగా అధునాతన ఫీచర్లు ఉన్నాయని ఆ కంపెనీ తెలిపింది. "దీని పరిచయంతో వ్యవసాయ యంత్రాలపై మా వ్యూహాత్మక దృష్టిని ప్రదర్శిస్తుంది.

నాట్కో ఫార్మాకు రూ.420 కోట్ల లాభాలు

350శాతం డివిడెండ్‌కు ఆమోదం

హైదరాబాద్ : ప్రముఖ ఔషధ ఉత్పత్తుల కంపెనీ నాట్కో ఫార్మా 2023-24 జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 31.2 శాతం వృద్ధితో రూ.420.3 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.320.4 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.884.6 కోట్లుగా ఉన్న కంపెనీ రెవెన్యూ.. క్రితం క్యూ1లో రూ.1,140.5 కోట్లకు పెరిగింది. కంపెనీ వ్యయం రూ.533.1 కోట్ల నుంచి రూ.660.2 కోట్లకు చేరింది.

గజ్వేల్ నుంచి.. కేటీఆర్..

(మొదటిపేజి తరువాయి)

కేటీఆర్ పోటీ చేస్తే ఎలా ఉంటుందనే ఆలోచన చేస్తున్నట్టు బీఆర్ఎస్ శ్రేణులు చెబుతున్నాయి.

గజ్వేల్ సెంటిమెంట్ కోసమే కేటీఆర్ పేరు పరిశీలన

అసెంబ్లీ ఎన్నికల తర్వాత కేసీఆర్ దేశ రాజకీయాల్లో యాక్టివ్ అయితే రాష్ట్ర రాజకీయాల్లో కేటీఆర్‌కు పట్టాభిషేకం చేస్తారనే చర్చ కూడా ఉంది. ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మెజార్టీ వచ్చాక ముఖ్యమంత్రిగా తాను కాకుండా తనయుడిని చేయాలనుకుంటున్న కేసీఆర్ తన సెంటిమెంట్‌కు కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెబుతున్నారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత 2014లో వర్గల్ మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో కేసీఆర్ మాట్లాడుతూ... గజ్వేల్ నుంచి ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే అదే పార్టీ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందనేది ఆనవాయితీ అని తెలపారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఈ నియోజకవర్గం నుంచి అందరికీ కలిసి వచ్చిందని, పోటీ చేసి గెలిచిన వారు కీలక పదవుల్లో ఉన్నారని, ఈ సెంటిమెంట్‌ను నమ్ముకునే నేనూ బరిలోకి దిగానని.. ఆయన అన్న మాటలకు ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అదే సెంటిమెంట్‌తో రాబోయే ఎన్నికల్లో యువరాజుకు పట్టాభిషేకం చేయాలని భావిస్తున్న కేసీఆర్.. గజ్వేల్ నుంచి కేటీఆర్‌ను పోటీకి సిద్ధం చేస్తున్నట్టు రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. కేసీఆర్ కుటుంబానికి గజ్వేల్ సేఫ్ జోన్‌గా మారింది. ప్రతిపక్షాలు బలహీనంగా ఉన్న గజ్వేల్‌లో కేటీఆర్ పోటీ చేస్తే గెలుపు ఖాయమే కాకుండా భవిష్యత్‌లోనూ సొంతింటి మకాంగా మారనుందంటున్నారు.

ఇంటలిజెన్స్ సర్వే ఫలితంతోనే కేటీఆర్ పేరు తెరమీదికి..

బీఆర్ఎస్‌కు కంచుకోటగా ఉన్న గజ్వేల్ నుంచి ఇతర నాయకుల్ని పోటీకి దించితే ఎలా ఉంటుందనే విషయంపై సీఎం కేసీఆర్ దృష్టి సారించి ఇంటలిజెన్స్ సర్వేకు ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పార్టీలో ఉన్న గ్రూపుల వల్ల కేసీఆర్ కాకుండా ఇతరులెవ్వరు పోటీ చేసినా ఓడిపోయే పరిస్థితి ఉందని వారి సర్వేలో తేలినట్టు విశ్వసనీయ సమాచారం. బీఆర్ఎస్‌లో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ రాజమౌళితో పాటు మార్కెట్ కమిటీ చైర్మెన్ ఒక గ్రూపుగా ఉన్నారు. అటవీ అభివృద్ధి సంస్థ చైర్మెన్‌గా ఉన్న వంటేరు ప్రతాపరెడ్డి ఒక గ్రూపుగా ఉన్నారు. గ్రూపుల లొల్లితో కేసీఆర్ లేదా కేటీఆర్ తప్ప ఇతరులెవ్వర్ని పోటీ చేయించినా బీఆర్ఎస్‌కు వ్యతిరేక ఫలితాలు వస్తాయని సర్వేలో స్పష్టమైంది. దాంతో కేసీఆర్ ఇతర అభ్యర్థుల పరిశీలనను పక్కన పెట్టి తన స్థానంలో కేటీఆర్‌ను పోటీ చేయించాలని అనుకుంటున్నారని తెలుస్తోంది. అందు కోసం స్థానిక నాయకుల్ని ఒప్పించేందుకు తన ఫామ్‌హౌస్‌లో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో బేటీ అయ్యేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.వేల కోట్లతో పలు అభివృద్ధి పనులూ చేశారు. జిల్లా స్థాయిలో ప్రభుత్వాస్పత్రి, సమీకృత భవనాలు, కేజీ టు పీజీ ఎడ్యుకేషన్ హబ్, సంగాపూర్ రోడ్డులో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కాలనీ, దేశంలోనే అతిపెద్ద నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్, రాజీవ్ రహదారి అభివృద్ధి, పారిశ్రామిక అభివృద్ధి, ఆడిటోరియం, కోర్టు, బస్టాండ్ వంటి అభివృద్ధి పనులు కేటీఆర్‌కు కలిసిరానున్నాయి. కేసీఆర్ ఫామ్ హౌస్ కూడా గజ్వేల్ నియోజకవర్గంలోనే ఉండటం గమనార్హం.

టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి

- జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్
- ఎస్టీ సెల్ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-హైదరాబాద్

టీడీపీని బలోపేతం చేయడానికి అన్ని అనుబంధ విభాగాలు పట్టుదలతో పనిచేయాలని తెలుగుదేశం జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆ పార్టీ అనుబంధ విభాగమైన ఎస్టీ సెల్ ప్రమాణ స్వీకార కార్యక్రమం హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్లో నిర్వహించారు. ఆ విభాగం నూతన అధ్యక్షుడుగా కె.గోపి ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా కాసాని వీరేష్ మాట్లాడుతూ అంతర్జాతీయ అదివాసుల దినోత్సవ గిరిజన విభాగం నూతన కమిటీ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. గిరిజనుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన చరిత్ర టీడీపీదని గుర్తు చేశారు. ఎన్టీఆర్ హయాంలో రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాల వెల్లువ నడిచిందన్నారు. రాజకీయ, సామాజిక మార్పుకు నాంది పలికారని అభిప్రాయపడ్డారు. పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అన్నారు. గిరిజన ప్రాంతాల్లో పార్టీకి బలమైన కార్యకర్తలు ఉన్నారని చెప్పారు. భవిష్యత్తులో కూడా మీరు మంచి నాయకులుగా గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శులు అజ్మీరా రాజునాయక్, ఆరీఫ్, జీవీజీ నాయుడు, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శులు పెద్దోజు రవీంద్రచారి, మండూరి సాంబశివరావు, బిక్షపతి ముదిరాజ్, రేజండ్ల కిషోర్, తెలుగు మహిళా అధ్యక్షురాలు షకీలారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ అధ్యక్షులు కె. అశోక్ కుమార్ గౌడ్, నల్లగొండ పార్లమెంట్ అధ్యక్షులు కశిరెడ్డి శేఖర్ రెడ్డి, మహబూబ్ నగర్ పార్లమెంట్ అధ్యక్షులు ఎం. శ్రీనివాస్ , ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కె. జోగేందర్ సింగ్, నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు మాధవీలత ,చక్రపాణి, కట్ల వెంకటేష్ గౌడ్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యవర్గ సభ్యుల తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే మొదటి సీఓఈ

ఆహారభద్రత మెరుగుపర్చడంలో కీలకం

- ఎగుమతులను పెంచడానికి దోహదం: ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'దేశంలోనే మొట్టమొదటిసారిగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సీఓఈ)ని ప్రారంభించాం. ఇది అత్యాధునిక పరికరాలను కలిగి ఉంటుంది. కోల్డ్ చైన్ ఎకోసిస్టమ్ చుట్టూ ఉన్న అన్ని సవాళ్లను పరిష్కరించడానికి ఒక స్టాప్ పరిష్కారంగా ఉపయోగపడుతుంది. ఇది రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా శీతలీకరణ సాంకేతికతలు, పరిష్కారాలను అభివద్ధి చేస్తుంది. ప్రపంచ స్థాయికి చేరువయ్యేలా చేస్తుంది. హైదరాబాద్‌ను ఎంచుకున్నందుకు బర్మింగ్‌హామ్ విశ్వవిద్యాల యానికి, క్యారియర్‌తో సహా ఈ చొరవకు మద్దతు ఇచ్చినందుకు పరిశ్రమ భాగస్వాములకు ధన్యవాదాలు' అని ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. సస్టైనబుల్ కూలింగ్ అండ్ కోల్డ్-చైన్ కోసం తెలంగాణ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో సుస్థిర శీతలీకరణ ఆవిష్కరణలను ప్రోత్సహిం చడానికి, ఆహారం, వ్యాక్సిన్ సరఫరా గొలుసుల కోసం ఇంధన-సమర్థవంతమైన శీతలీకరణ విస్తరణను వేగవంతం చేయడానికి సీఓఈని శంషాబాద్ ఎయిర్‌పోర్టులోని జీఎంఆర్ ఇన్నోవేషన్స్ క్యాంపస్‌లో మంత్రి కేటీఆర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో సొల్యూషన్స్ డెవలప్‌మెంట్ ల్యాబ్, డెమాన్‌స్ట్రేషన్ సెంటర్, మోడల్ ప్యాక్-హౌస్, కమ్యూనిటీ కూలింగ్ హబ్‌లు ఉంటాయన్నారు. ఇది తెలంగాణలోని రైతుల జీవితాలపై గణనీయమైన ప్రభావం చూపుతుందని భావిస్తున్నానని తెలిపారు. చాలా మంది రైతులు శీతల గిడ్డంగులు అందుబాటులో లేకపోవడంతో పాడైపోయే ఉత్పత్తులను అమ్ముకోలేకపోతున్నారని, రైతులు పాడైపోయే ఉత్పత్తులను సంరక్షించడం, వస్తువుల నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడే పరిష్కారాలతో సీఓఈ ముందుకొస్తున్న దని చెప్పారు. 'హబ్ అండ్ స్పోక్' మోడల్‌ను స్వీకరించడం ద్వారా, రైతులు, స్థానిక వ్యవసాయ వ్యాపారాలు, అగ్రి స్టార్టప్‌లు, వ్యవస్థాపకులు, పరికరాల సాంకేతిక నిపుణులు, పరిశోధకులకు సీఓఈ నైపుణ్యం, శిక్షణా కార్యక్రమాలను అందిస్తుందన్నారు. తెలంగాణ ప్రస్తుతం విలువైన ఫార్మా, వ్యాక్సిన్ ఎగుమతులను ఎగుమతి చేస్తోందన్నారు. ఇవి సమర్థవంతమైన కోల్డ్ చైన్ ఎకోసిస్టమ్‌పై ఆధారపడి ఉన్నాయని, వ్యాక్సిన్, ఫార్మా కోల్డ్ చైన్ కోసం కొత్త, స్థిరమైన సాంకేతికతలపై కేంద్రం దష్టి సారిస్తుందని, రాష్ట్రం నుంచి వ్యాక్సిన్ ఎగుమతుల మరింత వృద్ధికి దోహదం చేస్తుందన్నారు. ఆహారం, ఆరోగ్య భద్రతను ప్రోత్సహించడం, రైతులను బలోపేతం చేయడం, ఎగుమతులను పెంచడం కోసం సస్టైనబుల్ కూలింగ్, కోల్డ్ చైన్ కోసం తెలంగాణ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రారంభించినట్టు ఆయన చెప్పారు. తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్(టీఎస్‌టీపీసీ), సెంటర్ ఫర్ సస్టెయినబుల్ కూలింగ్(సీఎస్‌సీ), బర్మింగ్‌హామ్ విశ్వవిద్యాలయం, ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం(యూఎన్‌ఈపీ), జీఎంఆర్ గ్రూప్‌ల మధ్య ఉమ్మడి చొరవ అని తెలిపారు.

2022లో తెలంగాణ ప్రభుత్వం, బర్మింగ్‌హామ్ విశ్వవిద్యాలయం మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం ఫలితమేనని అన్నారు. బర్మింగ్‌హామ్ విశ్వవిద్యాలయం నాలెడ్జ్ పార్టనర్‌గా వ్యవహరిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ ఓవెన్స్, సెంటర్ ఆఫ్ సస్టెయినబుల్ కూలింగ్(బర్మింగ్‌హామ్ విశ్వవిద్యాలయం) డైరెక్టర్ ప్రొఫెసర్ టోబిపీటర్స్, టీఎస్‌టీపీసీ చైర్మెన్ బిక్షపతి, పరిశ్రమ శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్ రంజన్, పెట్టుబడుల ప్రమోషన్ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, జీహెచ్‌ఐఏఎల్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కిషోర్, సస్టైనబిలిటీ, క్యారియర్ గ్రూప్ డైరెక్టర్ జిమ్మీ వాషింగ్టన్, సీనియర్ అధికారులు పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల ఆందోళనలే

ప్రయివేటీకరణను ఆపాయి

టీఎస్‌పీఈఏ కన్వీనర్ రత్నాకరరావు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దేశంలో విద్యుత్‌రంగ ప్రయివేటీకరణను ఉద్యోగుల సంఘటిత ఆందోళనలే నిలుపుదల చేశాయని తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ (టీఎస్‌పీఈఏ) కన్వీనర్ పీ రత్నాకరరావు అన్నారు. నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ అండ్ ఇంజనీర్స్ (ఎన్‌సీసీఓఈఈఈ) జాతీయ కమిటీ పిలుపులో భాగంగా బుధవారంనాడిక్కడి తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీఎస్ఎస్పీడీసీఎల్) ప్రధాన కార్యాలయం ఎదుట ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో విద్యుత్ ఉద్యోగుల మెడపై ప్రయివేటీకరణ కత్తి వేలాడుతూనే ఉందనీ, ఎప్పటికప్పుడు దాన్ని సంఘటితంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కో-చైర్మెన్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రయివేటీకరణ బిల్లును ఆపకపోతే ఉద్యోగ భద్రత ఉండదనీ, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై ఎప్పటికప్పుడు ఆందోళనల ద్వారా నిరసనలు తెలపాలన్నారు. కో కన్వీనర్ బీసీ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టకుండా ఆపాలంటే ఉద్యమాలే శరణ్యమన్నారు. 1104 యూనియన్ నాయకులు వరప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ సవరణ బిల్లును ఆపేందుకు కార్మిక లోకం సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో వెంకన్న (బీసీ అసోసియేషన్), సుధాకర్ రెడ్డి (ఓసీ అసోసియేషన్), రాంజీ (ఎస్టీ అసోసియేషన్), ఈశ్వర్ గౌడ్ (అకౌంట్స్ అసోసియేషన్), జ్యోతి రాణి (ఉమెన్స్ అసోసియేషన్) తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ విలీనంపై అధ్యయనం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

టీఎస్ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడంపై అధ్యయనం చేసేందుకు టీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలోని అధ్యయన బృందం విజయవాడకు వెళ్లింది. ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులను ఇప్పటికే అక్కడి రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విలీనం తర్వాత అక్కడి కార్మికుల పని, ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేసి, వాటిలో అవసరమైన మార్పులు, చేర్పుల్ని సూచించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని టీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్య దర్శి కే రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదరరావుతో టీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యయన బందం బేటీ అయ్యింది. పలు అంశాలపై వివరణలు అడిగి తెలుసుకున్నామనీ, ఇతర సంఘాలు, అధికారుల్ని కూడా కలిసి వారి అభిప్రాయాలు కూడా తెలుసుకొని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అధ్యయన నివేదిక సమర్పిస్తామని రాజిరెడ్డి తెలిపారు.

ఇంజనీరింగ్‌లో 70,627 మందికి

సీట్ల కేటాయింపు

ఇంకా మిగిలిన 13,139 సీట్లు

- కాలేజీల్లో చేరే గడువు 12
- ఎంసెట్ తుదివిడత సీట్ల కేటాయింపు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఎంసెట్ తుదివిడత కౌన్సెలింగ్ ప్రక్రియలో బుధవారం సాంకేతిక విద్యాశాఖ సీట్లు కేటాయించింది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఎంసెట్ ప్రవేశాల కన్వీనర్ వాకాటి కరుణ ఒక ప్రకటన విడుదల చేశారు. 174 ఇంజనీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో 83,766 సీట్లున్నాయని వివరించారు. వాటిలో తుదివిడత కౌన్సెలింగ్ నాటికి 70,627 (84.31 శాతం) మంది అభ్యర్థులకు సీట్లు కేటాయించామని తెలిపారు.

ఇంకా 13,139 (15.69 శాతం) సీట్లు మిగిలాయని పేర్కొన్నారు. రెండోవిడత నాటికి 62,738 మంది అభ్యర్థులు కాలేజీల్లో చేరారని వివరించారు.

తుదివిడతలో 21,028 సీట్లు అందుబాటులో ఉన్నాయనీ, 7,889 మంది అభ్యర్థులకు సీట్లు కేటాయించామని తెలిపారు. సరిపోయినన్ని వెబ్‌ఆప్షన్లను నమోదు చేయక పోవడం వల్ల 2,575 మందికి సీట్లు కేటాయిం చలేదని పేర్కొన్నారు. ఆర్థికంగా వెనుకబడిన తరగతులు (ఈడబ్ల్యూఎస్) కోటా కింద 5,480 మంది అభ్యర్థులు సీట్లు పొందారని వివరించారు. మూడు విశ్వవిద్యాలయ, 27 ప్రయివేటు కాలేజీలు కలిపి మొత్తం 30 కాలేజీల్లో వంద శాతం సీట్లు భర్తీ అయ్యాయని తెలిపారు.

అలాట్‌మెంట్ ఆర్డర్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలనీ, ఆన్‌లైన్‌లో ట్యూషన్ ఫీజును చెల్లించాలని కోరారు. ఈనెల 11 వరకు వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలని సూచించారు.

ఈనెల 12 నాటికి కేటాయించిన కాలేజీల్లో అభ్యర్థులు రిపోర్టు చేయాలని తెలిపారు. లేదంటే కేటాయించిన సీట్లు రద్దవుతాయని స్పష్టం చేశారు. సీట్ల కేటాయింపు, ఇతర వివరాలకు **https://tseamcet.nic.in** వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. ఈనెల 17 నుంచి ఇంజినీరింగ్ ప్రవేశాల ప్రత్యేక విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది.

కంప్యూటర్ సైన్స్‌కే ఫుల్ డిమాండ్

కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) కోర్సుల్లో చేరేందుకు ఎక్కువ మంది అభ్యర్థులు ఆసక్తి చూపుతున్నారు. సివిల్, మెకానికల్ వంటి కోర్సులకు ఆదరణ తగ్గుతున్నది. వాటిలో చేరేందుకు అభ్యర్థులు ఆసక్తిని కనబరచడం లేదు. ఎంసెట్ ఇంజినీరింగ్ ప్రవేశాల తుదివిడత కౌన్సెలింగ్‌లో సీఎస్ఈ, ఐటీ అనుబంధ కోర్సుల్లో 56,811 సీట్లుంటే, 53,034 (93.35 శాతం) మంది అభ్యర్థులకు సీట్లు కేటాయించామని వాకాటి కరుణ తెలిపారు. 3,777 (6.65 శాతం) సీట్లు మిగిలాయని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ కోర్సుల్లో 17,567 సీట్లకుగాను 13,417 (76.38 శాతం) మందికి కేటాయించామని వివరించారు. ఇంకా 4,150 (23.62 శాతం) సీట్లు మిగిలిపోయాయని తెలిపారు. సివిల్, మెకానికల్ అనుబంధ కోర్సుల్లో 8,187 సీట్లుంటే 3,457 (42.23 శాతం) మంది అభ్యర్థులకు సీట్లు కేటాయించామని పేర్కొన్నారు. ఇంకా 4,730 (57.77 శాతం) సీట్లు మిగిలాయని తెలిపారు. ఇతర ఇంజినీరింగ్ కోర్సుల్లో 1,209 సీట్లకుగాను 719 (59.47 శాతం) మంది అభ్యర్థులకు సీట్లు కేటాయించామని వివరించారు. ఇంకా 490 (40.53 శాతం) సీట్లు మిగిలిపోయాయని పేర్కొన్నారు

'గృహలక్ష్మి' నిరంతర ప్రక్రియ : మంత్రి ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

'గృహలక్ష్మి' పథకం నిరంతర ప్రక్రియ దరఖాస్తుల విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారంతో తొలి విడత గడువు ముగియనున్న నేపథ్యంలో మంత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. సొంత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం రూ.3లక్షలు ఇవ్వాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని గుర్తు చేశారు. ఈ పథకాన్ని నిరంతరాయంగా అమలు చేస్తామన్నారు. గ్రామకంఠంలో ఉన్న పాత ఇండ్లు, స్థలాలకు దస్తావేజు పేపర్లు ఉండవనీ, ఇంటి నంబర్ లేకుంటే ఖాళీ స్థలం ఉన్నా దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రి వివరించారు. దరఖాస్తు గడువు అయిపోయిందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. దరఖాస్తుదారులు తమ ప్రజాప్రతినిధులతో జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తులు పంపించవచ్చని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి ప్రస్తుతం మొదటి దశలో 3000 ఇండ్లు పూర్తయిన తర్వాత రెండో దశలో ఇచ్చే 'గృహలక్ష్మి' కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దశల వారీగా అర్హులైన పేదల ఇంటి నిర్మాణం కోసం ఈ పథకాన్ని అమలు చేయనున్నట్టు మంత్రి పేర్కొన్నారు.

సంపాదకీయం

ఒక్కో రీతిన సర్కారు తీరు..

స్వరాష్ట్ర ఉద్యమ సమయంలో ముందు భౌగోళిక తెలంగాణ రావాలి.. ఆ తర్వాత సామాజిక తెలంగాణ సాధిద్దామంటూ ఉద్యమ నాయకులు, మేధావులు అప్పట్లో దిశా నిర్దేశం చేశారు. అటు తర్వాత పరిణామ క్రమంలో ప్రజాస్వామిక తెలంగాణ కలను సాకారం చేసుకుందామంటూ ఇటు అభ్యుదయవాదులు.. అటు ప్రజలు

> కేంద్రంలోని బీజేపీ... ప్రజల పట్ల, ప్రజాస్వామికవాదుల పట్ల అనుసరిస్తున్న తీరును ఎండగడుతున్న కారు పార్టీ.. ఇక్కడ రాష్ట్రంలో అదే తరహాలో వ్యవహరిస్తుండటం ఆశ్చర్యమే కాదు విస్మయపరిచే అంశం. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన కొన్ని ఆందోళనల సమయంలో ప్రభుత్వం అనుసరించిన పద్ధతి... ఇలాంటి అనుమానాలకు, ఆరోపణలకు తావిస్తోంది.

ఆశించారు.. ఆకాంక్షించారు. ఆ తర్వాత తెలంగాణ వచ్చింది. దశాబ్ది ఉత్సవాలను కూడా పూర్తి చేసుకున్నాం. అనేక రంగాల్లో రాష్ట్రం రాకెట్ వేగంతో దూసుకుపోతున్నదంటూ ప్రభుత్వం ప్రకటిస్తూ వస్తోంది. విద్య, వైద్యం, మౌలిక వసతులు తదితర విషయాల్లో మనకెవరూ లేరు పోటీ మనకు మనమే సాటి అనుకుంటూ ఏలికలు ఒకటికి పదిసార్లు నొక్కి చెబుతున్నారు.

ఈ ఒరవడిలోనే దేశంలో మోడీ సర్కారు అనుసరిస్తున్న మతోన్మాద, నియంతృత్వ, రాజ్యాంగ వ్యతిరేక పోకడలను ఎప్పటికప్పుడు ప్రభుత్వాధినేత ఎండగడుతూ వస్తున్నారు. ఈ అంశాలపై పార్లమెంటులో ప్రతిపక్షాలు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై బీఆర్ఎస్ సంతకం కూడా పెట్టింది. దీనికి మనం ఆ పార్టీని అభినందించాల్సిందే. కానీ కేంద్రంలోని బీజేపీ... ప్రజల పట్ల, ప్రజాస్వామికవాదుల పట్ల అనుసరిస్తున్న తీరును ఎండగడుతున్న కారు పార్టీ.. ఇక్కడ రాష్ట్రంలో అదే తరహాలో వ్యవహరిస్తుండటం ఆశ్చర్యమే కాదు విస్మయపరిచే అంశం. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన కొన్ని ఆందోళనల సమయంలో ప్రభుత్వం అనుసరించిన పద్ధతి... ఇలాంటి అనుమానాలకు, ఆరోపణలకు తావిస్తోంది.



ఓ నెలన్నర క్రితం ఉచిత విద్యుత్‌కు సంబంధించి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ భగ్గుమన్నది. నిరసనలకు అది పిలుపునిచ్చింది. ఆ సందర్భంగా అధికార పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్సీ ఖైరతాబాద్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. వందల సంఖ్యలో కార్యకర్తలు వెంటరాగా... దాదాపు రెండు గంటలపాటు ఆ ఆందోళనను కొనసాగించారు. పోలీసులు దగ్గరుండి సదరు ఎమ్మెల్సీకి భద్రత కల్పించటమేగాక.. ధర్నాకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ట్రాఫిక్‌ను మళ్లించారు. సరిగ్గా అదే రోజు అదే సమయంలో వామపక్ష విద్యార్థి సంఘాలన్నీ కలిసి విద్యారంగ సమస్యలపై రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చాయి. హైదరాబాద్‌లో విద్యార్థి నాయకులు విద్యాశాఖ ఉన్నతాధికారుల కార్యాలయాల వద్ద ధర్నాలు చేపట్టేందుకు ఉద్యుక్తులయ్యారు. కానీ పోలీసులు వారిని ఒక్క అడుగు కూడా ముందుకు కదలనీయకుండా ఎక్కడికక్కడ అడ్డుకోవటం గమనార్హం. ఇటీవల ఆర్టీసీ సమస్యలపై కొన్ని సంఘాలు నెక్లెస్ రోడ్ నుంచి రాజ్‌భవన్ ముట్టడికి బయల్దేరితే... పోలీసులు దగ్గరుండి మరీ వారిని అక్కడికి తీసుకుపోయారు. కావాల్సినంత భద్రతను కల్పించారు. అదే వారంలో మళ్లీ వామపక్ష విద్యార్థి సంఘాలు చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తే... అదే పోలీసులు అడ్డుకుని అరెస్టులు చేయటాన్ని మనం చూశాం. తాజాగా ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలోకి విద్యార్థి సంఘాలు, మీడియాకు అనుమతి లేదంటూ ఉన్నతాధికారులు ఫత్వా జారీ చేయటం అత్యంత విడ్డూరం.

ఈ క్రమంలో ఏ అరెస్టులయినా.. ఎలాంటి ఉత్తర్వులయినా ప్రభుత్వాధినేతల అనుమతి లేనిదో జారీ కాబోవనేది మనందరికీ తెలిసిన సత్యం. అలాంటప్పుడు మనకు నచ్చిన వ్యక్తులు, యూనియన్ల పట్ల ఒకలా.. నచ్చని, సమస్యలపై పోరాడే సంస్థలు, సంఘాల పట్ల మరోలా వ్యవహరించటం ప్రభుత్వానికి ఔచిత్యం అనిపించుకోదు. పాశ్చాత్య దేశాల్లో ప్రజలు తమ కోర్కెల చిట్టాలను, నిరసన గళాలను విప్పేందుకు ఏకంగా ప్రధాన మంత్రి కార్యాలయాలు, అధినేతల రాజ భవనాల ముందే ఆందోళనలు చేపట్టటాన్ని మనం నిత్యం గమనిస్తూనే ఉంటాం. ఇటు పత్రికలు, అటు టీవీలు, సామాజిక మాధ్యమాల్లో అలాంటి వార్తలు ప్రముఖంగా వస్తూ ఉంటాయి. కానీ అతిపెద్ద ప్రజాస్వామిక దేశమని చెప్పుకునే మన దగ్గర, మన రాష్ట్రంలో హక్కుల కోసం నినదించే వారిని తొక్కేయటాలు, నిరసన గళాలను నొక్కటమనేది వాంఛనీయం కాదు. ఇటీవల అరుణతారై నింగికెగిసిన గద్దరన్నతోపాటు ఎంతోమంది ప్రజా కవులు, కళాకారులకు పురుడు పోసిన నేల ఈ తెలంగాణ. 'పెన్నులపై మన్నుగప్పితే గన్నులపై మొలకెత్తుతాం...' అంటూ సాయుధ పోరాటం సాగించిన ఈ గడ్డపై ఆందోళనలు, నిరసనలకు వీలుగా ఒక స్ఫూర్తిదాయక వాతావరణాన్ని పాలకులు కల్పించాలి. భౌగోళిక తెలంగాణ సాకారమైన క్రమంలో అప్పుడే ప్రజాస్వామిక తెలంగాణ పరిఢవిల్లుతుంది. అదే అందరికీ కావాల్సింది.

రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలు - సాయం కోసం ఎదురుచూపులు

2023 వానాకాలం రుతుపవనాలు 45రోజులు ఆలస్యంగా వచ్చాయి. వస్తూనే తుఫాన్‌ను తీసుకుని వరదలతో ముంచెత్తాయి. రుతుపవనాలు ఆలస్యంగా వచ్చినప్పటికీ రాష్ట్రంలో 122లక్షల ఎకరాలకు బదులు 65లక్షల ఎకరాలలో మెట్టపంటలు వేసారు. మెట్టపంటలతో పాటు 15లక్షల ఎకరాలలో బావులు, చెరువుల కింద వరిపంట వేసారు. జులై 23 నుండి 27వరకు వచ్చిన తుఫాన్‌వల్ల 12లక్షల ఎకరాలలో పంటలు దెబ్బతిన్నాయి. భూపాలపల్లి, ములుగు, ఆదిలాబాద్ జిల్లాలలో విపరీతమైన నష్టం జరిగింది. మోరంచ గ్రామం వరదలతో అదృశ్యమైంది. దాదాపు నష్టం రూ.4వేల కోట్లు ఉంటుందని వ్యవసాయశాఖ అంచనా వేసింది. పత్తి, మొక్కజొన్న, పప్పులు, నూనెగింజలు, వరినార్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇంతవరకూ రెండుసార్లు విత్తనాలువేసి నష్టపోయారు. మూడోసారి పంటలు వేయాలి. ఈ వరదల తాకిడికి ప్రభుత్వ మంత్రులు పర్యటన చేసారు. హామీలు ఇచ్చారు. కానీ ఎక్కడా వాస్తవ సమాచారం సేకరించి నష్టపోయినవారికి పరిహారం చెల్లించలేదు. 2023 ఏప్రిల్ 23న వచ్చిన వడగండ్ల వర్షం, భారీవర్షాల వల్ల మార్కెట్‌కు తెచ్చిన ధాన్యంతో పాటు మామిడి తోటలు, జొన్న, వరి కోతలకు నష్టం వాటిల్లింది. సుమారు వేయి కోట్ల నష్టం అంచనా వేసారు. ఈ ఒక్క సంవత్సరమే రెండు దఫాలుగా వచ్చిన తుఫాన్‌లకు రూ.5వేల కోట్ల నష్టం వాటిల్లింది. మంత్రులు చేసిన ప్రకటనలు కాగితాలకే పరిమితమవు తున్నాయి. 2020-21 నుండి 2022-23 వరకు 15వ ఫైనాన్స్ కమిషన్ ప్రకృతి వైపరీత్యాల కోసం



సారంపల్లి మల్లారెడ్డి

> ప్రతి రాష్ట్రం తమకు జరిగిన నష్టాన్ని ఎక్కువగా అంచనా వేసి కేంద్రం నుండి నిధులు రాబట్టే ప్రయత్నం చేస్తుంటారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా వరదలు, తుఫాన్‌లు వచ్చినపుడు ఆందోళన ఫలితంగా కేంద్రంనుండి నిధులు రాబట్టడం జరిగింది. కేంద్రం రాష్ట్రానికి సహకరించదు అన్న నెపంతో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరడానికే సుముఖంగా లేదు. పైగా శాసనసభలో తన స్వంత నిధుల నుండి ఎకరాకు రూ.10వేలు ఇస్తామని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించారు. కానీ 14వ, 15వ ఆర్థిక సంఘం కేటాయించిన నిధుల గురించి మాటమాత్రంగా శాసనసభలో ఉచ్చరించలేదు. ప్రతిపక్షాలు కూడా ఈ అంశంపై మాట్లాడలేదు.

రూ.2400 కోట్లు పరిహారంగా ఇచ్చింది. ఆ నిధులు కూడా నష్టపోయిన రైతులకు ఇవ్వలేదు. ఏప్రిల్ 23న జరిగిన నష్టానికి ఎకరానికి రూ.10వేలు ఇస్తామని, మొత్తం 2,20,000 ఎకరాలకు పరిహారం చెల్లిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. కానీ ఇంతవరకు 20వేల ఎకరాలకు మాత్రమే ఇచ్చారు. నష్టపోయిన రైతులు తిరిగి పంటలు వేయడానికి పెట్టుబడులు లేక ఇబ్బందులు పడుతున్నారు.

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నుంచి ప్రతి ఏటా కరువులు, వరదల వల్ల నష్టాలు జరుగుతూనే ఉన్నాయి. 2014 నుండి 2020 వరకు ఆరు సంవత్సరాలలో కరువుల వల్ల రూ.16,812 కోట్లు నష్టం వాటిల్లింది. సగటున 230 మండలాల నుండి 300 మండలాలకు నష్టం కలిగింది. 14వ ఫైనాన్స్ కమిషన్ ఈ ఆరేండ్ల కాలానికి తెలంగాణకు రూ.2,306కోట్లు విడుదల చేసింది. జరిగిన నష్టంలో 10శాతం కూడా లేదు. ఈ నిధులు కూడా రైతులకు పంచకుండా స్థానిక సంస్థలు, మున్సిపాలిటీలు, రహదారుల శాఖకు, ఇతర అవసరాలకు వినియోగించారు. స్వయంగా ముఖ్యమంత్రి రంగారెడ్డి జిల్లాలో బహిరంగసభ పెట్టి నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిస్తామని ప్రకటించారు. 2018 నుండి 2023 ఆగస్టు వరకు రాష్ట్రంలో పెద్దఎత్తున వరదలు వచ్చాయి. ఈ 6 సంవత్సరాలలో 56లక్షల ఎకరాలలో పంటలకు నష్టం వాటిల్లింది. ఇసుక మేటలు వేయడమే కాక కోతకు వచ్చిన పంటలు దెబ్బతిన్నాయి. మెట్టపంటలు, వరి, పండ్లతోటలు, కూరగాయలు ఒకటేమిటి అన్ని రకాల పంటలూ దెబ్బతిన్నాయి. నిపుణులు వేసిన అంచనా ప్రకారం రూ.18,700కోట్లు నష్టం జరిగింది. ఈ కాలానికి సంబంధించి 15వ ఫైనాన్స్ కమిషన్ రూ.4,133కోట్లు కేటాయించింది. కానీ ఆ నిధులు నష్టపోయిన రైతులకుగానీ, సంస్థలుకు గానీ ఇవ్వలేదు. కరువులు, వరదల వల్ల సగటున ఏటా రూ.3500కోట్ల నష్టం జరుగుతున్నది. ఈమధ్య వచ్చిన వరదలకు 20మందికి పైగా మరణించారు. 3వేల పశువులు కొట్టుకు పోయాయి. గొర్రెలు, మేకలు చనిపోయాయి. నిత్యావసర సరుకులు, బట్టలు, ఇతర వస్తువులు వరదలో కొట్టుకు పోయాయి. అంటు వ్యాధులు ప్రబలి అనేకమంది పేదలు ఇబ్బందులకు గురవుతున్నారు.

జులై 23-27 మధ్య వచ్చిన వరద నష్టాన్ని మంత్రుల పర్యటన ద్వారా తగ్గించగలిగామని శాసనసభలో మంత్రులు ప్రకటించారు. వరదల నష్టం జరుగుతుండగా పరిశీలించిన మంత్రులు నష్టాన్ని ఎలా తగ్గించారో వారే చెప్పాలి? ప్రతిసారి నష్టం జరుగుతున్నప్పుడు, గత ప్రభుత్వాలు చేసిన విధానాల ఫలితంగానే నష్టాలు జరుగుతున్నట్టు ఆరోపణ చేయడం ప్రస్తుత పాలకవర్గానికి అలవాటుగా మారింది. ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు కేంద్రానికి లేఖ రాసి, పరిశీలక బృందాన్ని రప్పించి, నష్టాన్ని అంచనా వేసి ఆర్థిక కమిషన్ ఇచ్చే పరిహారంతో పాటు అదనంగా కొంత పరిహారాన్ని కేంద్రం నుండి కోరాలి. కానీ తెలంగాణ మిగులు రాష్ట్రం అన్న అహంతో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బృందాలను రప్పించడంలేదు. 2015-16లో కేంద్ర బృందం వచ్చినప్పుడు వారి పరిశీలన తర్వాత రూ.791కోట్లు విడుదల చేసారు. తిరిగి 2003లో పర్యటనకు వచ్చారు. ఇంతవరకూ నివేదిక ఇవ్వలేదు. కేంద్ర బృందాలకు రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖలు జరిగిన నష్టాన్ని వివరిస్తూ నివేదికలు ఇవ్వాలి. కేంద్ర బృందాల రాకనే అంగీకరించని తెలంగాణ ప్రభుత్వం నివేదికను తయారు చేయలేదు. సహజంగా కేంద్ర బృందాలు వాటంతటవే వచ్చి కొన్ని సందర్భాలలో పర్యటించి వెళ్ళాయి. ఆశ్చర్యం ఏమిటంటే, 2015-16లో రాష్ట్ర ప్రభుత్వం కరువు నష్టాన్ని రూ.2500కోట్లుగా అంచనా వేసింది. కేంద్ర బృందాలు ఆ నష్టాన్ని పెంచి రూ.3,506 కోట్లు నష్టం అంచనా వేసారు. కానీ కేంద్రం నుండి రూ.791కోట్లు మాత్రమే వచ్చాయి. రాష్ట్రంలో జరుగుతున్న నష్టాన్ని అంచనా వేయడానికి ప్రకృతి వైపరీత్యాల శాఖ గానీ, వ్యవసాయ శాఖ గానీ ఎలాంటి చొరవ చూపడంలేదు. ఈ కాలంలో వచ్చిన హుదూద్, తిత్లీ, పెథాయ్, తాల్కే లాంటి తుఫాన్‌లు వచ్చి పెద్దఎత్తున నష్టం కలిగించాయి. వరదలు, కరువుల వల్ల రాష్ట్రంలో ఇంత పెద్దఎత్తున నష్టం జరుగుతున్నప్పటికీ పెద్దగా సహాయ చర్యలు రాష్ట్రం తీసుకోకపోగా కేంద్రాన్ని అర్థించిన దాఖలాలు కూడా లేవు.

తెలంగాణ పీఠభూమి కావడం వల్ల ఇక్కడ రాళ్ళ వర్షాలు అరుదుగా వస్తుంటాయి. పీఠభూములపై క్యుములోనింబస్ మేఘాల ద్వారా వర్షించడంతో రాళ్ళ వర్షాలు వస్తున్నాయి. ఇది ఇతర రాష్ట్రాలకు లేదు. ఆ సందర్భంగా పిడుగులు కూడా పడ్డాయి. రాళ్ళ వర్షాలు, పిడుగుల వల్ల ప్రాణ నష్టం, పశునష్టం, పండ్లతోటల నష్టం పెద్దఎత్తున జరుగుతున్నది. ప్రతి రాష్ట్రం తమకు జరిగిన నష్టాన్ని ఎక్కువగా అంచనా వేసి కేంద్రం నుండి నిధులు రాబట్టే ప్రయత్నం చేస్తుంటారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా వరదలు, తుఫాన్‌లు వచ్చినపుడు ఆందోళన ఫలితంగా కేంద్రంనుండి నిధులు రాబట్టడం జరిగింది. కేంద్రం రాష్ట్రానికి సహకరించదు అన్న నెపంతో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరడానికే సుముఖంగా లేదు. పైగా శాసనసభలో తన స్వంత నిధుల నుండి ఎకరాకు రూ.10వేలు ఇస్తామని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించారు. కానీ 14వ, 15వ ఆర్థిక సంఘం కేటాయించిన నిధుల గురించి మాటమాత్రంగా శాసనసభలో ఉచ్చరించలేదు. ప్రతిపక్షాలు కూడా ఈ అంశంపై మాట్లాడలేదు. ఇప్పటికే పంటలు దెబ్బతినడం వల్ల ఏటా



640మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దీనికి తోడు విద్యుత్ షాక్‌ల వల్ల మరో 600మంది రైతులు, 2500 పశువులు మరణిస్తున్నాయి. రైతుబీమాను పరిశీలించినప్పుడు, ఆగస్టు 15 నుండి మరుసటి సంవత్సరం 14 ఆగస్టు వరకు రాష్ట్ర ప్రభుత్వం 18-59 సంవత్సరాల మధ్య గల రైతులకు ప్రీమియం చెల్లించి బీమా సౌకర్యం కల్పించింది. ఈ పథకం కింద చనిపోయినవారికి రూ.5లక్షలు వెంటనే ఇస్తారు. 2018 నుండి ప్రారంభమైన ఈ పథకం నివేదిక ప్రకారం ఏటా 16వేల మంది రైతులు మరణిస్తున్నారు. 59 సంవత్సరాలు దాటినవారి లెక్కలు కూడా వస్తే ఈ సంఖ్య పెరుగుతుంది. దీన్నిబట్టి చూస్తే రాష్ట్రంలో రైతుల హత్యలు, ఆత్మహత్యలు పెద్దఎత్తున జరుగుతున్నట్టు విశదమవుతున్నది. ఒకవైపు కౌలు చట్టాలు రద్దు చేసిన ప్రభుత్వం మరోవైపు ప్రకృతి వైపరీత్యాల పరిహారం చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్నది. 2003 జూన్‌లో కౌలురైతులకు కూడా పరిహారం చెల్లిస్తానని ముఖ్యమంత్రి చెప్పారు. కానీ ఎక్కడా ఇవ్వలేదు. ఏదైనా నష్టం జరగగానే

> మొత్తం సాగులో దాదాపు 15శాతం భూమిలో పంటలు ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టాల పాలవుతున్నాయి. పంటల నష్టమే కాక మనుషుల ప్రాణాలు పోవడం, పశుసంపద నష్టం, భూమి సాగుకు యోగ్యం కాకుండా ఇసుక మేటలు వేయడం జరుగుతున్నాయి. ఈ వాస్తవాలు మంత్రులు పర్యటన సందర్భంగా అంగీకరించినప్పటికీ అందుకు కావలసిన నిధులు మాత్రం విడుదల చేయడంలేదు. ఈ సంవత్సరం వచ్చిన వరదల వల్ల లక్షల ఎకరాల్లో ఇసుక మేటలు వేయడమే కాక గట్టు తెగిపోయి భూములు సాగుకు పనికిరాకుండా మారాయి.

సంబంధిత శాఖ ద్వారా గణాంకాలు సేకరించి ప్రభుత్వం దృష్టికి తేవాలి. ప్రభుత్వం బడ్జెట్ నుండి కొంత కేటాయించి మిగతా నిధులకు కేంద్రంపై ఒత్తిడి తెవాలి. కానీ ఈ కార్యక్రమం తెలంగాణలో అమలు కావడం లేదు. ఫలితంగా ప్రకృతి వైపరీత్యాలకు నిలయంగా మారిన తెలంగాణలో నష్టపోయినవారికి ఎలాంటి పరిహారాలు అందడంలేదు. ఆర్థిక సంఘాల నిధులు కూడా పక్కదారి పట్టిస్తున్నారు.

రాష్ట్రంలో మొత్తం సాగులో దాదాపు 15శాతం భూమిలో పంటలు ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టాల పాలవుతున్నాయి. పంటల నష్టమే కాక మనుషుల ప్రాణాలు పోవడం, పశుసంపద నష్టం, భూమి సాగుకు యోగ్యం కాకుండా ఇసుక మేటలు వేయడం జరుగుతున్నాయి. ఈ వాస్తవాలు మంత్రులు పర్యటన సందర్భంగా అంగీకరించినప్పటికీ అందుకు కావలసిన నిధులు మాత్రం విడుదల చేయడంలేదు. ఈ సంవత్సరం వచ్చిన వరదల వల్ల లక్షల ఎకరాల్లో ఇసుక మేటలు వేయడమే కాక గట్టు తెగిపోయి భూములు సాగుకు పనికిరాకుండా మారాయి. అందువల్ల కనీసం ఎకరాకు రూ.30వేలు వ్యయం చేయకుండా తిరిగి సాగుకు అనుకూలంగా పునరుద్ధరణ చేయడం సాధ్యం కాదు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఏటా కనీసం రూ.3వేల కోట్లు ప్రకృతి వైపరీత్యాల కోసం కేటాయించాలి. నష్టపోయిన రైతులకు చెల్లించి ఆ తర్వాత కేంద్రం నుండి రాబట్టుకోవాలి. వరదల వల్ల నష్టపోయిన ప్రభుత్వ శాఖలు కేంద్రం ద్వారా నిధులు రాబట్టుకునే ప్రయత్నం చేయాలి. ప్రకృతి వైపరీత్యాలను పరిశీలించడానికి ప్రస్తుతం ఉన్న రెవెన్యూ శాఖ ఐఏఎస్ అధికారి కన్వీనర్‌గా ఒక కన్వీనింగ్ కమిటీ నియమించాలి. ప్రతి జిల్లాలో జరిగిన నష్టాన్ని వెంటనే సేకరించి జిల్లాల్లో కలెక్టర్లు చర్యలు తీసుకునే విధంగా అధికారాన్ని వికేంద్రీకరించాలి. జిల్లా స్థాయిలో నిధులను విడుదల చేయాలి. పంటల బీమా పథకాన్ని, వ్యక్తుల బీమా పథకాలను అమలు చేయాలి. ప్రస్తుతం ఉన్న పథకాలలో లోపాలను సరిచేసి అందరికీ పరిహారం వచ్చేవిధంగా చూడాలి. ప్రీమియం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చెల్లించాలి. ఆవిధంగా ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన నష్టాన్ని తిరిగి పొందేవిధంగా ప్రణాళిక రూపొందించాలి.



మరణం లేని పాట

పాటకు చావు వస్తుందా?
అక్షరమైన వాడు మరణిస్తాడా?

ఆ పాట
ఎన్నెన్ని ఉద్యమాలను కలగన్నదో?
ఎన్నెన్ని పాదాలకు నెత్తురెక్కించిందో?
ఎన్నెన్ని అడవుల్ని మనుషుల్తో నింపిందో?
పొడుస్తున్న పొద్దుమీదినుంచి దూకి
ఎన్నెన్ని నక్షత్రాలను ముద్దు పెట్టుకున్నదో?
పాటకు విశ్రాంతి లేదు

ఆ పాట లోపల
వేవేల పేజీల చరిత్ర సారం
తరాల నాటి నిజమైన మనిషి పరిమళం
త్యాగాలతో విరగబూసిన
మోదుగుపూల వసంతం
చీకటి తొడిగిన సమాజపుటాకాశం మీద
మొలిచిన ఎర్రెర్రని వెలుగు చుక్కలు
పాట ప్రపంచ వ్యాప్తం

ఆ పాటను చంపడం కోసం
లాఠీలతో ఎందరు ఉరితాళ్లను పేనారో?
ఆ పాట గుండె లోగిలి మీదికి
ఎన్ని బుల్లెట్లతో దండయాత్ర చేశారో?
ఆ పాటను మోసుకొచ్చిందని
ఎన్ని సార్లు గాలి మీద కాల్పులు జరిపారో?
ఆ పాట ముందు
అందరూ ఓడిపోయారు
ఒక్క ప్రజలు తప్ప
పాట ప్రజల సొంత ఆస్తి

ప్రజల పాటకు చావు రాదు
ప్రజల మనిషికి మరణం లేదు

-తోకల రాజేశం
9676761415

మెయిల్ @ నవతెలంగాణ

భాషా పండితులకు పదోన్నతులేవి?

రాష్ట్రంలోని ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల కేసు హైకోర్టులో పెండింగ్‌లో ఉంది.స్పౌజ్ కేసుకు సంబంధించి జీఓ 5 శాసనసభలో పెట్టి ఆమోదింపజేశారు. ఇది మంచి విషయమే. కానీ రాష్ట్రంలోని తెలుగు, హిందీ, ఉర్దూ మిగతా దేశీయ భాషలను బోధించే భాషోపాధ్యాయులకు పదోన్నతుల ప్రక్రియ ముందుకు సాగడం లేదు. భాషా పండితులకు పదోన్నతులు దక్కుతాయా? లేదా? అనే ప్రశ్నలు నేడు రాష్ట్రంలో ఉద్భవిస్తున్నాయి. గత ఇరవై నుంచి ఇరవై ఎనిమిదేండ్ల వారికి పదోన్నతులులేక ఆవేదన పడుతున్నారు. పండితులుగా చేరి భాషా పండితులుగా పదవీ విరమణ చేసే పరిస్థితి ఏ శాఖలోనూ లేదు. 2017 డిసెంబర్‌లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ భాషా పండితులకు పదోన్నతులు కల్పిస్తామని హామీ ఇచ్చి ఐదేండ్లు కావస్తున్నా నేటికీ అమలు కావడం లేదు. ఈ విషయమై అనేకసార్లు వేలాది మందితో ధర్నాలు చేస్తే చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. కానీ మళ్లీ షరామామూలుగానే భాషా పండితులను పట్టించుకోవడం లేదు. భాషా పండితులు డిగ్రీతో పాటు స్నాతకోత్తర విద్య (పి.జి) లు., పిహెచ్‌డి., బి.ఎడ్., ఎం.ఎడ్ ఎన్ని ఉన్నత చదువులు చదివినా ప్రయోజనం ఉండటం లేదు. వీరి పదోన్నతుల విషయంలో ఇది పెద్ద సమస్యగా చూస్తూ కాలాయాపన చేస్తున్నారు. ఇది ఎంతమాత్రం సరికాదు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నది ఇందుకేనా అని ఇప్పుడు భాషా పండితులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా భాషాపండితులకు సరైన న్యాయం జరిగేలా ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉన్నది.

- డాక్టర్. ఎస్.విజయ భాస్కర్,
9290826988

బాలికో రక్షతి రక్షితః

ధర్మోరక్షతి రక్షితః - ధర్మాన్ని మనం కాపాడుతే ధర్మం మనల్ని కాపాడుతుంది. మరి ధర్మం అంటే ఏమిటి? ధర్మం కేవలం సూక్తిముక్తావళి కాదు. ప్రవచన ప్రబోధాలు అంతకన్నా కాదు. ఆచరించేది, పాటించేది. మానవాళి ఏం ఆచరించాలి?

అహింసా పరమో ధర్మహః. అన్నాడు బుద్ధుడు. సమాజంలో హింసలేకుండా చేయాలి. నీవెలా సుఖశాంతులతో వర్ధిల్లుతున్నావో అలానే ఎదుటివారు కూడా ఉండాలని ఆలోచించడం, వ్యవహరించడం, ఆచరించడం, పాటించడం, ఏమైనా కావచ్చు. ఇతరులను ఇబ్బంది పెట్టకుండా, ఇతరులూ నీలాగే హాయిగా జీవించేలా నడుచుకోవడం, బాధితులకు సహకరించడం, ఆ సహకారంలో ఆనందం, తృప్తి పొందడం, ధర్మాచరణలో భాగమే అని చెప్పాడు. ఇతరుల హక్కులను ఉల్లంఘించేలా వ్యవహరించడం, బాధపెట్టేలా నడుచుకోవడం, హింసారూపాల్లో భాగమే అని ఐక్యరాజ్యసమితి ఏనాడో పేర్కొన్నది. మానవ హక్కుల ఉల్లంఘన మానవ ధర్మ ఉల్లంఘనే అనే రీతిలో విశదీకరించింది. పూర్వం కాళిదాసుని కూడా భోజరాజు ఇలానే అడిగాడట. ధర్మం అంటే ఏమిటని? రెండే రెండు ముక్కల్లో సమాధానమిచ్చాడు కాళిదాసు. మహాకవి కదా. 'పరోపకారం పుణ్యం పరపీడనం పాపం' అని తేల్చి చెప్పాడు.



కె. శాంతారావు
9959745723

ఈ నేపథ్యంలో చూసినప్పుడు ఏలికలకు ఎంత బాధ్యత ఉన్నదో ఎరుగంది కాదు. అయినా వక్రదృష్టితో, స్వార్థ దృష్టితో పాలన చేయడం వలన బాధితులకు ఉపశమనం లభించడం లేదు సరికదా వారి ఆక్రందనలు, ఆర్తనాదాలు అన్నీ అరణ్యరోదనగానే మిగులుతున్నాయి.

ఆ తరువాత ఇటీవల కాలంలో 'వృక్షో రక్షతి రక్షితః' అనే నినాదం పార్కులు, పర్యావరణ కార్యాలయాల గోడల మీద కనిపిస్తున్నది. నిజమే. వృక్షాలను మనం కాపాడితే వృక్షాలు మనల్ని కాపాడుతాయి. వృక్షాలకు స్థూల రూపం అరణ్యం. అంటే అరణ్యాలను పరిరక్షిస్తేనే మనకు సరైన పర్యావరణం, వర్షాలు, నీరు, ప్రాణవాయువు, ఫలసంపద, జీవన సమతుల్యత అన్నీ సక్రమంగా, సహజంగా సమృద్ధిగా లభిస్తాయని వేరుగా చెప్పక్కర్లేదు. అందుకే అటవీ సంపదను యథేచ్ఛగా నిర్మూలించకుండా, గనులు, ఖనిజాలు వంటి సహజ వనరుల కోసం ధ్వంసం చేయకుండా బాధ్యతగా పెంపొందించుకోవాలి, విస్తరించుకోవాలి. వనసంరక్షణ, సామాజిక అటవీ పెంపుదల పథకం మొదలైనవి అన్నీ కార్యాలయాల కాగితాలకు, పాఠ్యపుస్తకాలకు పరిమితం కాకుండా అందరికీ ముఖ్యంగా అటవేతర ప్రజలు తమదైనందిన జీవితంలో ఆచరించేలా పెద్ద ఎత్తున మార్పు తీసుకురావాలి. లేకుంటే తమ్ముడు తమ్ముడే - పేకాట పేకాటే అన్న చందంగా పరిస్థితి విషమించుతుంది. ఇప్పుడు దాదాపు అలానే ఉన్నది మరి. మణిపూర్‌లో మానవ వనరులకన్నా సహజ వనరులకు ప్రాధాన్యత నివ్వడం చూస్తున్నాముగా.

ఇక ఇప్పుడు మూడవ నినాదం బాలికో రక్షతి రక్షితః' - బాలికలను మనం కాపాడుకుంటే బాలిక మనల్ని కాపాడుతుంది. బాలిక స్వేచ్ఛగా (భయం లేకుండా) ఆరోగ్యంగా, హాయిగా ఎదగాలి. అలా ఆరోగ్యంగా ఎదిగిన బాలికే తర్వాత యువతిగా, తల్లిగా మారి ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిస్తుంది. మనదేశంలో అందరికన్నా ఎక్కువగా ఉల్లంఘనకు గురవుతున్నది బాలికా హక్కులే. జీవించే హక్కు, రక్షణపొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, గుర్తింపు - గౌరవం పొందే హక్కు ప్రతి బాలికకూ ఉన్నదే. బాలల హక్కులన్నీ బాలికల హక్కులే. మరి ప్రతి బాలిక వీటిని



అనుభవించగలుగుతున్నదా... అంటే తొంబైశాతం అనుభవించడం లేదనే సమాధానం వస్తుంది. ఎంతెంత అణచివేత, ఎంతెంత వివక్ష, ఎన్నెన్ని వేధింపులు, చిత్రహింసలు, అత్యాచారాలు, అపహరణలు, హత్యలు కళ్ళముందు తారట్లాడుతున్నాయి. వర్ణించనలవి కాకున్నవి. క్షణక్షణానికి పర్వతంలా పెరిగిపోతున్న ఈ ఘోర అధర్మాన్ని మనం నివారించలేమా? బాలికను వేరేలా చూసే పాప పంకిలాన్ని అరికట్టలేమా? నిత్యం కీర్తించే మన భరతమాత పసిహృదయం పట్ల మనకు ఎందుకు అంత కండకావరం? పసి భారతమాతను పరిరక్షించుకోలేని మన చదువుల అభివృద్ధి చట్టుబండలుకావా? మన పాలన ప్రజాస్వామ్యం అనిపించుకుంటుందా? మరి ప్రపంచంలోనే ప్రజాస్వామ్యంకు మన భారతమాత తల్లివంటిదని చెప్పుకుంటున్నామే? ఇందులో ఏమాత్రమైనా సత్యం ధర్మం ఉన్నదా? కావాలంటే ఈ లెక్కలు చూడండి...

2019-21 ఈ రెండేండ్ల కాలంలో దేశవ్యాప్తంగా దాదాపు పదమూడు లక్షల మంది బాలికలు, స్త్రీలు అదృశ్యమైనట్టు ఇటీవల కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో వెల్లడించింది. ఈ సంఖ్య ఇప్పటికే ఇంకా పెరిగే ఉంటుంది. ఈ పాపం ఎవరిది? మానవ అక్రమ రవాణాకు అంతేలేకుండా పోతున్నది. సంతలో పశువులను అమ్మినట్టు బాలికలను, స్త్రీలను ఈ విధంగా నోరూ వాయీ కట్టేసి అమానుషంగా క్రయ విక్రయాలు చీకటి బజారుల్లో జరపడం ఎంత ఘోరం? ఎంత వికృతం? మనం ఆధునిక సమాజంలో జీవిస్తున్నామా? మధ్యయుగాల్లో జీవిస్తున్నామా? అనే ప్రశ్న ఉత్పన్నం కాకమానదు. ఇలాంటి మానవ (బానిస) వ్యాపారానికి తావేలేదని మన భారత రాజ్యాంగం 23వ అధికరణం నిర్దేశిస్తున్నది కూడా. అయినా బాలికలతో, స్త్రీలతో వెట్టిచాకిరీ, వ్యభిచారం, భిక్షాటన, అవయువ చౌర్యం.. బూతు చిత్రాలు ఒకటేమిటి... ఈ ఘోరకలి నానాటికి ఇలా విస్ఫోటనం అవుతున్నది. ఈ సంఖ్య రెండుకోట్లకు పైగా ఉంటుందని అంచనా. నోబుల్ పురస్కార గ్రహీత కైలాస్ సత్యర్థి ఫౌండేషన్ భాగస్వామ్యంతో జరిగిన సర్వేలో వెల్లడైన ఈ విషయాలతో సభ్యసమాజం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. మానవ క్రౌర్యం, దాష్టీకం బాలికల పట్ల ఇంత పాషాణంగా ఎందుకు మారుతున్నది? నివారించే మార్గమే లేదా? అనే ఆవేదన సర్వత్రా వెల్లడవుతున్నది. ఉన్మాదులు మాత్రం ఇది మామూలే... అన్నంతగా జడత్వానికి లోనవుతున్నారు. దుర్మార్గానికి వంతపాడటమే ఈ ప్రాప్తకాలజ్ఞత.

కొండా కోనల్లో, మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో బాలికలకు సైతం, వారి పేదరికాన్ని, క్షుద్బాధను అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని భౌతికంగానో, అంతర్జాలంగానో వలవిసరడం, ఆకర్షణీయమైన ఉపాధులను వారికీ, వారి తల్లిదండ్రులకు ఎరగా చూపడం, తర్వాత వారిని మాఫియా మూకలకు అప్పజెప్పడం, మత్తుపదార్థాలకు అలవాటు చేయడం, హార్మోన్ల ఇంజక్షన్‌లతో లేతవయసులోనే వ్యభిచార కూపాల్లోకి నెట్టడం, చిత్రహింసలు పెట్టడం సాధారణ కృత్యమైపోయింది. మత్తుమాదక ద్రవ్యాల మాదిరి బాలిక కూడా అక్రమ రవాణా సరుకుగా మారడం విషాదాల్లో కెల్లా విషాదం. దీనికి విరుగుడు ఈ దుర్మార్గాన్ని కూకటివేళ్ళతో సహా పెకిలించాలన్న చిత్తశుద్ధి, రాజకీయ సంకల్పం, పాలకులకు ప్రథమంగా ఉండాలి. రెండవది పాఠశాలల్లో, బయటా లైంగిక వేధింపులు, చిత్రహింసలు, వివక్ష, అక్రమ రవాణా పట్ల అప్రమత్తత కలిగే విధంగా పాఠ్యాంశాలు, ప్రచారం ముమ్మరంగా సాగాలి. లేకుంటే బాలికో రక్షతి రక్షితః కూడా మిగిలిన వాటి మాదిరి నినాద ప్రవచనంగానే మిగిలిపోతుంది. అశ్రునయనాల బాలికా భారతి అనునిత్యం మనల్ని వెన్నాడుతూనే ఉంటుంది. మన భారతమాతకు విముక్తిలేదన్న సత్యం ప్రపంచానికి వెల్లడవుతూనే ఉంటుంది.

రేవంత్‌రెడ్డి బ్లాక్ మెయిలర్

- ఆయనకు కాంగ్రెస్సే గోరీ కట్టడం ఖాయం :

ప్రెస్ మీట్‌లో మంత్రులు, ఎమ్మెల్సీలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'రేవంత్‌రెడ్డి తెలంగాణ వాదిన ని పదే పదే చెప్పు కుంటున్నారు. తెలంగాణ కోసం చేసిన ఓ గొప్ప పని ఏమిటో చెప్పగలరా? 2018 కన్నా ఘోరమైన పరిస్థితి 2023లో కాంగ్రెస్ కు రాబోతున్నది. ఆయన బతుకేందో అందరికీ తెలుసు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన దొంగవు. నిక్కర్, లిక్కర్ పార్టీ ఒక్కటయ్యాయి అంటున్నవ్... నీది చీటర్స్ పార్టీనా?' అంటూ మంత్రులు సత్యవతి రాథోడ్, జగదీష్‌రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మండలి చీఫ్‌విప్ భానుప్రసాద్, ఎమెల్సీలు కసిరెడ్డి నారాయణరెడ్డి, బస్వారాజు సారయ్య, తాతా మధు, ఎమ్మెల్యే లు గువ్వల బాలరాజు, ఎ.వెంకటేశ్వరరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిలర్ అని విమర్శించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్‌ఎల్పీలో బుధవారం వేర్వేరుగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డారు. గద్దర్ గౌరవాన్ని రేవంత్ తగ్గిస్తున్నారన్నారు. ఆయన శాసన సభ, మండలిలో సభ్యుడు కాకున్నా సంతాపం తెలిపామనీ, అధికారికంగా అంత్య క్రియలు చేయాలని కేసీఆర్ ఆదేశించారని తెలిపారు. గద్దర్ మరణాన్ని ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తానంటే కుదరదన్నారు. పట్టుమని పది నియోజకవర్గాల్లో అభ్యర్థులను దించలేని పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గోరీ కట్టడం ఖాయమన్నారు. పీసీసీ... పేమెంట్స్ కలెక్షన్ సెంటర్‌గా మారిందన్నారు.

మద్యం షాపుల మీద ఉన్న ప్రేమ పేదల ఇండ్లపై లేదు : టీడీపీ విమర్శ

నవతెలంగాణ-హైదరాబాద్

ప్రభుత్వానికి మద్యం షాపుల టెండర్ల మీద ఉన్న ప్రేమ గృహలక్ష్మీ పథకం విషయంలో పేదలకు ఇచ్చే ఇండ్లపై లేదని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జీ జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. మద్యం దుకాణాల టెండర్ల దరఖాస్తుకు 15 రోజు ల సమయం ఇచ్చిన ప్రభుత్వం గృహలక్ష్మి పథకంలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకునే పేదవారికి మూడు రోజులు మాత్రమే గడువు ఇవ్వడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. గృహలక్ష్మి పథకంపై ప్రభుత్వానికి స్పష్టత లేదని వ్యాఖ్యానించారు. మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్న ప్రభుత్వం వారి పేరు మీద ఖాళీ స్థలం ఉండాలని నిబంధనతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికలు వస్తున్నాయనే నెపంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీబంధు పేరుతో ఇండ్లకు మూడు లక్షలు ఇస్తామంటున్నారని అన్నారు. ఎన్నికల తర్వాత అన్ని బంధులు బంద్ చేస్తారని అభిప్రాయపడ్డారు.

బీఆర్ఎస్ పాలన గాడి తప్పింది

కాంగ్రెస్ విమర్శలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలన గాడి తప్పిందని టీపీసీసీ విమర్శించింది. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ అధికార ప్రతినిధులు దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, కృష్ణ తేజ, భవాని రెడ్డి, బైకాని లింగం యాదవ్, సామ రామ్మోహన్ రెడ్డి, దామోదర్ అవేలి తదితరులు విలేకర్లతో మాట్లాడారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్‌కు సామాన్య ప్రజలు దూరం అవుతున్నారని చెప్పారు. బడా రియల్టర్లకు అధికార పార్టీ మద్దతు ఇచ్చిందన్నారు. భూములు అమ్మొద్దంటూ ఉద్యమ సమయంలో ధర్నాలు చేసిన బీఆర్ఎస్ ఇప్పుడు భూములు ఎందుకు అమ్ముతున్నారని విమర్శించారు. భూముల అమ్మకంలో కనీస నిబంధనలు పాటించడం లేదన్నారు. గతంలో గృహ లక్ష్మి ఇండ్ల కోసం 24 లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వారికి వెంటనే ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం ఏర్పడిన కొత్తలో 60 రోజులపాటు సమావేశాలు నిర్వహించాలంటూ కోరిని కేసీఆర్..అధికారంలోకి వచ్చిన ఈ ఐదేండ్ల కాలంలో 80 రోజులకు మించి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇస్తామన్నారు. రాష్ట్రాన్ని తాగుబోతులను చేసి ఎన్నికల్లో మందు, పైసలు పంచనంటూ మంత్రి కేటీఆర్ ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శించారు.రాష్ట్రంలో ఉత్పత్తి అయిన 1.10 కోట్ల టన్నుల ధాన్యం అమ్మకానికి గ్లోబల్ టెండర్లను ఆహ్వానించాలని డిమాండ్ చేశారు.

ట్యాంక్‌బండ్‌పై గద్దర్ విగ్రహం ప్రతిష్టించాలి

ఆయన సతీమణి విమలకు సీపీఐ నేతల పరామర్శ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజావాగ్గేయకారులు గద్దర్ సతీమణి విమలను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ బాలమల్లేష్, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ జ్యోతి, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్ బుధవారం హైదరాబాద్‌లోని వెంకటాపురంలో గల వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.

ఈ సందర్భంగా కూనంనేని, చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై గద్దర్ విగ్రహం ప్రతిష్టించి, స్మృతివనాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన సాహిత్యాన్ని, జానపదాలను, పల్లెపాటలను నిక్షిప్తం చేసి, భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు. విమలను కలిసిన వారిలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గసభ్యులు టి శంకర్, అల్వాల్ మండల కార్యదర్శి కె సహదేవ్, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లత, కార్యదర్శి స్వరూప, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మహేందర్ తదితరులున్నారు.



NATCO Pharma Limited

Regd. Office: NATCO HOUSE, Road No.2, Banjara Hills, Hyderabad-500 034, Phone: 040-23547532,
Email: investors@natcopharma.co.in, CIN: L24230TG1981PLC003201, www.natcopharma.co.in

30.06.2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం

పూర్తి మొత్తం రూ.మిలియన్లలో షేర్ డేటామినహా

క్ర. సం	వివరాలు	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.03.2023 రిఫర్ నోట్-4	ముగిసిన త్రైమాసికం 30.06.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి రెవెన్యూ	11,405	8,979	8,846	27,071
2	కాలవ్యవధి కొరకు నికరలాభం (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	5,000	3,244	3,858	8,619
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	5,000	3,244	3,858	8,619
4	పన్ను తరువాత కాలవ్యవధిలోని నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత) మరియు నాన్-కంట్రోలింగ్ ఇంట్రెస్ట్	4,203	2,758	3,204	7,153
5	పేరెంట్ యొక్క ఓనర్లకు అట్రిబ్యూటబుల్ కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	4,346	2,756	3,184	7,180
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం రూ.2/- చొప్పున	358	365	365	365
7	ఇతర ఈక్విటీ (రివ్యాల్యూయేషన్ రిజర్వు రూ.నిల్)				48,373
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.లలో) వాటాకు రూ.2/- చొప్పున (వార్షికం కానిది)				
	1. బేసిక్	23.26	15.11	17.55	39.18
	2. డైల్యూటెడ్	23.26	15.11	17.55	39.18

గమనికలు:

1. కంపెనీ యొక్క సమ్మరైజ్డ్ ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాలు దిగువ విధంగా ఉన్నది.

పూర్తి మొత్తం రూ.మిలియన్లలో షేర్ డేటామినహా

క్ర. సం	వివరాలు	స్టాండ్‌అలోన్ ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.03.2023 రిఫర్ నోట్-4	ముగిసిన త్రైమాసికం 30.06.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి రెవెన్యూ	10,483	7,812	8,057	23,510
2	పన్నుకు ముందు లాభం	4,752	3,064	3,730	7,707
3	కాలవ్యవధి/ సంవత్సరం కొరకు నికర లాభం	4,053	2,541	3,080	6,371
4	పూర్తి సమగ్ర ఆదాయం	4,100	2,494	2,973	6,177

2. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్స్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలు చేయబడిన 30.06.2023తో త్రైమాసికం కొరకు ఆర్థిక ఫలితాలకు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం యొక్క ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజి యొక్క వెబ్‌సైట్స్: www.nseindia.com & www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.natcopharma.co.in పై కూడా అందుబాటులో ఉంటాయి.
3. పై ఆర్థిక ఫలితాలు బోర్డు యొక్క ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 09 ఆగష్టు, 2023న నిర్వహించబడిన వారి సంబంధిత సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
4. ఈ ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాలలో రిపోర్టుచేసినట్లుగా 31 మార్చి, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు అంకెలు అనునవి పూర్తిగత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆడిట్‌చేసిన అంకెలు మరియు గత ఆర్థిక సంవత్సరపు మూడవ త్రైమాసికం వరకు ప్రచురించిన సంవత్సరం నుండి తేది అంకెల మధ్య బ్యాలెన్సింగ్ అంకెలు.
5. 09 ఆగష్టు, 2023న నిర్వహించబడిన వారి బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో రూ.2 చొప్పున ఈక్విటీ వాటాకు రూ.7 చొప్పున మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించారు.

for NATCO PHARMA LIMITED
సం/- వి.సి.నన్నపనేని
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 09-08-2023

కొటాక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

kotak

రిజిస్టర్డ్ కార్యాలయం : 27, బికెసి, సి-27, జి-బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా(ఈస్ట్), ముంబయి- 400 051.
బ్రాంచ్ కార్యాలయం : మూడో అంతస్తు, జ్యూయల్ పావని టవర్స్, రాజ్‌భవన్ రోడ్డు, సోమాజిగూడ, హైదరాబాద్-500082.
సిఐఎన్ : ఎల్65110ఎంహెచ్1985పిఎల్‌సి038137

సర్ఫేసి యాక్ట్,2002లోని సెక్షన్ 13(4)తో పాటు చదవదగిన రూల్ 8(1) ప్రకారం స్థిరాస్తుల యొక్క స్వాధీనం

స్వాధీనతా ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా **కొటాక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సర్ఫేసి యాక్ట్)లోని సెక్షన్స్ 13(2) మరియు 13(12)తోపాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్స్)రూల్స్,2002లోని రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని రుణగ్రహీత(లు), హామీదారుడు(లు) మరియు తనఖాపెట్టినవారికి అనగా 1) మెసర్స్ వెనాగ్రో, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ అకుల వేణు, సర్వే నెం.692&693పార్ట్1, దేవరాయమ్‌జల్, షామీర్‌పేట్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-500014. **2) శ్రీ అకుల వేణు,** ఫ్లాట్ నెం.107, సుందరం భవనం, రామరాజు నగర్, స్పెన్సర్ సూపర్ మార్కెట్ దగ్గర, సుచిత్ర సర్కిల్, కుతుబుల్లాపూర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-500055. **3) శ్రీ తుంకి నరేందర్ రావు,** డోర్ నెం.5-64, ఆదర్శ నగర్ కాలనీ, శేరిలింగంపల్లి, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-500019. **4) శ్రీ తుంకి రాఘవేందర్ రావు,** డోర్ నెం.5-64, ఆదర్శ నగర్ కాలనీ, శేరిలింగంపల్లి, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-500019. **మరియు 5) శ్రీమతి అకుల ప్రతిమ,** ఫ్లాట్ నెం.107, సుందరం భవనం, రామరాజు నగర్, స్పెన్సర్ సూపర్ మార్కెట్ దగ్గర, సుచిత్ర సర్కిల్, కుతుబుల్లాపూర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-500055 చిరునామాదారులకు బకాయి ఉన్న మరియు నోటీసులో పేర్కొన్న విధంగా **30-04-2023** నాటికి చెల్లించాల్సిన **రూ.1,64,48,574/-** (రూపాయలు ఒక కోటి అరవై నాలుగు వేల నలభై ఎనిమిది ఐదు వందల డెబ్బై నాలుగు మాత్రమే) మాత్రమే) (1) ఒడి అకౌంట్ నెం.9211641873 మరియు ఇసిఎల్‌జిఎస్ నెం.0554సిఎల్0100000018 వద్ద రూ.16,28,121/- (రూపాయలు పదహారు లక్షల ఇరవై ఎనిమిది వేల ఒక వంద ఇరవై ఒకటి మాత్రమే) సదరు మొత్తాన్ని నోటీసు తేదీ నుండి 60రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరుతూ **23-05-2023** తేదీన డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

రుణగ్రహీత/హామీదారుడు బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతకు/హామీదారుడికి మరియు సమస్త ప్రజానీకానికి ప్రత్యేకించి దిగువ పేర్కొన్న అధీకృత అధికారి సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 13(4) మరియు దీనితో పాటు చదవదగిన రూల్ 8 ప్రకారం దిగువ పేర్కొన్న ఆస్తిని అతడు/ ఆమెకు సంక్రమించిన అధికారాలకు అనుగుణంగా **09, ఆగష్టు, 2023** తేదీన తమ స్వాధీనంలోకి తీసుకున్నారు.

ఇందుమూలంగా రుణగ్రహీతలకు మరియు హామీదారుడికి మరియు సమస్త ప్రజానీకానికి ప్రత్యేకించి హెచ్చరించడమేమనగా దిగువ పేర్కొన్న ఆస్తికి సంబంధించి ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దు. సదరు ఆస్తికి సంబంధించి ఎలాంటి లావాదేవీలు నిర్వహించినా **కొటాక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్** యొక్క ఛార్జికు లోబడి ఉంటుందని, **తేది:01-08-2023** నాటికి బకాయి ఉన్న **రూ.1, 69,48,878/-** (రూపాయలు ఒక కోటి అరవై తొమ్మిది లక్షల నలభై ఎనిమిది వేల ఎనిమిది వందల డెబ్బై ఎనిమిది మాత్రమే) ఒడి అకౌంట్ నెం.9211641873 మరియు **తేది:01-08-2023** నాటికి ఇసిఎల్‌జిఎస్ నెం.0554సిఎల్0100000018 వద్ద బకాయి ఉన్న **రూ.16,76,111/-** (రూపాయలు పదహారు లక్షల డెబ్బై ఆరు వేల ఒక వంద పదకొండు మాత్రమే) మొత్తాన్ని భవిష్య వడ్డీతో పాటు కలుపుకొని తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.

రుణగ్రహీతకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13 మరియు సబ్ సెక్షన్ (8) ప్రకారం తనఖాపెట్టిన ఆస్తులను తిరిగి విడిపించుకొనేందుకు లభ్యమయ్యే కాలపరిమితి, తదితర వివరాలను పొందవచ్చును.

స్థిరాస్తికి సంబంధించిన వివరాలు :

ఆస్తి-1: ఆస్తికి సంబంధించి వ్యవసాయేతర స్థలం యొక్క ప్లాట్ నెంబర్లు 17,18& 21 భాగం, దీని యొక్క విస్తీర్ణం 1215.00 చ.గ. దీని యొక్క సర్వే నెం.44/బి, కొంపల్లి గ్రామం, కుతుబుల్లాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, సదరు ఆస్తి టి.నరేందర్ రావు స్వాధీనమై ఉన్నది. **ప్లాట్ నెం.17&18 యొక్క హద్దులు:** తూర్పు: ప్లాట్ నెం.91 ఫేజ్-1, పడమర: ప్లాట్ నెం.19, ఉత్తరం: ప్లాట్ నెంబర్లు 21&22, దక్షిణం: 40 అడుగుల వెడల్పు రోడ్డు. ప్లాట్ నెం.21 పార్ట్ యొక్క హద్దులు: తూర్పు: ఫేజ్-1లోని ప్లాట్ నెం.89, పడమర: ప్లాట్ నెం.21(బి), ఉత్తరం: 60 అడుగుల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.17.

ఆస్తి నెం.2: ఆస్తికి సంబంధించి వ్యవసాయేతర స్థలం యొక్క ప్లాట్ నెంబర్ 21పార్ట్, దీని యొక్క విస్తీర్ణం 285.00చ.గ. మరియు ప్లాట్ నెం.22పార్ట్ విస్తీర్ణం 500.00చ.గ. విస్తీర్ణం మొత్తం విస్తీర్ణం 785.00చ.గ. దీని యొక్క సర్వే నెం.44/బి, కొంపల్లి గ్రామం, కుతుబుల్లాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, సదరు ఆస్తి టి.నరేందర్ రావు స్వాధీనమై ఉన్నది. **ప్లాట్ నెం.22 యొక్క హద్దులు:** తూర్పు: ప్లాట్ నెం.21పార్ట్, పడమర: ప్లాట్ నెం.23, ఉత్తరం: 60 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం:ప్లాట్ నెం.17, **ప్లాట్ నెం.21 పార్ట్ యొక్క హద్దులు:** తూర్పు: ప్లాట్ నెం.21పార్ట్, పడమర: 10అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: 60 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.18 ప్రస్తుతమున్న భవనాలు మరియు నిర్మాణాలను కలుపుకొని అనగా కాలానుగుణంగా అనగా తనఖాపెట్టిన తేదీ నుండి నిర్మితమైనవి/నిర్మి చేయబడినవి మరియు సంబంధిత తనఖాపెట్టబడినవి మరియు దీనితో పాటు ఉన్న గృహోపకరణ సామాగ్రి మరియు ఇతర ఫిక్చర్స్‌ను కలుపుకొని భూమిపై ఉన్నవి మరియు ప్రస్తుతం మరియు భవిష్యత్‌లో ఉన్నవి కలుపుకొని జారీ చేయబడింది.

రుణగ్రహీతలు మరియు హామీదారుల యొక్క వివరాలు :

1) మెసర్స్ వెనాగ్రో, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ అకుల వేణు, సర్వే నెం.692&693పార్ట్1, దేవరాయమ్‌జల్, షామీర్‌పేట్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-500014. **2) శ్రీ అకుల వేణు,** ఫ్లాట్ నెం.107, సుందరం భవనం, రామరాజు నగర్, స్పెన్సర్ సూపర్ మార్కెట్ దగ్గర, సుచిత్ర సర్కిల్, కుతుబుల్లాపూర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-500055. **3) శ్రీ తుంకి నరేందర్ రావు,** డోర్ నెం.5-64, ఆదర్శ నగర్ కాలనీ, శేరిలింగంపల్లి, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-500019. **4) శ్రీ తుంకి రాఘవేందర్ రావు,** డోర్ నెం.5-64, ఆదర్శ నగర్ కాలనీ, శేరిలింగంపల్లి, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-500019. **మరియు 5) శ్రీమతి అకుల ప్రతిమ,** ఫ్లాట్ నెం.107, సుందరం భవనం, రామరాజు నగర్, స్పెన్సర్ సూపర్ మార్కెట్ దగ్గర, సుచిత్ర సర్కిల్, కుతుబుల్లాపూర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-500055.

తేది:10-08-2023
ప్రదేశం:హైదరాబాద్

సం/- (అధీకృత అధికారి)
కొటాక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

Granules India Limited

GRANULES

Regd. Off: 2nd Floor, 3rd Block, My Home Hub, Madhapur, Hyderabad - 500081 (TS)
Phone: +91-40-69043500 Fax: +91-40-23115145 CIN: L24110TG1991PLC012471
E-mail: investorrelations@granulesindia.com URL: www.granulesindia.com

30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ. మిలియన్లలో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.06.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	9,855.16	10,195.56	45,119.17
పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల ఐటంలు మరియు/ లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	654.71	1,658.71	6,871.73
పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల ఐటంలు మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	654.71	1,658.71	6,871.73
పన్ను తరువాత నికర లాభం (మినహాయింపుగల ఐటంలు మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	478.95	1,275.69	5,165.97
పూర్తి సమగ్ర ఆదాయం	479.79	1,549.19	5,735.01
ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.1/-ల చొప్పున)	242.04	248.01	242.04
ఇతర ఈక్విటీ			28,107.05
వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు మరియు తరువాత) (ముఖ విలువ రూ.1/-ల చొప్పున) (వార్షికం కానిది) (రూ.లలో)			
- బేసిక్	1.98	5.14	21.05
- డైల్యూటెడ్	1.98	5.13	21.00
	(వార్షికంకానిది)	(వార్షికంకానిది)	(వార్షికం)

గమనిక:

1. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలు చేయబడిన ముగిసిన త్రైమాసికపు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనాకు పై పేర్కొన్నవి సారాంశం. సదరు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.granulesindia.com మరియు స్టాక్ ఎక్స్ఛేంజీ వెబ్‌సైట్లు అనగా NSE: www.nseindia.com & BSE: www.bseindia.com పై కూడా అందుబాటులో ఉన్నాయి.
2. పై పేర్కొన్న ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు 08 ఆగష్టు, 2023న ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 09 ఆగష్టు, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.
3. ఇండియాలో సాధారణంగా ఆమోదించిన ఇతర అకౌంటింగ్ ప్రిన్సిపుల్స్ మరియు అందులో జారీచేయబడిన సంబంధిత రూల్స్‌తో చదవబడు కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 133 క్రింద నిర్దేశించినట్లుగా కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015ను అనుసరించి పై పేర్కొన్న ఫలితాలు ఉన్నాయి.
4. స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క కీ సంబర్లు :-

(రూ. మిలియన్లలో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.06.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	8,210.00	9,213.57	39,312.00
పన్నుకు ముందు నికర లాభం	1,071.55	1,621.71	6,639.40
పన్ను తరువాత నికర లాభం	798.40	1,247.68	4,987.85

బోర్డు కొరకు మరియు తరపున
సం/-
డా.కృష్ణ ప్రసాద్ చిగురుపాటి
చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్
DIN :00020180

ప్రదేశం: హైదరాబాద్
తేది: 09 ఆగష్టు, 2023

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD
O.S. NO. 1799 OF 2023

BETWEEN :
ICICI BANK LIMITED ...**Plaintiff**
AND
Sri Modala Siva Prasad Rao, ...**Defendant**

To
Sri Modala Siva Prasad Rao,
S/o. Venkateswarlu Modala, R/o. Plot No. 22, SVY No. 58, Guttala Begumpet, Near Bus Stop, Madhapur, Hyderabad-500081

Please take notice that the Plaintiff herein has filed the above suit for recovery of money against you before the court of the Hon'ble VIII Junior Civil Judge, City Civil Court at Hyderabad and the same is posted for your appearance on **01-09-2023**. Therefore you are hereby directed to appear before the said court on **01-09-2023** either in person or through an advocate at **10:30 A.M.** or else the matter will be decided exparte.

(BY ORDER OF THE COURT)
(R. RAJENDRA PRASAD)
Advocate

"FORM NO. URC-2"
Advertisement giving notice about registration under Part I of Chapter XXI of the Act
[Pursuant to section 374 (b) of the Companies Act, 2013 and rule 4(1) of the Companies (Authorized to Register) Rules, 2014]

1. Notice is hereby given that in pursuance of sub-section (2) of section 366 of the Companies Act, 2013, an application is proposed to be made after fifteen days hereof but before the expiry of thirty days hereinafter to the Registrar of Companies, Hyderabad as **NXTAS Mobility LLP** may be registered under Part I of Chapter XXI of the Companies Act, 2013, as a Private company limited by shares.
2. The Principal objects of the Company are as follows :
"Transportation as a Service" technology company focused on developing. marketing. selling and operating transportation software solutions and services" or any other business in any other manner as may be decided by the majority of Partners.
3. A copy of the draft memorandum and articles of association of the proposed company may be inspected at the office of the LLP situated at Flat No. 502, Block no. 8, Hill Ridge Springs Apartments, Gachibowli, Seri Lingampally , Hyderabad Telangana - 500032, India.
4. Notice is hereby given that any person objecting to this application may communicate their objection in writing to the Registrar at Central Registration Centre (CRC), Indian Institute of Corporate Affairs (IICA), Plot No. 6,7,8 Sector 5, IMT Manesar, District Gurgaon (Haryana), Pin code - 122050, within twenty one days from the date of publication of this notice, with a copy to the company at its registered office.

Dated this 10th day of August 2023

Name of the Applicants

Sd/-	Sd/-	Sd/-
Hari Madhava Venkata	Deepa Muthu Krishnan	Suneetha Ramesh Hari

TRIMURTHI LIMITED

CIN: L67120TG1994PLC018956
Regd Off: 5-8-354/1106, Office No. 1106, Ratna Block, Raghav Ratna Towers, Chirag Ali Lane, Hyderabad, Telangana – 500001, Telangana, Ph: 040-23314435;
E: info@trimurthidrugs.com;W: www. trimurthidrugs.com

30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

(మొత్తం లక్షల్లో ఇపిఎస్ మినహా)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2023 (ఆడిట్‌చేయనివి)	31.03.2023 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన సంవత్సరం 30.06.2022 (ఆడిట్‌చేయనివి)	31.03.2023 (ఆడిట్‌చేసినవి)
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	195.37	86.58	6.47	140.46
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(15.52)	1.42	(5.83)	(5.85)
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(15.52)	1.42	(5.83)	(5.85)
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	(16.87)	1.38	(6.04)	(5.99)
5.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	5.28	1.20	0	1.20
6.	ఈక్విటీ వాటా మూలధనం	810.00	810.00	810.00	810.00
7.	రిజర్వులు (గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)	(102.08)	(90.48)	(85.69)	(90.48)
8.	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/-ల చొప్పున) (కొనసాగుతున్న ఆపరేషన్ల కొరకు)				
	1. బేసిక్:	(0.21)	0.02	(0.07)	(0.07)
	2. డైల్యూటెడ్:	(0.21)	0.02	(0.07)	(0.07)

గమనికలు: సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బిఎస్‌ఇ లిమిటెడ్‌తో దాఖలుచేయబడిన 30.06.2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్న వాటికి సారాంశం. 30.06.2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్: www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.trimurthidrugs.com పై కూడా అందుబాటులో ఉంటాయి.

For Trimurthi Limited
సం/-
రవి భంగడియా
చైర్మన్ & పూర్తికాలపు డైరెక్టర్ (DIN 03434400)

తేది: 09-08-2023
ప్రదేశం: హైదరాబాద్

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT: AT HYDERABAD
O.S.NO. 1801 OF 2023

BETWEEN :
ICICI BANK LIMITED ...**Plaintiff**
AND
Sri Rupesh Molaka, ...**Defendant**

To,
Sri Rupesh Molaka,
S/o. Viswanadha Reddy Molaka, R/o. H. No.7-80/1/33, Venkata Ramana Colony, Street No.3, Dammaiguda, Hyderabad-500083

Please take notice that the Plaintiff herein has filed the above suit for recovery of money against you before the court of the Hon'ble VIII Junior Civil Judge, City Civil Court at Hyderabad and the same is posted for your appearance on **01-09-2023.** Therefore you are hereby directed to appear before the said court on **01-09-2023** either in person or through an advocate at **10:30 A.M** or else the matter will be decided exparte.

(BY ORDER OF THE COURT)
(R. RAJENDRA PRASAD)
Advocate

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT HYDERABAD
O.S. NO. 1778 OF 2023

BETWEEN:
ICICI BANK LIMITED ...Plaintiff
AND
Sri Bheem Reddy Prabhakar Reddy ...Defendant

To,
Sri Bheem Reddy Prabhakar Reddy
S/o. Bhoopathi Reddy Bheemreddy, R/o. H.No. 4-110 16, BMR Enclave, Nagaram, Beside Chandragiri Function Hall, Hyderabad, Ranga Reddy Dist.-500083

Please take notice that the Plaintiff herein has filed the above suit for recovery of money against you before the court of the Hon'ble VIII Junior Civil Judge, City Civil Court at Hyderabad and the same is posted for your appearance on **01-09-2023.** Therefore you are hereby directed to appear before the said court on **01-09-2023** either in person or through an advocate at **10:30 A.M** or else the matter will be decided exparte.

(BY ORDER OF THE COURT)
R. RAJENDRA PRASAD)
Advocate

A.P. JANATA CO-OPERATIVE URBAN BANK LTD.

T.A.No. 1472/1999, # 43-44, Basement, Minerva Complex, S.D. Road, Secunderabad - 500003. Ph: 040-27892866 & 27890117, www.apjanatabank.com

NOTICE OF THE 24th ANNUAL GENERAL BODY MEETING

The 24th Annual General Body Meeting of **A.P. Janata Co-operative Urban Bank Ltd.** (TA No.1472/1999) will be held at **7.00 PM on Friday the 25th August, 2023 at TAJ MAHAL HOTEL,** 2nd Floor, # 3-1-254 to 260, Sarojini Devi Road, Secunderabad-500 003 to transact the following Business.

AGENDA

1. Confirmation of the minutes of the last General Meeting held on 16-03-2023.
2. To consider and adopt the 24th Annual Report for the Year 2022-23 together with the Chairman's Report.
3. To consider and adopt the Audit Certificate dated 17-06-2023 and the report of audited accounts by Statutory Auditors for the financial year 2022-23.
4. To note and ratify the Expenditure incurred for the financial year ending 31st March, 2023.
5. To appropriate Net Profit and Declare Dividend for the year 2022-23.
6. To approve the Revised Annual Budget for the Year 2023-24.
7. To note and ratify the admission of new members, allotment of shares, allotment of Additional Shares, Share transfers and withdrawal / refund of Share Capital from 01-03-2023 to 31-07-2023.
8. To note and ratify all the Investments and Withdrawals / Redemptions made during the period from 01-03-2023 to 31-07-2023.
9. To note and ratify the Loans and Advances sanctioned including Cheques/DDs/BCs discounted/purchased during the period from 01-03-2023 to 31-07-2023.
10. To approve Amendments of Bye-laws of the Bank.
    a). To Amend the Bye-Laws of the Bank by replacing A.P. with T.S. and Andhra Pradesh with Telangana where ever applicable except name of the bank.
    b). To Amend the Bye-Law No.9 of the Bank by changing entrance fee/admission fee to Rs.10/- from the existing Rs.5/-.
11. Any other matter with the permission of the Chair

(BY ORDER OF THE BOARD OF DIRECTORS)

Place : Secunderabad
Date : 08-08-2023

Sd/- (G.Haridhar)
Chief Executive Officer

Silly Monks Entertainment Limited

sillymonks RIDE ON DIGITAL

CIN: L92120TG2013PLC090132
Registered Office: Survey No.91,3rd Floor, Technical Block, Sundarayya Vignana Kendram,Gachibowli, Hyderabad-500032, Telangana, India.
Tele No.: +91-8008121236, Web: www.sillymonks.com, Email – investor@sillymonks.com

30.06.2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్‌అలోన్ ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	30.06.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	30.06.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	235.62	157.25	209.62	764.67	588.88	321.35	503.28	1935.54
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటంలకు ముందు)	-22.02	-316.17	-56.61	-437.98	-16.49	-433.96	-54.75	-552.15
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	-22.02	-316.17	-56.61	-437.98	-16.49	-433.96	-54.75	-552.15
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	-18.33	-263.73	-42.37	-344.97	-12.80	-381.52	-40.51	-459.14
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	-18.33	-262.22	-42.37	-343.46	-12.84	-379.34	-40.66	-455.07
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- వాటాకు)	1021.13	1021.13	1021.13	1021.13	1021.13	1021.13	1021.13	1021.13
గత సంవత్సరపు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు మరియు మిగులు (రివ్యాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)				-186.99				-297.39
వాటా ఒక్కింటికి రాబడులు (రూ.10/-చొప్పున)								
1. బేసిక్:	-0.02	-2.58	-0.41	-3.38	-0.01	-3.74	-0.40	-4.50
2. డైల్యూటెడ్:	-0.02	-2.58	-0.41	-3.38	-0.01	-3.74	-0.40	-4.50

గమనిక:

1. పై ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 08 ఆగష్టు, 2023న నిర్వహించబడిన వారి సంబంధిత సమావేశాల్లో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజితో దాఖలుచేసిన ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మెట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ నందు మరియు కంపెనీ వెబ్‌సైట్: www.sillymonks.com పై అందుబాటులో ఉంటాయి.

M/s. Silly Monks Entertainment Limited
సం/-
బేకులపల్లి సంజయ్ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00297272

ప్రదేశం: హైదరాబాద్
తేది: 09-08-2023

హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 59,950	▼ 110
22 క్యారెట్లు	- 54,950	▼ 100
కిలో వెండి	- 76,700	▼ 600

చికెన్ ధరలు హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 86
రిటైల్ (లైవ్)	రూ. 108
స్కిన్‌తో	రూ. 157
స్కిన్‌లెస్	రూ. 178

ఆత్మ నిర్భర్ భారత్ సాధ్యమేనా?

విదేశీ మారక ద్రవ్య ఆదాయానికి గండి

- అదుపు తప్పనున్న ద్రవ్యోల్బణం
- కంప్యూటర్ పరికరాల దిగుమతులపై ఆంక్షల ప్రభావం



న్యూఢిల్లీ : కంప్యూటర్ పరికరాల దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న ఆంక్షలు దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపబోతున్నాయి. విదేశీ మారక ద్రవ్య ఆదాయానికి భారీగా గండి పడడంతో పాటు సాఫ్ట్‌వేర్ సేవల ఎగుమతులు పడిపోతాయి. పోటీతత్వం బలహీనపడుతుంది. ఎలక్ట్రానిక్ పరికరాల తయారీ రంగంలో ద్రవ్యోల్బణం అదుపు తప్పుతుంది. మొత్తంగా మోడీ ప్రవచిస్తున్న ఆత్మ నిర్భర్ భారత్, మేక్ ఇన్ ఇండియా ప్రచారానికే పరిమితమవుతాయి. విమర్శలు వెల్లువెత్తడంతో ఆంక్షలపై ప్రభుత్వం తాత్కాలికంగా వెనక్కి తగ్గినప్పటికీ నవంబర్ 1వ తేదీ నుండి ఆ ప్రమాదం పొంచి ఉంది.

ఆంక్షలు...నిరసనలు...సమర్థింపులు

ఈ నెల మూడున ప్రభుత్వం దిగ్భ్రాంతికరమైన నిర్ణయం తీసుకుంది. అదేమిటంటే లాప్‌టాప్‌లు, టాబ్లెట్లు, పర్సనల్ కంప్యూటర్లు, సర్వర్లు వంటి పరికరాల దిగుమతులను 'ఆంక్షల' జాబితాలో చేర్చింది. అంటే లైసెన్స్ ఉంటేనే వాటి దిగుమతులను అనుమతిస్తారు. ఇందుకు కొన్ని చిన్న చిన్న మినహాయింపులు ఇచ్చినప్పటికీ అన్ని కంప్యూటర్ పరికరాలు తక్షణమే ప్రభుత్వ నియంత్రణలోకి వచ్చాయి. దీనిపై వివిధ వర్గాల నుండి నిరసన వ్యక్తం కావడంతో మంత్రులు, అధికారులు వివరణలు ఇవ్వడం మొదలు పెట్టారు. ప్రధాని నరేంద్ర మోడీ నినాదమైన 'ఆత్మ నిర్భర్ భారత్'కు అనుగుణంగా కంప్యూటర్ పరికరాల తయారీలో దేశం స్వయం సమృద్ధి సాధించడానికి ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని చెప్పుకొచ్చారు. పనిలో పనిగా భద్రతా పరమైన అంశాలను కూడా ముందుకు తెచ్చారు. అయితే ఈ సమర్థింపులు ఏవీ విమర్శల జడివానను ఆపలేకపోయాయి.

సాఫ్ట్‌వేర్ సేవల ఎగుమతులలో పురోగతి

దేశంలోని కంప్యూటర్ హార్డ్‌వేర్ తయారీ పరిశ్రమ చాలా చిన్నది. సెమీ కండక్టర్ చిప్‌లు, కంప్యూటర్ సాఫ్ట్‌వేర్, విడిభాగాల కోసం దిగుమతుల పైనే ఎక్కువగా ఆధారపడుతున్నాము. కంప్యూటర్ పరికరాలను ఉత్పత్తి చేసే సామర్థ్యం మనకు లేదు. అవసరమైన వాటిని దిగుమతి చేసుకొని, తయారీలో ఉపయోగించుకోవడానికే పరిమితమవుతున్నాము. ఈ విషయంలో కూడా దేశీయంగా పోటీ లేదు. అయితే ప్రపంచ దేశాలు ఉత్పత్తి చేస్తున్న కంప్యూటర్ పరికరాలను దిగుమతి చేసుకొని వాటిని ఉపయోగించడం ద్వారా ఐటీ సేవల ఎగుమతి పరిశ్రమను పెద్ద ఎత్తున నిర్మించుకోవడంలో మాత్రం గత పాతిక సంవత్సరాలుగా విజయం సాధిస్తున్నాము. ఐటీ సాఫ్ట్‌వేర్ సేవలను భారీగా ఎగుమతి చేస్తున్నాము. ఆర్‌బీఐ సమాచారం ప్రకారం 2021-22లో సాఫ్ట్‌వేర్ సేవల ఎగుమతుల ద్వారా మన దేశం 122 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని సంపాదించింది. కంప్యూటర్ పరికరాలు దిగుమతి చేసుకోవడం వల్ల అవుతున్న వ్యయంతో పోలిస్తే సాఫ్ట్‌వేర్ సేవల ఎగుమతులు 10 రెట్లు అధికంగా విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించి పెడుతున్నాయి. 2021- 22లో మన దేశం నుండి ఎగుమతి అయిన మొత్తం సేవల లో ఒక్క సాఫ్ట్‌వేర్ సేవలే 48% వరకూ ఉన్నాయి. వస్తువు లు, సేవల మొత్తం ఎగుమతులలో ఈ సేవల వాటా 18%.

ఏం జరుగుతుంది?

కంప్యూటర్ పరికరాల స్వేచ్ఛా దిగుమతు లపై ప్రతిపాదిత ఆంక్షల కారణంగా సాఫ్ట్‌వేర్ సేవల్లో మన పోటీతత్వం బల హీనపడుతుంది. ఫలితంగా ఆ సేవల ఎగు మతులపై ప్రతికూల ప్రభావం పడుతుంది. విదేశీ మారక ద్రవ్యాన్ని పెద్ద ఎత్తున ఆర్జించి పెడుతున్న సాఫ్ట్‌వేర్ సేవల ఎగుమతులకు తెలిసి తెలిసి ఎందుకు నష్టం కలిగిస్తున్నామనే విషయం ప్రభుత్వానికే తెలియాలి.

ఇప్పుడు అదుపులోనే ఉన్నా...

దేశీయ ఎలక్ట్రానిక్ పరికరాల తయారీ పరిశ్రమ తన ఉత్పత్తుల ధరలను పెంచలేకపోతోంది. ఆంక్షలు లేని సరళీకృత దిగుమతి విధానమే దీనికి కారణం. స్వేచ్ఛా దిగుమతుల కారణంగా ద్రవ్యోల్బణం అదుపులో ఉంటుంది. గత దశాబ్ద కాలంగా ఈ రంగంలో ద్రవ్యోల్బణం ఏటా 1.5%గానే ఉంటోంది.

అదే ఇతర ఉత్పత్తుల విషయానికి వస్తే ద్రవ్యోల్బణం మూడు శాతానికి పైగానే ఉంటోంది. ద్రవ్యోల్బణం అతి తక్కువగా ఉన్న రంగాలలో తోలు ఉత్పత్తుల తయారీ మొదటి స్థానంలో ఉండగా సాఫ్ట్‌వేర్ సేవలు రెండో స్థానంలో నిలిచాయి. ప్రభుత్వం నిర్బంధ లైసెన్సింగ్ నోటిఫికేషన్ విడుదల చేయగానే కంప్యూటర్ పరికరాలను తయారు చేసే కొందరు స్థానిక ఉత్పత్తిదారుల షేర్ల ధరలు పెరగడం ప్రారంభించాయి. బడా దిగుమతిదారుల షేర్ల ధరలూ పెరిగాయి.

మన దేశానికి దిగుమతి అవుతున్న కంప్యూటర్ పరికరాలలో 60% చైనాకు చెందినవే. కంప్యూటర్ హార్డ్‌వేర్ రంగంలో దేశీయ ఉత్పత్తిని పెంచేందుకు ప్రభుత్వం అనేక పథకాలు తీసుకొచ్చింది. అయితే ఇవి ఫలప్రదం కావడానికి చాలా కాలం పడుతుంది. అప్పటి వరకూ ఎలాంటి ఆంక్షలు లేకుండా స్వేచ్ఛగా దిగుమతి చేసుకునేందుకు అవకాశం ఇస్తేనే మంచిది.

ఆంక్షలు వాయిదా

ఈ నెల 4వ తేదీ రాత్రి బాగా పొద్దుపోయిన తర్వాత...అంటే ఆంక్షలు విధించిన మరునాడు...ప్రభుత్వం తన నిర్ణయం నుండి వెనక్కి తగ్గింది. దిగుమతి చేసుకునే పరికరాలకు విధిగా లైసెన్స్ ఉండాలన్న నిబంధన అమలును నవంబర్ 1వ తేదీకి వాయిదా వేసింది. ఏ విధమైన లైసెన్స్ లేకపోయినా అక్టోబర్ 31 వరకూ దిగుమతులను అనుమతిస్తామని ప్రకటించింది. ఏది ఏమైనా ఒకప్పటి లైసెన్స్ రాజ్‌ను 'డిజిటలీకరణ' పేరిట తిరిగి పట్టాల పైకి తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందనడంలో ఎలాంటి సందేహం లేదు. కంప్యూటర్ పరికరాల దిగుమతిలో లైసెన్స్ రాజ్‌ను ప్రవేశపెట్టడం వల్ల భారత్‌ను ఆత్మ నిర్భర దేశంగా మార్చాలన్న లక్ష్యం నెరవేరుతుందా? దేశ భద్రతా ప్రయోజనాలు పరిరక్షించబడతాయా?

నేడు అవిశ్వాసంపై ఓటింగ్..

(మొదటి పేజీ తరువాయి)

ఎలాగూ ప్రభుత్వమే గెలుస్తుందని అందరికీ తెలుసు. అయితే ప్రస్తుత లోక్‌సభ అధికారిక లెక్కల ప్రకారం ప్రభుత్వానికి మద్దతుగా 369, ప్రతిపక్షానికి మద్దతుగా 154, తటస్థంగా 16 మంది మద్దతు ఉంది.

మణిపూర్‌లో శాంతి నెలకొల్పుదాం :కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీర్మానం

మణిపూర్‌లో శాంతి స్థాపన కోసం లోక్‌సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీర్మానం ప్రవేశపెట్టారు. అయితే ప్రతిపక్షాలు ప్రధాని మోడీ సమక్షంలో తీర్మానం పెట్టాలని డిమాండ్ చేశాయి. వెంటనే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జోక్యం చేసుకొని ప్రధాని మోడీ గురువారం సభలో మాట్లాడతారని అన్నారు. అయితే అప్పుడే తీర్మానం పెట్టాలని ప్రతిపక్షాలు కోరాయి. కానీ స్పీకర్ ఓం బిర్లా తీర్మానం పెట్టడంపై సమ్మతించే వారు చేతులెత్తండని పేర్కొన్నారు. దీంతో అధికార సభ్యులంతా చేతులెత్తి తీర్మానానికి మద్దతు తెలిపారు. ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాల హోరెత్తించారు. ప్రధాని మోడీ సభకు రావాలని, సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దీంతో సభను స్పీకర్ ఓం బిర్లా మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగింది. రాహుల్ గాంధీ, ఎ.రేవంత్ రెడ్డి (కాంగ్రెస్), ఫరూక్ అబ్దుల్లా (నేషనల్ కాన్ఫరెన్స్), కనిమొళి (డీఎంకే), ఈటి మహ్మద్ బషీర్ (ఐయుఎంఎల్), మిథున్ రెడ్డి (వైసీపీ), నామా నాగేశ్వరరావు (బీఆర్ఎస్), కె.సుబ్బరాయన్ (సీపీఐ), రాజీవ్ రంజన్ సింగ్ (జేడీయూ), కకోలి ఘోష్ (టీఎంసీ), హర్‌సిమ్రత్ కౌర్ (ఎస్ఏడీ), కేంద్ర మంత్రులు అమిత్ షా, స్మృతి ఇరానీ, రామ్ క్రిపాల్ యాదవ్, హీనా గావిట్ (బీజేపీ), అనుప్రియ పటేల్ (అప్నాదళ్) తదితరులు మాట్లాడారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా 203 గంటల పాటు మాట్లాడారు.

'అవినీతికి ప్రతిరూపం ఇండియా కూటమి'

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిరూపం" అని ప్రతిపక్ష కూటమి పేరును ఉద్దేశించి ఆరోపించారు. మణిపూర్ విడిపోలేదన్నారు. మణిపూర్ దేశంలో అంతర్భాగమన్నారు. దేశంలో ఎంతో మందిని హత్య చేసిన చరిత్రగల కాంగ్రెస్ దేశాన్ని హత్య చేసినట్టు చెప్పడంలో అర్థం లేదన్నారు. దేశం పట్ల తమకు చిత్తశుద్ధి ఉందని, కాంగ్రెస్ పార్టీకి అటువంటి చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. మణిపూర్‌ను ఎవరూ విభజించలేరని, ముక్కలు చేయలేరని స్పష్టం చేశారు.

మణిపూర్ సీఎంను మార్చాల్సిన అవసరం లేదు

(మొదటి పేజీ తరువాయి)

లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని మార్చాల్సిన అవసరం లేదనిహింసను విస్మరించాలని మెయిటీ, కుకీ రెండు వర్గాలకు విజ్ఞప్తి చేశారు. 150 మందికి పైగా మరణించిన జాతి కలహాలు చర్చల ద్వారా మాత్రమే పరిష్కరించబడతాయని అన్నారు. మణిపూర్ సంఘటన "అవమానకరం". కాగా దానిపై రాజకీయాలు "మరింత సిగ్గుచేటు" అని అన్నారు.

అవిశ్వాసానికి ఆస్కారమే లేదు..

ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు ఒక్క సరైన అంశం కూడా లేదని ఇంతవరకూ జరిగిన చర్చతో రుజువైందన్నారు. ప్రధానిపై, కానీ ప్రభుత్వంపై కానీ అసలు అవిశ్వాసమన్నదే లేదని, లేనిదాన్ని ఉన్నట్టు చూపించే ఒక భ్రమను సృ ష్టించేందుకే అవిశ్వాస తీర్మానం తెచ్చారని విమర్శించారు. దేశ ప్రజలకు, పార్లమెంట్‌కు నరేంద్ర మోడీపై పరిపూర్ణ విశ్వాసం ఉందన్నారు.

మోడీ చారిత్రక నిర్ణయాలు..

మోడీ ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుందని, ఆనువంశిక పాలన, లంచాల సంస్కృతికి చరమగీతం పాడిందని అమిత్ షా అన్నారు. అధికారం కాపాడుకోవడం కోసం యూపీఏ పాకులాడితే, సిద్ధాంతాల పరిరక్షణ కోసం ఎన్డీఏ పోరాడుతోందని చెప్పారు. గతంలో రాజీవ్ గాంధీ కేంద్రం నుంచి రూ.1 పంపితే... పేదలకు రూ.15 పైసలే చేరుతున్నాయని అన్నారని, కానీ ఇవాళ కేంద్రం నుంచి ప్రతి పైసా పేదలకు వెళ్తోందని అన్నారు. తాము కాశ్మీర్ యువత గురించి మాట్లాడతామే కానీ, జమాతే, పాకిస్థాన్ గురించి మాట్లాడమని అన్నారు. ఒక దశలో అమిత్ షా ప్రసంగానికి ప్రతిపక్షాలు అడ్డుపడటంతో ఆయన ఘాటుగా స్పందించారు. "మీ పార్టీ మిమ్మల్ని ఎలాగూ మాట్లాడనీయదు, నా ప్రసంగాన్ని మీరెందుకు అడ్డుకుంటారు. కూర్చోండి" అన్నారు. దీంతో అధికార పార్టీ సభ్యుల బల్లలు చరుస్తూ నవ్వులు చిందించారు.

న్యూస్‌క్లిక్ ఎడిటర్-ఇన్-చీఫ్ ఫ్లాటు జప్తు

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. కాగా చైనా ప్రభుత్వానికి సన్నిహితంగా ఉన్న అమెరికా కోటీశ్వరుడు నెవిల్లే రాయ్ సింఘమ్ నుంచి న్యూస్‌క్లిక్‌కి నిధులు అందుతున్నాయని న్యూయార్క్ టైమ్స్‌లో ఈ వారం ఓ వార్త వచ్చింది. అయితే దీనిని న్యూస్‌క్లిక్ తోసిపుచ్చింది. ఈ ఆరోపణలు నిరాధారమని, వాటికి ఎలాంటి ప్రాతిపదిక లేదని తెలిపింది.

మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద రూ.4.52 కోట్ల విలువ కలిగిన ఆస్తిని ఈడీ జప్తు చేసింది. పోర్టల్‌ను నడుపుతున్న కంపెనీలో రూ.86 కోట్ల విదేశీ సొమ్ము చేరిందంటూ వచ్చిన ఆరోపణపై ఈడీ దర్యాప్తు జరుపుతోంది. వివిధ సంస్థలకు సేవలు అందించినందుకు తమ సంస్థలో ఈ సొమ్ము జమ అయిందని న్యూస్‌క్లిక్ పోర్టల్ తెలిపింది.

గడప, గడపకు యూత్ కాంగ్రెస్

- రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గడప, గడపకు యూత్ కాంగ్రెస్ కార్యక్రమాన్ని బుధవారం నుంచి సెప్టెంబర్ 30 వరకు నిర్వహించాలని రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి పిలుపునిచ్చారు. యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నెల రోజులపాటు ప్రతి మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ దిమ్మలను నిర్మించి జెండా ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు.

మణిపూర్‌లో భారతమాత హత్య

(మొదటి పేజీ తరువాయి)

హత్య చేశారు. మణిపూర్‌ప్రజలను హత్య చేయడంతో దేశాన్ని హత్య చేశారు. అందుకే మీ ప్రధాని మణిపూర్ వెళ్లడం లేదు. మీరు దేశ ప్రేమికులు కాదు. దేశ ద్రోహులు' అంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

మణిపూర్ రెండుగా విభజన

ఇటీవలి తన మణిపూర్ పర్యటన అంశాలను, అక్కడ తనకు ఎదురైన అనుభవాలను రాహుల్ సభ దృష్టికి తీసుకెళ్లారు. 'కొన్ని రోజుల క్రితం మణిపూర్ వెళ్లాను. అక్కడికి ప్రధాని మాత్రం వెళ్లలేదు. ప్రధాని దృష్టిలో మణిపూర్ లేదు. నేను 'మణిపూర్' అనే పదాన్ని వాడాను. కాని ఇకపై మణిపూర్ ఉండదు. దానిని రెండుగా విభజించారు. బీజేపీ ప్రభుత్వం దానిని రెండుగా విభజించి విచ్ఛిన్నం చేసింది' అని ధ్వజమెత్తారు. 'నేను మణిపూర్‌లోని సహాయ శిబిరాలకు వెళ్లాను. నేను అక్కడ ఉన్న మహిళలు, పిల్లలతో మాట్లాడాను. ఇది మన ప్రధాని ఇంతవరకు చేయలేదు. నేను అక్కడ ఒక మహిళను' అక్క, నీకు ఏమైంది?' అని అడిగా, దీనికి ఆమె 'నాకు ఒకే కొడుకు ఉన్నాడు. నా కండ్ల ముందే అతనిని కాల్చిచంపారు. రాత్రంతా, నేను అతని మృతదేహంతో కూర్చున్నాను. ఆ తరువాత భయంతో నేను నా ఇంటిని విడిచిపెట్టాను. నా బట్టలు, ఓ ఫొటో మాత్రమే నా దగ్గరే ఉన్నాయి' అని ఆమె తెలిపిందని వివరించారు. అక్కడ ఉన్న మరొక స్త్రీని 'మీకు ఏమైంది?' అని అడగగానే, ఆమెకు జరిగింది గుర్తుకు వచ్చి వణికిపోవడం మొదలుపెట్టి తరువాత మూర్ఛపోయింది'అని వివరించారు. మణిపూర్‌లో భారత్‌ను హత్య చేశారని, దేశం ప్రాణం తీశారని దుయ్యబట్టారు.

దేశం మొత్తం కిరోసిన్ జల్లుతున్నారు

'భారత సైన్యం ఒక్క రోజులో మణిపూర్‌లో శాంతిని పునరుద్ధరించగలదు. కానీ ప్రభుత్వం వారిని మోహరింపచేయటం లేదు. ఎందుకంటే ప్రభుత్వం మణిపూర్‌లో దేశాన్ని హత్య చేయాలనుకుంటుంది. ప్రధాని మోడీ ఇద్దరి మాటలు మాత్రమే వింటున్నారు. రావణాసురుడు కేవలం మేఘనాధుడు, కుంభకర్ణుడి మాటలే వింటారు. అదే మాదిరి మోడీ కేవలం అదానీ, అమిత్ షాల మాటలే వింటారు' అని పేర్కొన్నారు. 'మీరు దేశం మొత్తం కిరోసిన్ పోస్తున్నారు. మణిపూర్‌లో అలా చేసి నిప్పులు రేపారు. హర్యానాలో కూడా అదే చేస్తున్నారు' అని రాహుల్ ధ్వజమెత్తారు. రాహుల్ ప్రసంగం సాగినంత సేపు అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం, పరస్పర విమర్శల దాడి కొనసాగింది. ప్రతిపక్షాలు 'ఇండియా' అని నినాదాలు చేయగా, అధికార పక్ష సభ్యులు 'మోడీ..మోడీ' అంటు నినాదాలతో హోరెత్తించారు. సభలో గందరగోళం ఏర్పడింది.

స్పీకర్‌కు ధన్యవాదాలు

అవిశ్వాస తీర్మానంపై రాహుల్ ప్రసంగాన్ని ప్రారంభిస్తూ 'స్పీకర్ సార్, లోక్ సభలో నన్ను పునర్నియమించినందుకు ధన్యవాదాలు. గతంలో నేను మాట్లాడినపుడు, నేను అదానీ మీద, మీ సీనియర్ నేతల మీద ఎక్కువ దృష్టి పెట్టాను. అందువల్ల నేను బహుశా మిమ్మల్ని బాధించి ఉంటాను. ఈరోజు నేను అదానీ గురించి మాట్లాడను" అని చెప్పారు.

'క్షమాపణ చెప్పాలి' కిరణ్ రిజిజు, కేంద్ర మంత్రి

భారత దేశ ఆత్మను ప్రభుత్వం హత్య చేసిందని, మణిపూర్‌లో భారత మాత హత్యకు గురైందని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయనే ఈశాన్య రాష్ట్రాలను అవమానిస్తున్నారని మండిపడ్డారు.

వివాదంలో రాహుల్ గాంధీ

రాహుల్ గాంధీ మరో వివాదంలో చిక్కుకున్నారు. లోక్ సభ నుంచి వెళ్లిపోతూ ఆయన మహిళా ఎంపీల వైపు చూస్తూ ఫ్లయింగ్ కిస్ ఇచ్చారని కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ఆరోపించారు. మహిళలంటే ఇష్టపడనివారు మాత్రమే ఇటువంటి పనులు చేయగలరని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు మహిళా మంత్రులు, ఎంపిలు ఆయనపై లోక్‌సభ స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ ఆరోపణలలో ఎంత వాస్తవముందో అధికారులు సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. దీనిపై స్పందించిన కాంగ్రెస్, రాహుల్ గాంధీ తాను సభ నుంచి వెళ్తున్నట్టు అందరి చెప్పడానికి సైగు చేశారని, అంతేతప్ప ఆయన ఏఒక్కరిని ఉద్దేశించి ఫ్లయింగ్ కిస్ ఇవ్వలేదని తెలిపింది. అయితే రాహుల్ ఫ్లయింగ్ కిస్ ఇచ్చినట్టు తాను చూడలేదని బీజేపీ మహిళ ఎంపీ హేమమాలిని తెలిపారు.

కేసీఆర్‌ను కలిసిన వనమా

సుప్రీంకోర్టు స్టే నేపథ్యంలో

- నేడు కొత్తగూడెంలో భారీ ర్యాలీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో


(ఫైల్)

కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు బుధవారం ప్రగతిభవన్ లో సీఎం కేసీఆర్‌ను కలిశారు. గత నెల 25న ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇచ్చారని పేర్కొంటూ వనమాను హైకోర్టు అనర్హుడిగా ప్రకటిస్తూ తీర్పు నిచ్చింది. జలగం వెంకట్రావును ఎమ్మెల్యేగా పరిగణిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై స్టే కోరుతూ తొలుత హైకోర్టును వనమా ఆశ్రయించగా గత నెల 27న నిరాకరించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం హైకోర్టు తీర్పుపై ఈనెల 7న స్టే విధించింది. 15రోజుల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. అప్పటివరకు హైకోర్టు తీర్పు అమలు కుదరదని క్లారిటీ ఇచ్చింది. విచారణను 4 వారాలకు వాయిదా వేసింది. ఈ తరుణంలోనే సీఎంను వనమా కలువడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఇప్పటికే కొత్తగూడెం టికెట్ మరొకరికి క్లారిటీ ఇచ్చారని పార్టీ వర్గాలు పేర్కొంటున్న సమయంలోనే కేసీఆర్‌ను కలువడం హాట్ టాపిక్‌గా మారింది. గురువారం వనమా నేతృత్వంలో కొత్తగూడెంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నారు. హైకోర్టు తీర్పు తర్వాత పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉన్న వనమా సుప్రీంకోర్టు తీర్పుతో కేడర్‌లో జోష్ నింపేందుకు ర్యాలీ నిర్వహిస్తున్నారు. కేసీఆర్‌ను కలిసిన సమయంలో వనమాతో పాటు సోదరుడు రామకష్ణ కూడా ఉన్నారు.

రాజ్యసభలో నాలుగు బిల్లులు ఆమోదం

రాజ్యసభలో ప్రతిపక్షాల వాకౌట్

- టీఎంసీ ఎంపీ డెరిక్ ఓబ్రెయిన్‌పై సస్పెన్షన్ ఎత్తివేత

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



1942 క్విట్ ఇండియా ఉద్యమాన్ని (క్విట్ ఇండియా దివస్) స్మరించుకుంటూ ప్రతిపక్ష ఇండియా కూటమి నేతలు బుధవారం పార్లమెంట్ ఆవరణంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అలాగే పార్లమెంట్ ఉభయ సభల్లో స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పిస్తూ ఎంపీలు మౌనం పాటించారు. రాజ్యసభ ప్రారంభం కాగానే మణిపూర్‌పై చర్చకు ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. దీనికి వ్యతిరేకంగా అధికార పక్ష ఎంపీలు నినాదాలు ఇచ్చారు. దీంతో చైర్మెన్ జగదీప్ ధన్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు వైపుల సభ్యులు తమ తమ స్థానాల్లో కూర్చోవాలని సూచించారు. కానీ నినాదాలు హోరెత్తించారు. దీంతో జగదీప్ ధన్కర్ మాట్లాడుతూ తనకు దు:ఖంగా ఉందని అన్నారు. వెంటనే 17 నిమిషాల్లోనే సభను మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభ మైన సభలో రాజ్యాంగ (ఎస్సీ) ఆర్డర్ సవరణ బిల్లును చర్చకు పెట్టారు. అయితే ప్రతిపక్ష ఎంపీలు నినాదాలు హోరెత్తించారు. ప్రతిపక్ష నేతకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో సభను మధ్యాహ్నం 245 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ ప్రధాని సభకి రావాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌పై వివరణాత్మక చర్చ జరగాలని తాము కోరుకుంటున్నామని అన్నారు. డీఎంకే ఎంపీ తిరుచ్చి శివ మాట్లాడుతూ రూల్ 267 కింద చర్చ జరగాలని, ప్రధాన మంత్రి సభకు రావాలని కోరుతున్నామని, ప్రభుత్వం కేవలం హోం మంత్రి ఉంటారని చెబుతుందని, మీరే దీనికి ఒక మార్గం వెతకాలని కోరారు.. వెంటనే ఖర్గే మాట్లాడుతూ తమ డిమాండ్‌కు ప్రభుత్వం అంగీకరించటం లేదని, కనుక తాము నిరసనగా వాకౌట్ చేస్తున్నామని తెలిపారు. అనంతరం డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, రాజ్యాంగ (ఎస్సీ) ఆర్డర్ సవరణ బిల్లు, అనుసంధన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ బిల్లు, ఫార్మసీ (సవరణ) బిల్లు, తీర ఆక్వాకల్చర్ అథారిటీ (సవరణ) బిల్లులు మూజువాణి ఓటుతో ఆమోదించు కున్నారు. టీఎంసీ ఎంపీ డెరిక్ ఓబ్రెయిన్‌పై సస్పెన్షన్ ఎత్తి వేశారు.

మణిపూర్‌లో శాంతి స్థాపన కోసం లోక్‌సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీర్మానం ప్రవేశపెట్టారు. అయితే ప్రతిపక్షాల ప్రధాని మోడీ సమక్షంలో తీర్మానం పెట్టాలని డిమాండ్ చేశాయి. వెంటనే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జోక్యం చేసుకొని ప్రధాని మోడీ నేడు (గురువారం) సభలో మాట్లాడతారని అన్నారు. అప్పుడే తీర్మానం పెట్టాలని ప్రతిపక్షాలు కోరాయి. అయితే స్పీకర్ ఓం బిర్లా తీర్మానం పెట్టడంపై సమ్మతించే వారు చేతులెత్తండని పేర్కొన్నారు. దీంతో అధికార సభ్యులంతా చేతులెత్తి తీర్మానానికి మద్దతు తెలిపారు. లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాల హోరెత్తించారు. ప్రధాని మోడీ సభకు రావాలని, సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దీంతో సభను స్పీకర్ ఓం బిర్లా మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభ మైన సభలో అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగింది. రాహుల్ గాంధీ, ఎ.రేవంత్ రెడ్డి (కాంగ్రెస్), ఫరూక్ అబ్దుల్లా (నేషనల్ కాన్ఫరెన్స్), కనిమొళి (డీఎంకే), ఈటి మహ్మద్ బషీర్ (ఐయుఎంఎల్), మిథున్ రెడ్డి (వైసీపీ), నామా నాగేశ్వరరావు (బీఆర్ఎస్), కె.సుబ్బ రాయన్ (సీపీఐ), రాజీవ్ రంజన్ సింగ్ (జేడీయూ), కకోలి ఘోష్ (టీఎంసీ), హర్‌సిమ్రత్ కౌర్ (ఎస్ఏడీ), కేంద్ర మంత్రులు అమిత్ షా, స్మృతి ఇరానీ, రామ్ క్రిపాల్ యాదవ్, హీనా గావిట్ (బీజేపీ), అనుప్రియ పటేల్ (అప్నాదళ్) తదితరులు మాట్లాడారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా 2.03 గంటల పాటు మాట్లాడారు.

నుహ్, గురుగ్రామ్‌ల్లో నేడు సీపీఐ(ఎం) బృందం పర్యటన

న్యూఢిల్లీ : మతపరమైన హింసాకాండ చెలరేగిన నుహ్, గురుగ్రామ్‌ల్లో గురువారం సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం పర్యటించనుంది. బాధితులకు సానుభూతి, సంఘీభావం ప్రకటించనుంది. సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు నిలోత్పల్ బసు నేతృత్వంలోని ఈ బృందంలో పార్లమెంట్ సభ్యులు జాన్ బ్రిట్టాస్, ఎఎ రహీమ్, వి.శివదాసన్ సభ్యులుగా ఉన్నారు.

బీజేపీకి అనుమతి, ఆప్‌కు నో

నుహ్‌లో బుధవారం బీజేపీ ప్రతినిధుల బృందం పర్యటించింది. అక్కడి అధికారులను కలుసుకుంది. అక్కడి ప్రస్తుత పరిస్థితి గురించి అడిగి తెలుసుకుంది. బీజేపీ బృందానికి ఆ పార్టీ హర్యానా రాష్ట్ర అధ్యక్షులు ఓం ప్రకాశ్ ధన్‌కర్ అధ్యక్షత వహించారు. కాగా, నుహ్‌లో పర్యటనకు బీజేపీ బృందానికి అనుమతించిన జిల్లా అధికారులు ఆప్ బృందాన్ని మాత్రం అడ్డుకున్నారు. నుహ్‌లో పర్యటనకు వెళుతున్న ఏడుగురు సభ్యులు ఉన్న ఆప్ బృందాన్ని రోజ్‌కా మో పోలీస్‌స్టేషన్ పరిధిలోని రెవసన్ గ్రామం వద్ద పోలీసులు, అధికారులు అడ్డుకున్నారు. వెనక్కి పంపారు. బీజేపీ బృందాన్ని అనుమతించి తమను అడ్డుకోవడంపై ఆప్ నాయకులు మండిపడ్డారు. కాగా, మంగళవారం 10 మంది సభ్యులు ఉన్న కాంగ్రెస్ బృందాన్ని కూడా నుహ్‌లో పర్యటించకుండా పోలీసులు అడ్డుకున్నారు. అంతకు ముందు ఆదివారం నలుగురు సభ్యులు ఉన్న సీపీఐ బృందాన్ని కూడా అధికారులు నిరోధించారు.

గృహలక్ష్మి దరఖాస్తు గడువు పొడిగించాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసేందుకు గడువు పొడిగించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ జావేద్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దరఖాస్తు చేసేందుకు మూడు రోజులే సమయం ఇవ్వడంతో అన్ని మండల కార్యాలయాల్లో కులం, ఇతర సర్టిఫికెట్లను తీసుకోవడానికి సమయం సరిపోవడం లేదని తెలిపారు. దీంతో అర్హులైన ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైన్ షాపులు, బార్ షాపుల టెండర్ల దాఖలుకు మాత్రం 15 రోజులపాటు సమయమిచ్చిన ప్రభుత్వం, గృహలక్ష్మి పథకానికి మూడు రోజులే ఇవ్వడం సరైంది కాదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఈనెల 30 వరకు గృహలక్ష్మి పథకం దరఖాస్తులను స్వీకరించాలని కోరారు.

మౌలిక వసతుల కల్పనపై నివేదిక ఇవ్వండి

- హైకోర్టు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు తీసుకున్న చర్యలు చెప్పాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. విచారణను వచ్చే నెల 3కి వాయిదా వేసింది. జూనియర్ కాలేజీలో మరుగుదొడ్ల సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్టు, గడువిస్తే వివరాలు అందజేస్తామని ప్రభుత్వం చెప్పడంతో అందుకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ టి.వినోద్ కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ అంగీకరించింది. సరూర్‌నగర్ జూనియర్ కాలేజీలో 700 మంది విద్యార్థినులకు ఒకే మరుగుదొడ్డి ఉండటంలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారనే వార్తల క్లిప్పింగ్‌లతో ఒక న్యాయ విద్యార్థి రాసిన లేఖను హైకోర్టు పిల్‌గా స్వీకరించి విచారిస్తున్నది.

లింగవివక్ష లేకుండా కారుణ్య నియామకాలు చేయాలి

- హైకోర్టులో మృతుడి వివాహిత సోదరి రిట్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కారుణ్య నియామకమంటే ఒక కుటుంబలోని వాళ్లే కాదనీ, ఆ కుటుంబంలోని సభ్యురాలికి వివాహం అయిన తర్వాత కూడా ఆ నియామక నిబంధనలు వర్తింపజేయాలని కోరుతూ హైకోర్టులో రిట్ దాఖలైంది. ఈ మేరకు జార్కండ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సింగరేణి కాలరీస్ అమలు చేసేలా ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషనర్ ఎం.దీప రిట్ వేశారు. తండ్రి సింగరేణిలో చేస్తూ మృతి చెందాడు. దీంతో ఆతని కొడుకు నరేష్‌కు కారుణ్య నియామకం జరిగింది. కొద్ది రోజులకే నరేష్ చనిపోయాడు. దీంతో అతని సోదరి అయిన తన కుమార్తె దీపకు ఉద్యోగం ఇవ్వాలని రోషిణి అప్లికేషన్‌ను సింగరేణి మేనేజిమెంట్ తిరస్కరించింది. దీంతో దీప వేసిన రిట్‌ను హైకోర్టు విచారించింది. జార్కండ్ హైకోర్టు తీర్పు కాపీతో తిరిగి సింగరేణికి దరఖాస్తు చేసుకుకోవాలని సూచించింది. 2 నెలల్లోగా ఆ అప్లికేషన్‌ను పరిష్కరించాలని సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించింది.

బాధితురాలికి అండగా రాష్ట్ర మహిళా కమిషన్

- నిందితుడిని కఠినంగా శిక్షించాలి :రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీనగర్‌లో మద్యం మత్తులో ఓ యువకుడు మగంలా ప్రవర్తించిన ఘటనలో రాష్ట్ర మహిళా కమిషన్ అండగా నిలుస్తుందని చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. బాధ్యుడిపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలను ఆమె ఆదేశించారు. చైర్‌పర్సన్ ఆదేశాల మేరకు కమిషన్ సభ్యురాలు కొమ్ము ఉమాదేవి, కమిషన్ ఇన్వెస్టిగేషన్ అధికారి శారద బాధితురాలి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా సునీతా లక్ష్మారెడ్డి బాధితురాలితో ఫోన్‌లో మాట్లాడి మనోధైర్యం కల్పించారు. బాధితురాలికి అవసరమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సఖి ప్రతినిధులను ఆదేశించారు. జరిగిన ఘటన చాలా బాధాకరమని, రాష్ట్ర మహిళా కమిషన్, రాష్ట్ర ప్రభుత్వం అండ గా ఉంటాయని భరోసా ఇచ్చారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకునేలా చూస్తామని ధైర్యం కల్పించారు. సమగ్ర విచారణ జరిపి రాష్ట్ర మహిళా కమిషన్‌కు నివేదిక సమర్పించాలని లక్ష్మారెడ్డి పోలీస్ శాఖను ఆదేశించారు.

గిరిజనుల హక్కులను కాలరాస్తున్న కేంద్రం

- మంత్రి సత్యవతి రాథోడ్
- గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



నవతెలంగాణ - బంజారాహిల్స్

దేశంలో ఆదివాసుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తున్నదని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. అయితే, దేశంలో ఎక్కడాలేని విధంగా ఆదివాసీల ప్రగతి తెలంగాణలో అద్భుతంగా ఉందని తెలిపారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఆదివాసీ భవనంలో బుధవారం ఆదివాసీ దినోత్సవాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి ప్రారంభించారు. గురుకులాల్లో విద్యాభ్యాసం చేసిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, రూ.50వేలు, ఎంబీబీఎస్‌లో అర్హత సాధించిన వారికి రూ.50 వేలు, డెంటల్‌లో, ఆయుష్‌లో అర్హత సాధించిన వారికి రూ.40 వేల చెక్కులను, పురస్కారాలను అందజేశారు. వివిధ సామాజిక తరగతుల్లో సేవ చేసిన వారిని సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆదివాసీ, గిరిజనులందరికీ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం జరిగిన ఆదివాసీ గిరిజన తెగల అభివృద్ధి గతంలో జరగలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ.. గిరిజన ఆదివాసీ తెగల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక నిధులను కార్పొరేషన్ ద్వారా విడుదల చేస్తూ వారి అభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు. మళ్లీ తమ ప్రభుత్వమే ఏర్పాటువుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అసహనంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీని బ్లాక్ మెయిల్ చేయడం రేవంత్‌కు అలవాటన్నారు. రేవంత్ రెడ్డియే కాంగ్రెస్‌కు భారీ కడతారని ఆరోపించారు. "తెలంగాణ వాదిని వచ్చే ఏదే చెప్పుకుంటున్నారని.. ఆయన తెలంగాణ కోసం చేసిన గొప్ప పని ఏమిటో చెప్పగలరా అని ప్రశ్నించారు. 2018కన్నా భారీగానే పరిస్థితి 2023లో కాంగ్రెస్‌కు రాబోతుందన్నారు. గద్దర్ శాసనసభలో సభ్యుడు కాకున్నా సంతాపం తెలిపి తమ చిత్తశుద్ధిని నిరూపించుకొని కౌన్సిల్‌లో కూడా సంతాపం తెలిపామన్నారు. గద్దర్ ఇంటని మరిచి అన్నారు. గద్దర్ కాంగ్రెస్ పార్టీ అయితే.. కేఏ పాల్ పార్టీలోకి ఎందుకు వెళ్లారని ఆమె ప్రశ్నించారు. కొత్త పార్టీ కోసం ఎన్నికల కమిషన్ దగ్గర ఎందుకు రిజిస్టర్ చేసుకున్నారని అన్నారు. ఓట్ల కోసం గద్దర్ మరణాన్ని కాంగ్రెస్ రాజకీయం చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, రెడ్యానాయక్, శంకర్ నాయక్, గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జెడ్ చోంగ్తు(ఐఏఎస్), గురుకులాల సెక్రటరీ డాక్టర్ ఈ నవీన్ నికోలస్, టీసీఆర్, టీటీ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ రామచంద్ర నాయక్, హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్ మనీ కవితారెడ్డి పాల్గొన్నారు. గిరిజనులు, ఆదివాసీలు భారీ సంఖ్యలో పాల్గొని వారి కళలను ప్రదర్శించారు.

టెట్‌కు 1.45 లక్షల దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టెట్-2023కు 1,45,622 దరఖాస్తులొచ్చాయి. ఇందులో పేపర్ -1 కు 46,896, పేపర్ -2కు 6,900, రెండింటికీ 91,826 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. బుధవారం నాటికి 1,56,889 మంది పరీక్ష ఫీజును చెల్లించారు.

బాల పురస్కార్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారం-2024 కోసం కేంద్ర ప్రభుత్వం దరఖాస్తుల్ని కోరుతూ ప్రకటన జారీ చేసింది. శౌర్యం, క్రీడలు, సామాజిక సేవ, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణం, కళలు, సంస్కృతి, ఆవిష్కరణల్లో జాతీయస్థాయి గుర్తింపు పొంది ఉండాలి. భారతీయ పౌరులై, 18 ఏండ్ల లోపు చిన్నారులు దరఖాస్తులు చేసుకోవచ్చు. ఇతర వ్యక్తులు కూడా అర్హులైన పిల్లల్ని అవార్డులకు నామినేట్ చేయొచ్చు. దరఖాస్తుల్ని ఆన్‌లైన్‌లో awards.gov.in వెబ్‌సైట్ నుంచి పొందవచ్చు. ఈనెల 31వ తేదీ లోపు పూర్తిచేసిన దరఖాస్తుల్ని సమర్పించాలి. ఇతర వివరాలకు పై పోర్టల్‌లో చూడవచ్చు.

ఏఐఎస్ఎఫ్ సచివాలయ ముట్టడికి యత్నం

- విద్యాశాఖ ఆదేశాలను వెనక్కితీసుకోవాలి
- నాయకులపై చేయిచేసుకున్న డీసీపీ వెంకటేశ్వర్లరావు
- వెంటనే సస్పెండ్ చేయాలని నేతల డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్,హిమాయత్‌నగర్

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సచివాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించింది. బుధవారం హైదరాబాద్‌లోని లిబర్టీ చౌరస్తా నుంచి బయలుదేరి సచివాలయం ముందు ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు నిరసన చేపట్టారు. అప్పటికే పెద్దఎత్తున పోలీసులు మోహరించారు. విద్యార్థులు, నాయకులు సచివాలయం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ సమయంలో కొద్దిసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులను దొరికిన వారిని దొరికినట్టుగానే పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. కొందరు నాయకులపై డీసీపీ వెంకటేశ్వరరావు చేయిచేసుకున్నారు. పోలీసులు భౌతికదాడికి పాల్పడ్డారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ పోలీసులు వ్యవహరించిన తీరును ఖండించారు. డీసీపీ వెంకటేశ్వరరావును వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో కేజీ టు పీజీ ఉచిత విద్యను అమలుపరుస్తామంటూ చెప్పిన ప్రభుత్వం ఆ హామీని నీరుగార్చిందని విమర్శించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని చెప్పారు. పాఠశాలలు, హాస్టళ్లలో కనీస మౌలిక వసతులలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్లు ఇటిక్యాల రామకృష్ణ, రెహమాన్, గ్యార క్రాంతి, రఘురాం, నాగజ్యోతి, రాజు, బరిగెల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల దాడికి ఎస్ఎఫ్ఐ ఖండన

ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన సచివాలయ ముట్టడి కార్యక్రమం సందర్భంగా పోలీసులు భౌతిక దాడికి పాల్పడటాన్ని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలోకి విద్యార్థి సంఘాలు, మీడియాకు అనుమతి లేదంటూ విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేన అనధికారికంగా ఇచ్చిన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి నాగరాజు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులపై డీసీపీ ఉద్దేశ పూరితంగా భౌతిక దాడి చేయడం దుర్మార్గపు చర్య అని విమర్శించారు. ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాడుతున్న వారిపై దాడులు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అక్రమంగా అరెస్ట్ చేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మానవ హక్కుల హరించేలా వ్యవహరించిన డీసీపీ వెంకటేశ్వర్లుపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

పోలీసుల గూండాగిరి మానుకోవాలి : పీడీఎస్‌యూ

విద్యార్థి సంఘాల నేతలపై పోలీసుల గూండాగిరిని మానుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి మహేష్, ఎస్‌వి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులపై దాడి చేసిన డీసీపీ వెంకటేశ్వర్లును వెంటనే డిస్మిస్ చేయాలని కోరారు.

ప్రజాస్వామిక చర్యలకు పీడీఎస్‌యూ ఖండన

ఏఐఎస్ఎఫ్ నాయకులపై పోలీసులు భౌతికదాడికి పాల్పడడం, అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెద్దింటి రామకృష్ణ, నామాల ఆజాద్ ఖండించారు.

రిలయన్స్‌కు 1.67 లక్షల ఉద్యోగులు గుడ్‌బై..

- జియోకు 41వేల మంది రాజీనామా
- ఏడాదిలోనే కంపెనీని వీడారు



న్యూఢిల్లీ : కార్పొరేట్ కంపెనీల్లో సాధారణంగా పని ఒత్తిడికి తోడు కష్టానికి తగ్గ వేతనాలు ఇవ్వనలే ఆరోపణలు ఉన్నాయి. అధిక పనికి తోడు చేసిన కష్టానికి ఫలితం దక్కకపోవడంతో సిబ్బంది నిరాశ చెందుతుంటారు. కొత్త అవకాశాలను వెతుక్కునే వారూ ఉంటారు. ఈ నేపథ్యంలోనే రిలయన్స్ ఇండస్ట్రీస్ గ్రూప్‌లోని వేలాది మంది ఉద్యోగులు ఆ సంస్థకు గుడ్‌బై చెప్పారేమో. గడిచిన ఆర్థిక సంవత్సరం (2022-23)లో ఏకంగా రిలయన్స్‌ను 1.67 లక్షల మంది ఉద్యోగులు వీడారు. ఇదిలో రిలయన్స్ జియో, రిలయన్స్ రిటైల్ విభాగాలకు చెందిన వారు మెజారిటీగా ఉన్నారు. 2022-23లో రిలయన్స్ టెలికాం విభాగమైన జియోకు 41,818 మంది ఉద్యోగులు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఇక రిలయన్స్ రిటైల్ విభాగంలో 1,19,229 మంది మానేశారు. ఒక్క ఏడాదిలోనే మొత్తంగా రిలయన్స్ గ్రూప్‌లో 1,67,391 మంది ఉద్యోగులు ఇంటి బాట పట్టారు. రిలయన్స్ వార్షిక నివేదికలో ఈ గణాంకాలు వెల్లడయ్యాయని బుధవారం పలు రిపోర్ట్‌లు వచ్చాయి.

రిలయన్స్‌లో ఉద్యోగాలు వీడే వారి శాతం (అట్రిషన్ రేట్) అంతకుముందు ఏడాదితో పోల్చితే 64.8 శాతం పెరగడం గమనార్హం. రాజీనామా చేసిన వారిలో ఎక్కువ మంది జూనియర్ స్థాయి నుంచి మధ్యస్థాయి మేనేజ్‌మెంట్ ఉద్యోగులే ఉన్నారని సమాచారం. ఇటీవల కాలంలో రిలయన్స్ కంపెనీ వరుసగా ఇతర రిటైల్ స్టోర్స్‌ను కొనుగోలు చేస్తోంది. అయితే ఉద్యోగుల సర్దుబాటు, కొత్త అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఉద్యోగులు సంస్థను వదిలి వెళ్లారని అంచనా. అయితే ఖర్చుల తగ్గించేందుకు రిలయన్స్ కొంత మంది ఉద్యోగులను స్వతహాగా తప్పుకోమని ఆదేశించిందని సమాచారం. అదే సమయంలో కొత్తగా 2,62,558 మంది ఫ్రెషర్‌సను వివిధ విభాగాల్లో నియమించుకుంది. జియో మార్ట్‌లో పాదుపు చర్యల్లో భాగంగా ఈ ఏడాది మే నెలలో 1,000 మంది పైగా సిబ్బందికి ఉద్వాసన పలికిందని సమాచారం. ఆగస్ట్ 28న రిలయన్స్ 46వ వార్షిక సర్వసభ్య సమావేశం జరగనుంది. ఇందులో కంపెనీ చైర్మన్ ముఖేష్ అంబానీ రిలయన్స్ లక్ష్యాలు, ప్రణాళికలను వెల్లడించే అవకాశం ఉంది. ఉద్యోగుల వేతన పెంపు, మరింత భద్రతకు సంబంధించిన నిర్ణయాలు ఏమైనా ఉంటాయేమో వేచి చూడాలి.

త్వరలో డాక్టర్లతో సమావేశం

- తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రతినిధులతో రిజ్వీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమస్యల పరిష్కారం కోసం త్వరలో డాక్టర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు వైద్యారోగ్యశాఖ కార్యదర్శి ఎస్.ఎ.ఎం.రిజ్వీ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో రిజ్వీని కలిసిన తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రిజ్వీ మాట్లాడుతూ గవర్నమెంట్ డాక్టర్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి త్వరలో వాటి పరిష్కారం కోసం ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు ప్రతినిధులు డాక్టర్ లాలూ ప్రసాద్ రాథోడ్, డాక్టర్ వల్లం ప్రవీణ్, డాక్టర్ బొంగు రమేశ్ తదితరులు రాష్ట్ర వైద్యవిద్య సంచాలకులు, రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు, వైద్య విధాన పరిషత్ తదితర విభాగాల వారీగా డాక్టర్ల ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కటిగా రిజ్వీకి వివరించారు.

ప్రమాదకరంగా రోడ్డు..



నవతెలంగాణ - సంతోష్ నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ దుర్గా భవాని నగర్‌లోని శ్రీనివాస్ డాక్టర్ చిన్నపిల్లల ఆసుపత్రి భాష్యం హైస్కూల్ పరిధిలోని రహదారి అధ్వానంగా మారింది. ఆరు నెలల కిందట కరెంటు పైపుల కోసం గుంత తవ్వారు. అది పూడ్చకపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని వాహనదారులు, స్థానికులు వాపోతున్నారు. అయినా సంబంధిత అధికారులు మాత్రం రోడ్డుకు మరమ్మతులు చేపట్టడంలేదు. దీంతో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి త్వరగా రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ఓటరు నమోదును పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-సంతోష్ నగర్

అర్హులైన యువతీ యువకులు తప్పని సరిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి అన్నారు. డివిజన్‌లోని ప్రెస్ కాలనీలో బుధవారం ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కేంద్రాన్ని కార్పొరేటర్ పరిశీలించి..మాట్లాడారు. ఓటు హక్కుతోనే మంచి వ్యక్తులను ఎన్నుకునే అవకాశం ఉంటుంద న్నారు. రాజ్యాంగం మనకు ప్రసాదించిన ఓటు హక్కు అనే వజ్రాయుధాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ నెల 18 వరకు ఓటు నమోదు కార్యక్రమం కొనసాగుతుందన్నారు.

పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి

సీఐటీయూ డిమాండ్



నవతెలంగాణ-ఎల్బీనగర్/ వనస్థలిపురం

జీహెచ్‌ఎంసీ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య, సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కీసర్ నర్సిరెడ్డి, సీఐటీయూ సరూర్ నగర్ సర్కిల్ కన్వీనర్ మల్లెపాక వీరయ్యలు బుధవారం ఎల్బీనగర్‌లోని జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చి పదేండ్లు అవుతున్నా జీహెచ్‌ఎంసీ కార్మికుల బతుకులలో ఎలాంటి మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సీఎం కేసీఆర్ ఈ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కరోనా సమయంలో, ఎండాకాలంలో, వరదలు వచ్చినప్పుడు పారిశుద్ధ్య కార్మికులు పనిచేశారని వివరించారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయి ఆకాశాన్ని అంటుతున్నాయని చెప్పారు. కార్మికుల శ్రమను గుర్తించి..వెంటనే వారికి పర్మినెంట్ చేయాలని మంత్రి కేటీఆర్‌ను కోరారు. కనీస వేతనం రూ. 24000, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బి. కాశయ్య, యాదమ్మ, కృష్ణ, సుక్క రాములు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పేదింటి
అమ్మాయి పెండ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూత



నవతెలంగాణ-నాగోల్

నిరుపేద కుటుంబానికి చెందిన వధువు వివాహానికి ఉప్పల ఫౌండేషన్ సహాయ సహకారాలను అందించి చేయూతనిచ్చింది. జనగామ జిల్లా వనపర్తి గ్రామానికి చెందిన మౌనిక వివాహం కోసం సాయం కోరుతూ బుధవారం హైదరాబాద్ నాగోల్ లోని రాష్ట్ర పర్యటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస గుప్త క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిశారు. స్పందించిన ఉప్పల శ్రీనివాస గుప్త వారి ఆర్థిక పరిస్థితులను తెలుసుకొని వెంటనే ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళసూత్రం, మెట్టెలు, చీర, గాజులను పెళ్లికూతురు మౌనిక, ఆమె తల్లీదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస గుప్త మాట్లాడుతూ సాయం కోసం తమ దగ్గరికి వచ్చిన వారికి తోచింది అందించడమే మాకు సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్యాము, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సల్వాచారి, శశికాంత్, పద్మాకర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు 'ఆర్య వైశ్య కార్పొరేషన్ సాధన కమిటీ' సదస్సు

నవతెలంగాణ - చైతన్యపురి

తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ సాధన కమిటీ సదస్సును గురువారం కర్మన్‌ఘాట్‌లోని శ్రీ లక్ష్మీ కన్వెన్షన్ హాల్లో నిర్వహించనున్నట్లు గడ్డి అన్నారం ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు చింతల బాలరాజు గుప్తా తెలిపారు. చైతన్య పురిలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం ప్రభుత్వం వెంటనే వైశ్య కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ సాధన కమిటీ జేఏసీ చైర్మన్ గౌరీ శెట్టి మునిందర్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించే సదస్సును విజయవంతం చేయాలని బాలరాజు గుప్తా కోరారు. అన్ని కులాలకు కార్పొరేషన్లను ఏర్పాటు చేసినట్లే ఆర్య వైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి.. రూ.1000 కోట్ల బడ్జెట్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు. వైశ్యుల ఏకీకృతమే మన ధ్యేయం, ఆర్య వైశ్య కార్పొరేషన్ సాధన కోసం ఏకమవుదాం అని పిలుపునిచ్చారు.

'కేంద్రం నిధులను పక్కదారి పట్టిస్తున్న రాష్ట్ర సర్కార్'



నవతెలంగాణ - హయత్‌నగర్

హైదరాబాద్ నగరానికి కేంద్రం నిధులు ఇస్తే.. తెలంగాణ రాష్ట్రం వాటిని పక్కదారి పట్టిస్తోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జి తరుణ్ చుగ్ ఆరోపించారు. బుధవారం రంగారెడ్డి జిల్లాలోని ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని మన్సూరాబాద్ లో ఉన్న బీజేపీ కార్యాలయంలో క్విట్ ఇండియా ఉద్యమం లో భాగంగా మాజీ సైనికులకు అర్బన్ బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో కేసీఆర్ అవినీతి పాలన కొనసాగుతుందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఆయుస్మాన్ భారత్, దేశ వ్యాప్తంగా 4 కోట్ల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం అందిస్తే..రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్, ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే యండల లక్ష్మి నారాయణ, కళ్లెం రవీందర్ రెడ్డి, వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, వై శ్రీధర్, కొత్త రవీందర్ గౌడ్, ఉపేందర్ రెడ్డి, గోవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'గిరిజన హక్కుల కోసం పోరాటం చేద్దాం'



నవతెలంగాణ - సంతోష్‌నగర్

గిరిజన హక్కుల కోసం పోరాటం చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ధర్మనాయక్ పిలుపునిచ్చారు. ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం హైదరాబాద్ లోని పార్వతీ నగర్ లంబాడి బస్తీలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి. రామ్ కుమార్ నాయక్, ఎం.బాలునాయక్‌లతో కలిసి ఆయన గిరిజన సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో గిరిజన హక్కులను కాలరాసే విధంగా అటవీ సంరక్షణ 2023 చట్టాన్ని తీసుకొచ్చి గిరిజనులను అడివి నుండి దూరం చేసేందుకు కుట్ర చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో గిరిజన తెగల మధ్య గొడవలు సృష్టించే కార్యక్రమం బీజేపీ ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. మణిపూర్‌లో గిరిజన, గిరిజనేతురుల మధ్య గొడవ సృష్టించి..అక్కడ ఉన్నటువంటి అటవీ సంపదను ప్రయివేటు వాళ్లకు అప్పజెప్పే కుట్ర చేస్తుందని ఆరోపించారు. వేల మంది గిరిజనుల ప్రాణాలు గాల్లో కలుస్తుంటే ప్రధాన మంత్రి నోరు మెదపడం లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ నేటికీ నెరవేర్చలేదన్నారు. గిరిజన గ్రామాలకు ఐదవ, ఆరోవ షెడ్యూల్లోని నిబంధనలను గాలికి వదిలేశారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచ గిరిజన హక్కుల దినం రోజైనా వారి నుండి దరఖాస్తులు తీసుకొని సమస్యలను పరిష్కరించే దిశగా తేడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు భీమ్లా నాయక్, చత్రు నాయక్, శ్రీను నాయక్, విద్య నాయక్, శీను నాయక్, రవి నాయక్, చాందీ భాయి, సాలి, జమిని, చిట్టి, రాష్ట్ర మీడియా ఇంచార్జి జర్నలిస్ట్ రామావత్ తారా సింగ్, అభిమానులు, యువకులు, సభ్యులు పాల్గొన్నారు.

తాగునీటి పైప్ లైన్ ప్రారంభోత్సవాన్ని నిలిపేసిన ఎమ్మెల్యే..



నవతెలంగాణ - వనస్థలిపురం

బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో బుధవారం తాగునీటి పైప్‌లైన్ ప్రారంభోత్సవాలు చేశారు. అందులో భాగంగా శ్రీ శ్రీనివాస కాలనీలో పైప్ లైన్ ప్రారంభోత్సవానికి వచ్చిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి...అక్కడ ఉన్న ఫ్లెక్సీలో తమ అనుచరుల ఫొటోలు లేవని ప్రారంభోత్సవాన్ని నిలిపివేసి, మరో కాలనీలో పైపు లైన్ ప్రారంభోత్సవానికి వెళ్లి పోయారని ఆరోపణలు వస్తున్నారు.. ఈ సందర్భంగా బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మాట్లాడుతూ తాగునీటి పైప్ లైన్ ప్రారంభోత్సవాలపై నాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదన్నారు. ప్రోటోకాల్ ప్రకారం స్థానిక కార్పొరేటర్ అయిన నాకు ఈ కార్యక్రమా లపై సమాచారం ఎందుకు ఇవ్వలేదని జలమండలి అధికా రులను, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని అడిగి నందుకు..ఎమ్మెల్యే తన అనుచరుల ఫొటోలు లేవనే వం కతో ఇక్కడ పైప్ లైన్ ప్రారంభించలేదని ఆరోపించారు. కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ప్రోటోకాల్ ప్రకారం నాకు సమాచారం ఇచ్చి నందుకు ఎమ్మెల్యే ఈ ప్రారం భోత్సవాన్ని నిలిపి వేశారన్నారు. ప్రోటోకాల్ లో భాగ ంగా ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి పేరును శిలాఫలకాలపై ఎందు కు పెట్టలేదని, ఆ శిలా ఫలకంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీల పేర్ల ను ఎందుకు వేశారని ప్రశ్నించారు. అనంతరం శంకు స్థాపన బోర్డు వద్ద కాలనీ వాసులతో కలిసి రంగారెడ్డి అర్బ న్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, కార్పొరేటర్ లచ్చిరెడ్డి బైఠాయించారు. ఈ విషయమై బీఎన్ రెడ్డి నగర్ డివిజన్‌కు సంబంధించిన వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడానికి వెళ్తే.. జీఎం వినోద్ కుమార్ ఇదిగో వస్తున్న.. అదిగో వస్తున్నానని.. 2,3 గంటలు వరకు వెయిట్ చేయించి రాలేదని తెలిసింది. దీంతో సంబంధిత కార్పొరేటర్ లచ్చి రెడ్డి, చంపాపేట్ కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డి, మన్సూ రాబాద్ కార్పొరేటర్ నరసింహారెడ్డి, హయత్ నగర్ కార్పొ రేటర్ నవజీవన్ రెడ్డి, వనస్థలిపురం కార్పొరేటర్ వెంకటే శ్వర రెడ్డి, కొత్త పేట్ కార్పొరేటర్ పవన్ కుమార్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వానపల్లి శ్రీనివాస్ రెడ్డిలు అంద రూ కలిసి వాటర్ వర్క్స్ జీఎం కుర్చీకి ప్రోటో కాల్ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ శ్రీ శ్రీనివాస అధ్య క్షుడు చిత్రాంజన్, అధ్యక్షురాలు సరస్వతి, నందకిషోర్, అధ్యక్షులు పాండురంగారెడ్డి, రవికుమార్, సంజీవరెడ్డి, యాదయ్య, ఆజాద్, అశోక్, సైదులు, నాయకులు రాఘు రామ్ నేత, నరసింహారెడ్డి, శంకరయ్య గౌడ్, విష్ణువర్ధన్ రావు, సందీప్ రెడ్డి, శరత్ కుమార్, శ్రీధర్ రావు, కామేష్, పవన్ రెడ్డి, సురేష్, దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు చేపడతాం

కార్పొరేటర్ సుజాతా నాయక్



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని కాలనీల రోడ్లకు మరమ్మతులు చేపడుతామని కార్పొరేటర్ సుజాతా నాయక్ అన్నారు. హస్తినాపురం డివిజన్‌లో బుధవారం మీర్‌పేట్ కార్పొరేషన్ మున్సిపల్ కమిషనర్ వాణితో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దాతునగర్, సాయి గణేష్ నగర్ కాలనీల మీదుగా వర్షపు నీటి కాల్వల నిర్మాణాలు చేపట్టడం వలన కాలనీ రహదారులు అస్తవ్యస్తంగా అయ్యాయని అన్నారు. దీంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. వెంటనే ఆ రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో మీర్‌పేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, మీర్‌పేట్ కార్పొరేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, జీహెచ్‌ఎంసీ అసిస్టెంట్ ఇంజనీర్ హేము నాయక్, బీఆర్ఎస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, విద్యాధర బట్టు, శివకుమార్, మేకల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రాచకొండ అకౌంట్ ఆఫీసర్‌కు గోల్డ్ మెడల్



నవతెలంగాణ - సిటీ బ్యూరో

ఇండియన్ పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్-2023 పోటీల్లో రాచకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ప్రదీప్ కుమార్‌కు గోల్డ్ మెడల్ లభించింది. రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహాన్ బుధవారం ఆయన కార్యాలయంలో ప్రదీప్ కుమార్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6న గన్ ఫౌండ్రీ, హైదరాబాద్ నందు నిర్వహించిన 83 కిలోల కేటగిరీలో మొత్తం 400 కిలోలు (160 కిలోల డెడ్ లిఫ్ట్, 80 కిలోల బెంచ్ ప్రెస్ 160 కిలోల స్క్వాట్) బరువును ఎత్తి మొదటి స్థానంతో పాటు గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. ఆగస్టులో జార్ఖండ్ రాష్ట్రంలో నిర్వహించే అఖిల భారత పవర్ లిఫ్టింగ్ పోటీలకు ప్రదీప్ కుమార్ ఎంపికైనట్లు తెలిపారు.

'కార్యకర్తల కుటుంబాలకు జనసేన అండ'



నవతెలంగాణ-నాగోల్

జనసేన పార్టీ కార్యకర్తలు ప్రాణాలు కోల్పోతే..వారి కుటుంబ సభ్యులకు జనసేన అండగా నిలుస్తుందని ఆ పార్టీ రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్ అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని నాగోల్ డివిజన్‌కు చెందిన మిరియాల వెంకటేశ్వరరావు జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యుడుగా ఉంటూ ఇటీవల మృతి చెందాడు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు బుధవారం రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధారం రాజలింగం, ఎల్బీనగర్ ఇంచార్జి పొన్నూరు సాయి శిరీషలు నాగోల్‌లోని వెంకటేశ్వరరావు నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంగా రూ.ఐదు లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర, నియోజకవర్గ, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇటీవల సరూర్ నగర్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన కె. శ్రీనివాస్‌ను బుధవారం గడ్డి అన్నారం డివిజన్ టీడీపీ అధ్యక్షులు ఎం. సునీల్ బాబు, గడ్డి అన్నారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కందికంటి ప్రేమ్ నాథ్ గౌడ్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత శాలువా కప్పి, శుభాకాంక్షలు తెలియాజేశారు.

నవతెలంగాణ - చైతన్యపురి

డ్రంకెన్ డ్రైవ్‌లో 10 కేసులు నమోదు



నవతెలంగాణ- సంతోష్‌నగర్

చంపాపేట్ డివిజన్ చౌరస్తా, యాదిరెడ్డి గార్డెన్ వద్ద సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసులు మంగళవారం రాత్రి డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. ట్రాఫిక్ సీఐ నరసింహా నాయక్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించగా.. సుమారు 10 కేసులను నమోదు చేసినట్టు ట్రాఫిక్ ఎస్ఐ వెంకటప్ప తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 9 మంది ద్విచక్ర వాహనదారులు, 1 కారు డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. ఎన్ని అవగాహన కార్యక్రమాలను నిర్వహించినా వాహనదారుల్లో మార్పు రావడం లేదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలు పరిష్కరిస్తా

కార్పొరేటర్ శ్వేత మధుకర్ రెడ్డి



నవతెలంగాణ- సంతోష్ నగర్

కాలనీలో నెలకొన్న సమస్యలు తన దృష్టికి వచ్చిన వెంటనే వాటిని పరిష్కరిస్తున్నట్లు ఐఎస్ సదన్ కార్పొరేటర్ శ్వేత మధుకర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని ఇంద్రప్రస్థ కాలనీలో వాటర్ పైపులైన్ నిర్మాణ పనులను బుధవారం కార్పొరేటర్ ప్రారం భించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పైప్ లైన్ వేయడం వలన నీటి సమస్యతో పాటు లో ప్రెషర్ సమస్య ఉండదన్నారు. కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులలో కాలనీవాసులు భాగస్వాములు అయితే..నాణ్యతతో పనులు జరుగుతాయన్నారు. కార్పొరేటర్ వెంట వాటర్ వర్క్స్ డిప్యూటీ మేనేజర్ మీనాజ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి చిరునామా జల్‌పల్లి మున్సిపాలిటీ

● మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

అభివృద్ధికి చిరునామా జల్‌పల్లి మున్సిపాలిటీ అని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం రూ.3కోట్ల 20లక్షల నిధులతో అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్‌లోని 2,3,4,5 వార్డులలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. జల్‌పల్లి బిస్మిల్లా కాలనీ 5వ వార్డులో రూ.80 లక్షలతో సీసీ రోడ్డు, 4వ వార్డులో రూ.80లక్షల నిధులతో సీసీ రోడ్లు, 2వ వార్డులో రూ.80 లక్షల నిధులతో అంబేద్కర్ కాలనీ, అబు బకర్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం, 3వ వార్డులో రూ.80 లక్షల నిధులతో వీబీపీ కాలనీ, రాయల్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసినట్లు మంత్రి తెలిపారు. వర్షకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు రాకుండా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అబ్దుల్లా సాది, వైస్ చైర్మన్ యూసుఫ్ పటేల్, కమిషనర్ వసంత, డీఈఈ వెంకన్న, ఏఈ అయేషా, కౌన్సిలర్లు జాఫర్ ఖాం, అహ్మద్ కసాది, జింకల రాధిక శ్రవణ్, యాహియా, శంషోద్దీన్, లక్ష్మినారాయణ, శంకర్, పమీద అఫ్జల్, కోఆప్షన్ సభ్యులు నూరెడ్డి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎక్బాల్ ఖలీఫా, వై.జనార్దన్, వివిధ శాఖల అధికారులు, కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

118 జీవో ద్వారా ప్రజలకు ఉపశమనం

● ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-వనస్థలిపురం

118 జీవో ద్వారా ఎంతో మంది ప్రజలకు ఉపశమనం కలిగిందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఎస్.రెడ్డి.నగర్ డివిజన్‌లోని పలు కాలనీలలో దాదాపుగా రూ.3,96,80,000పైగా నిధులతో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకు బుధవారం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దాదాపు రూ.2 కోట్లతో కృష్ణా వాటర్ పైప్ లైన్లు, రూ. 1కోటీ 96లక్షలా 80 వేలతో సీ.సీ.రోడ్లు, కమ్యూనిటీ హాలు, పార్క్ కాంపౌండ్ వాల్, చైన్ లింక్ ఫెన్సింగ్ తదితర అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. బృందావన్ మిడోస్ కాలనీలో కృష్ణా వాటర్ పైపు లైన్ శంకుస్థాపన, జక్కిడి నగర్ కాలనీలో కృష్ణా వాటర్ పైపు లైన్ శంకుస్థాపన, శ్రీ గాయత్రి నగర్ కాలనీలో కృష్ణా వాటర్ పైప్ లైన్, గాయత్రి నగర్ ఫేస్ 4 కాలనీలో కృష్ణా వాటర్ పైపు లైన్, మారుతీనగర్ కాలనీలో సీ.సీ రోడ్లు, ఆఫీసర్స్ కాలనీలో రూ.13.60లక్షలతో నూతన పార్క్ కాంపౌండ్ వాల్ ప్రారంభోత్సవం, కృష్ణా వాటర్ పైప్ లైన్ శంకుస్థాపన, రూ.57.50 లక్షలతో సాహెబ్ నగర్ క్రాంతి యువజన సంఘ భవన నిర్మాణం, రూ.54 లక్షలతో స్నేహమయి నగర్ నందు సీసీ రోడ్లు, రూ.28.70 లక్షలతో ఎస్కేడి నగర్ కమ్యూనిటీ హాలు గ్రౌండ్ చుట్టు చైన్ లింకు ఫెన్సింగ్, వాకింగ్ ట్రాక్ నిర్మాణం, రూ.17 లక్షలతో ఎస్కేడి నగర్ కమ్యూనిటీ హాల్ వెనక రోడ్డులో నూతన సీసీ రోడ్డు, రూ.26 లక్షలతో శ్రీరాం నగర్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసినట్లు వివరించారు.

నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. మిగిలిన పనులను దశల వారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. శివారు ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ తాగునీటి సౌకర్యం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ లచ్చిరెడ్డి, బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, కుంట్లూరు వెంకటేష్ గౌడ్, నర్సింగ్ రావు, అనిల్ చౌదరి, సామ బుచ్చిరెడ్డి, కొంగర మహేష్, సుమన్ గౌడ్, రమేష్ నాయుడు, కాజా శ్రీనివాస్, రాఘవేందర్ రావు, సతీష్ చౌదరి, క్రాంతి యువజన సంఘం సభ్యులు, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ అవార్డ్స్ నామినేషన్స్‌పై అవగాహనా సదస్సు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్-2023 నామినేషన్స్‌పై గ్యాన్ కాలేజ్ బహదూర‌పూరా మండలంలో డిప్యూటీ ఈవో సయ్యద్ ముఖరం ఆధ్వర్యంలో బుధవారం అవగాహనా సదస్సు జరిగింది. జిల్లా డీఎస్‌వో సి. ధర్మేందర్ రావ్, లెర్నింగ్ లింక్స్ కో-ఆర్డినేటర్ ఫార్హాన బేగంతో పాటు బహదూర్ పురా మండలంలోని అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాల నుంచి 110పైగా ప్రధానోపాధ్యాయులు, సైన్స్ టీచర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్‌వో ధర్మేందర్ రావ్ మాట్లాడుతూ ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్ లక్ష్యాలతో పాటు విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకత వెలికి తీసి నూతన ఆవిష్కరణల వైపు ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలోనే కేంద్ర శాస్త్ర సాంకేతిక విభాగం, ఎన్ఐఎఫ్ సంయుక్తంగా ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్ ప్రతిష్ఠాత్మకం నిర్వహిస్తున్నదని, ఇన్‌స్పైర్ అవార్డ్స్ నామినేషన్ ప్రక్రియ పీపీటీ ద్వారా చూపి ంచారు. సయ్యద్ ముఖరం మాట్లాడుతూ బహదూర్‌పురాలో అన్ని ఉన్నత పాఠశాలల నుంచి 5 బెస్ట్ ఆవిష్కరణలు ఇన్‌స్పైర్ పోర్టల్‌లో 31ఆగస్టు లోపు సమర్పించాలని ఆదేశించారు.

గృహలక్ష్మి
దరఖాస్తుల సమయం పొడిగించాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ సొంత ఇల్లు కట్టించాలని లక్ష్యంతో తీసుకువచ్చిన గృహలక్ష్మి పథకానికి మరికొన్ని రోజులు గడువు పొడిగించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు జావిద్ కోరారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. లబ్దిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరణకు కేవలం మూడు రోజులు మాత్రమే ఇవ్వడంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల ఆఫీసుల్లో కుల, ఆదాయ సర్టిఫికెట్ల తీసుకోవడానికి సమయం సరిపోవడం లేదన్నారు. దాంతో అర్హులైన వారందరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా వైన్స్, బార్ షాపుల టెండర్లకు మాత్రం 15 రోజులు గడువిచ్చిన ప్రభుత్వం.. గృహలక్ష్మి పథకానికి తక్కువ సమయం ఇవ్వడం సరి కాదన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈనెల 30వ తేదీ వరకు వరకు గృహలక్ష్మి పథకం దరఖాస్తులు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు రాష్ట్రంలోని అన్ని మండలాలలో తాసిల్దార్లతో పాటు సిబ్బంది పెద్దఎత్తున బదిలీలు కావడంతో ఇప్పటివరకు చాలా మండలాలలో తహసిల్ అధికారులు అందుబాటులో లేరని ఆయన వివరించారు.

సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్‌ను కలిసిన టీజీవోస్ నాయకులు

సర్వే శాఖలో బదిలీలు, రీ-ఆర్గనైజేషన్‌పై దృష్టి సారించాలని వినతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

రెవెన్యూశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్‌ను బుధవారం రాష్ట్ర టీజీవోస్ (సర్వే అండ్ లాండ్ రికార్డ్స్) యూనియన్ అధ్యక్షులు ఎస్.నరహరిరావు, జనరల్ సెక్రెటరీ ఎం.రాంచందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల రాష్ట్రంలో వీఆర్ఏ పోస్టుల క్రమబద్ధీకరణ ప్రక్రియలో భాగంగా 420 మంది వీఆర్ఏలను కింది స్థాయి ఉద్యోగులుగా, చైన్‌మన్‌లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయటం పట్ల కతజ్ఞతలు తెలుపుతూ పుష్పగుచ్చం అందించి, శాలువాతో సన్మానించారు. సర్వే శాఖలో దీర్ఘ కాలికంగా ఉన్న సిబ్బంది బదిలీల విషయం, డిపార్ట్మెంట్ రీ-ఆర్గనైజేషన్ వంటి విషయాలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలత వ్యక్తం చేసినట్టు యూనియన్ నాయకులు వెల్లడించారు. సర్వే శిక్షణ అకాడమీకి 14 మంది కింది స్థాయి ఉద్యోగులను చైన్‌మెన్‌లను కూడా త్వరలోనే మంజూరు చేస్తానని హామీనిచ్చినట్టు తెలిపారు. కమిషనర్‌ను కలిసిన వారిలో యూనియన్ కోశాధికారి వి.శ్రీరామ్, సభ్యులు కేశవులు, మన్నంకొండ, తదితరులు ఉన్నారు.

'బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే'



నవతెలంగాణ -ఎల్బీనగర్

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి తరుణ్ ఛుగ్ రంగారెడ్డి అన్నారు. అర్బన్ జిల్లా పర్యటనలో భాగంగా ఆయన ఎల్బీనగర్, దిలుసుఖ్‌నగర్‌లోని హెూటల్ బృందావన్ గ్రైడ్‌లో బుధవారం రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి హాజరై మాట్లాడారు. తెలంగాణలో ప్రజలు సీఎం కేసీఆర్ పాలన పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ 2014, 2018లో బీఆర్ఎస్ పార్టీకి 'బీ' టీం లాగా వ్యవహరించిందని ఆరోపించారు. అందుకే కాంగ్రెస్ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లోకి మారారని గుర్తు చేశారు. రాష్ట్రంలో అవినీతి, కుటుంబ పాలన నుంచి ప్రజలకు విముక్తి కల్పించాలంటే కేవలం బీజేపీతో సాధ్యం అని అన్నారు. ఎంఐఎం చేతిలో కార్ స్టీరింగ్ ఉంది..అందుకే రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్, కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-ఘట్కేసర్
హరితహారంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కౌన్సిలర్ చందుపట్ల వెంకటరెడ్డి అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఘట్కేసర్ పురపాలక సంఘం పరిధి 1వ వార్డు సింగరేణి కాలనీలో ఇంటింటికీ మొక్కల పంపిణీ చేశారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ వాసులు రాజన్న, శ్యామ్ సుందర్, సాగర్, బ్రహ్మచారి, టి.రాజ్ కుమార్, తిరుపతి రెడ్డి, నాగ సాయి, ప్రేమ్ చంద్ , మురళీకృష్ణ శంభుప్రసాద్ , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అవుషాపూర్ గ్రామ పంచాయతీకి ఉత్తమ అవార్డు

నవతెలంగాణ-ఘట్కేసర్
ఘట్కేసర్ మండల్ అవుషాపూర్ గ్రామపంచాయతీకి ఉత్తమ అవార్డు వచ్చినట్లు సర్పంచ్ కావేరి మచ్చేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం 40 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శుల శిక్షణ కార్యక్రమంలో ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డును అందుకున్నారు. అనంతరం మాట్లాడుతూ గ్రామంలో పాలకవర్గం, మహిళా సంఘాలు, పారిశుధ్య కార్మికులు, సహకారంతో రెండుసార్లు ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నికైనందుకు సంతోషంగా ఉందన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు శిక్షణకు అవుశాపూర్‌ను ఎంచుకున్నందుకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో అరుణ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి సునీత గ్రామస్థులు సంఖ్యలో పాల్గన్నారు.

బొంతు శ్రీదేవిని కలిసిన 'మారుతీకాలనీ' సభ్యులు



నవతెలంగాణ-కాప్రా
ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి డివిజన్ పరిధిలోని మారుతీకాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ చర్లపల్లిలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటైన మారుతీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వారికి సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ ధీరావత్ శ్రీనివాస్ నాయక్, జనరల్ సెక్రెటరీ కడింగుల నవీన్ బాబు(నాయీ) ట్రెజరర్ గుగులోత్ నరసింహ నాయక్, మేడ్చల్ జిల్లా లంబాడి ఐక్యవేదిక అధ్యక్షులు హనుమాన్ నాయక్ , అబ్బావతి వంశరాజ్ రమేష్, కిషన్‌నాయక్, రెడ్డినాయక్, చందు నాయక్, అరుణ, మల్లేష్ నాయక్, విఠల్‌నాయక్, దశరథ్ నాయక్, శ్రీనివాస్ నాయక్, అచ్చయ్య నాయక్, నరసింహ నాయక్ కాలనీ సభ్యులు ఉన్నారు.

కేంద్ర రైల్వేశాఖ మంత్రి కలిసిన ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్



నవతెలంగాణ-కాప్రా
కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను ఉప్పల్ బీజేపీ మాజీ శాసనసభ్యులు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ బుధవారం పార్లమెంట్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా చర్లపల్లి రైల్వే టెర్మినల్ పనులు వేగంగా జరుగుతున్నాయని రాబోయే రెండు మాసాల్లో పనులు పూర్తి అవుతాయని మంత్రి తెలియజేశారు. చర్లపల్లి టెర్మినల్ రాష్ట్రంలోనే అతి పెద్దదని, దీని ప్రారంభానికి ప్రధాని నరేంద్ర మోడీ వస్తారని రైల్వే మంత్రి హామీ ఇచ్చినట్లు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ తెలియజేశారు. సికింద్రాబాద్ బెంగళూరు వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను పుట్టపర్తిలో ఆపాలని భక్తులు కోరుతు న్నారని రైల్వే మంత్రికి తెలియజేసినట్లు తెలిపారు.



కాప్రా పరిధిలోని వివిధ డివిజన్స్ నాయకులు బుధవారం బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డిని ఆయన కార్యాలయంలో కలిశారు. వారి కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. **నవతెలంగాణ-కాప్రా**

రజకుల స్థలం కబ్జాకు రంగం సిద్ధం!

- పాత పట్టాలతో దందా చేస్తున్న కార్పొరేటర్ భర్త?
- పేదల సొమ్ము లూటీ చేయాడాని పక్కాప్లాన్‌తో ముందుకు
- చర్యలు తీసుకుంటారా.. అధికార పార్టీ నేతలని ఉరుకుంటారా?



నవతెలంగాణ-బోడుప్పల్
తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక కుల సంఘాలకు ఆత్మగౌరవ భవనాలు కట్టించేందుకు బీఆర్ఎస్ సర్కారు సిద్ధమైంది. అందులో భాగంగా రజకుల ఆత్మగౌరవ భవనం నిర్మాణం కోసం మేడిపల్లి మండల రెవెన్యూ పరిధిలోని 103 సర్వే నెంబరు లో 3 ఎకరాల భూమిని కేటాయించింది. అయితే అది జీర్ణించుకోలేని కొందరు స్వార్థపరులు ఎలాగైనా లూటీ చేయాలనే సంకల్పంతో అక్కడ రజక ఆత్మ గౌరవ భవనం నిర్మాణం చేయకుండా అడ్డుకోవడానికి శతవిధాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో మేడిపల్లి ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధి భర్త కీలక పాత్రదారి అని తెలుస్తోంది.

స్థలం కబ్జాకు రంగం సిద్ధమైంది ఇలా?

మేడిపల్లి మండల రెవెన్యూ పరిధిలోని 103 సర్వే నెంబరు లో ఉన్న ప్రభుత్వ స్థలంలో ఇప్పటికే చాలా భూమిని కబ్జాదారులు నకిలీ పట్టాలు సృష్టించి విక్రయాలు చేపట్టారు. మిగిలిన స్థలంలో 3 ఎకరాల భూమిని 2018లో రజక ఆత్మగౌరవ భవనం నిర్మాణానికి ప్రభుత్వం జీవో విడుదల చేసింది. అయితే కొందరు అధికార పార్టీ నేతలకు ఇది రుచించలేదు. రజక ఆత్మగౌరవ భవనం స్థలాన్ని ఎలాగైనా ఇక్కడ నుంచి పంపించాలనే అక్కసుతో కొంత మంది అమాయకులైన పేదలను ఉసిగొల్పి ఇక్కడ తమకు ఇంటి స్థలం పట్టాలు ఉన్నాయని గొడవలు చేసేందుకు ప్రణాళికలు రచించారు. దీని వెనుక మేడిపల్లి ప్రాంతానికి చెందిన ఓ ప్రజాప్రతినిధి భర్త చాలా కీలకంగా ఉంటూ మీకందరికీ ఇంటి స్థలాలు ఇప్పిస్తానని పేదల నుండి మూడు లక్షల రూపాయల చొప్పున వసూళ్ల చేసినట్లు సమాచారం.

అసలు అవుటర్ రింగ్ రోడ్డు పరిధిలో పట్టా సర్టిఫికేట్లు చెల్లుబాటు కావని 2007లోనే అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇచ్చింది. మరీ సదరు జీవో వచ్చి 16 సంవత్సరాలు అవుతుంటే పాత పట్టాలు ఏల చెల్లుబాటు అవుతాయో సదరు అధికార పార్టీ ప్రజాప్రతినిధి భర్తే సమాధానం చెప్పాలి.

అధికారుల ఆలస్యమే కబ్జాదారులకు కలిసి వస్తుందా?

నాలుగేండ్ల క్రితం రజక ఆత్మగౌరవ భవనం ఏర్పాటు కోసం కేటాయించిన స్థలాన్ని కాపాడడానికి ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకోకుండా అధికారులు అలసత్వం చేశారని అనుమానాలు వ్యక్తం అవుతున్నా యి. స్థలం కేటాయించి ఏండ్లు గడుస్తున్నా రక్షణ గోడ ఏర్పాటు చేయ్యలేదు. బోనాల పండుగలకు రాద్ధాంతం చేయాలని ఈ స్థలంలో ఆలయం నిర్మాణం చేయాలనే ప్రయత్నాలు చేసినట్టుగా సమాచారం. దీనిపై రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

నిధులు మంజూరు చేసి నిర్మాణం చేయాలి



రజకుల ఆత్మగౌరవ భవనం నిర్మాణం కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ఇప్పటి వరకు శంకుస్థాపన చేయకుండా ఉండడంతోనే స్థలం కబ్జాకు గురువుతుంది. నిధులు మంజూరు చేసి ప్రహరి గోడ నిర్మాణం చేసినట్లైతే ఏలాంటి సమస్య వచ్చేది కాదు. రజకులకు స్థలం కేటాయించడం ఇష్టం లేని కబ్జాదారులు పాత పట్టాల పేరుతో స్థలాన్ని ఖాళీ చేయించాలని చూస్తున్నారు. ఇప్పటికైనా అలాంటి ప్రయత్నాలు విరమించుకోవాలి. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా రజకులందరూ చలో చాకిరేవు నిర్వహించైనా స్థలాన్ని కాపాడుకుంటాం. రెవెన్యూ అధికారులు తక్షణమే కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

పైళ్ల అశయ్య, రజకవృత్తిదారుల సంఘం
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

క్విట్ ఇండియా ఉద్యమం దేశ చరిత్రలో మైలురాయి



నవతెలంగాణ-కాప్రా
క్విట్ ఇండియా ఉద్యమం దేశ చరిత్రలో ఒక మైలు రాయి అని ప్రజాతంత్ర ఉద్యమనేత, ప్రపంచ శాంతి సంఘం రాష్ట్ర నాయకులు పీఎస్ఎన్ మూర్తి అన్నారు. బుధవారం ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా ఈసీఐఎల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ జెండాలతో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ ..భారత స్వాతంత్ర ఉద్యమంలో క్విట్ ఇండియా మూమెంట్ ఒక మైలురాయి వంటిదని చెప్పారు. 1942 ఆగస్టు 8వ తేదీన మహాత్మాగాంధీ పిలుపుతో ఆగస్టు 9 నుంచి రెండేండ్ల పోరాటాలు నిర్వహించి లక్షలాది మంది భారతీయులను బ్రిటిష పాలకులు జైళ్లలో పెట్టారని గుర్తు చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చాక గణతంత్ర దేశంగా ఉండాలని రాజ్యాంగం రాసుకున్నామని తెలిపారు. నాటి రాజ్యాంగాన్ని నేటి పాలకులు మార్చాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామ్రాజ్యవాదులు జపాన్‌లోని హిరోషిమా, నాగసాకిపై అణుబాంబు వేసి లక్షలాదిమంది ప్రజలను హతమార్చారని గుర్తు చేశారు. సామ్రాజ్యవాదం, మతోన్మాదం ప్రజలకు మేలు చేయలేవని చెప్పారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు అరుణ్ మాట్లాడుతూ..సౌరభౌమత్వాన్ని కాపాడుకోవడం కోసం ఎస్ఎఫ్ఐ కృషి చేస్తుందన్నారు. అనంతరం ప్రముఖ సంఘ సేవకులు ఎస్ఏ రహీం రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞను చేయించారు. కార్యక్రమంలో కేసీఆర్ దాసు, ప్రసాద్ బాబు, దుర్గాచారి, కోమటి రవి, జి శివరామకృష్ణ, వెంకటేశ్వరరావు, శారద, శ్రీనివాస్, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

ఘట్కేసర్ మున్సిపాల్టీలో సీడీఎంఏ కమిషనర్ పర్యటన



నవతెలంగాణ-ఘట్కేసర్
ఘట్కేసర్ మున్సిపాల్టీలో రాష్ట్ర సీడీఎంఏ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన పమేలా సత్పతి బుధవారం మున్సిపాల్టీలో ఆకస్మికంగా పర్యటించి పలు నర్సరీలు సందర్శించారు. ఆమెకు ఘట్కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, వైస్ చైర్మెన్ పలుగుల మాధవరెడ్డి, కమిషనర్ ఎండీ సాబేర్‌అలీ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ కలెక్టర్ పమేలా సత్పతికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మొక్కలు సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీడీఎంఏ కమిషనర్ కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ గోపాల్‌రెడ్డి, మున్సిపల్ మేనేజర్ అంజిరెడ్డి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రాజేష్ ,వర్క్ ఇన్‌స్పెక్టర్ సన్నీ , మారుతీ స్వచ్ఛ్ సర్వేక్షన్ ఇన్‌చార్జి యోగేష్ బీఆర్ఎస్ నాయకులు సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ నెంబర్ వన్



నవతెలంగాణ -కీసర
అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. బుధవారం నాగారం మున్సిపాల్టీ పరిధిలోని పలు వార్డులలో రూ.5కోట్ల 05లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, సీసీ రోడ్డులు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కేసీఆర్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు.



వచ్చే ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ సాధిస్తాం

వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ స్థానాలు గెలిచి హ్యాట్రిక్ విజయం సాధిస్తామని చెప్పారు. నాగారం మున్సిపాల్టీలోని రాంపల్లి గ్రామంలోని 3 వ వార్డు కౌన్సిలర్ గోక కళావతి యాదగిరి ఆధ్వర్యంలో 200 మంది బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, కమిషనర్ రాజేంద్ర కుమార్, వైస్ చైర్మెన్ మల్లేష్, కౌన్సిలర్లు, గూడూరు సబితా ఆంజనేయులు గౌడ్, బిజ్జ శ్రీనివాస్ గౌడ్ , కౌకుంట్ల అనంత్ రెడ్డి, మాదిరెడ్డి వెంకట్ రెడ్డి ,అన్నంరాజు లావణ్య ,బి.శ్రీనివాస్ తదితరులున్నారు.

గందరగోళంగా గృహలక్ష్మి పథకం

- ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్

నవతెలంగాణ-సిటీబ్యూరో
గహలక్ష్మి పథకం గందరగోళంగా మారిందని ప్రజాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గహలక్ష్మి పథకం రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తుల స్వీకరణ ఒకే రకంగా లేకపోవడం వల్ల ప్రజలు మీ సేవా, తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి వైన్స్ షాప్ టెండర్ల దరఖాస్తుల మీద ఉన్న శ్రద్ధ ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాల మీద లేదన్నారు. వైన్స్ షాప్ దరఖాస్తుల కోసం 20 రోజుల గడువు పెడుతున్నారు కానీ పేద ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకం గహలక్ష్మి దరఖాస్తులు స్వీకరణకు మూడు రోజులు గడువు పెట్టడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి పేదల మీద చిత్తశుద్ధి ఉంటే గహలక్ష్మి పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిరంతరంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ పథకం దరఖాస్తుల స్వీకరణకు గైడ్ లెన్స్ ఒక్కో విధంగా జారీ చేయడం వెనక అధికార పార్టీ కుట్రలు దాగి న్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గహలక్ష్మి పథకంపై సరైన దరఖాస్తుల స్వీకరణ పెట్టాలనీ, లేనిపక్షంలో పేదలతో కలిసి ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో సాధ్యం కాని పథకాలను తీసుకొచ్చి సామాన్యులకు మీ సేవా, ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిప్పుతూ ఇబ్బందులు గురి చేయడం సరికాదన్నారు. ఇప్పటికే బీసీలకు బీసీ బంధు రూ.లక్ష, దళితబంధు పథకం ఎంత మందికి లబ్ధిదారులకు అందజేశారో అనే విషయంపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టే పథకాల్లో స్పష్టత లేదన్నారు. ప్రజలను మభ్య పెట్టేందుకు పథకాలు తీసుకొస్తున్నారు. తప్పితే అమలులో సీఎం కేసీఆర్ విఫలమవుతున్నారన్నారు.

గృహలక్ష్మి పథకం నిరంతరం కొనసాగించాలి

- బీఎస్పీ ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు గంధమల్ల శ్రీనివాస్



నవతెలంగాణ-ఉప్పల్
తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మీ పథకం నిరంతరం కొనసాగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీఎస్పీ ఉప్పల్ నియోజకర్గ అధ్యక్షుడు గంధమల్ల శ్రీనివాస్ అన్నారు. దరఖాస్తు గడువును ఈ నెల 10వ తేదీ వరకే ఇవ్వడం సరికాదని పేర్కొన్నారు. బుధవారం ఆయన నవతెలగాణతో మాట్లాడు తూ..2014 ఎన్నికల సందర్భంగా డబుల్ బెడ్రూం ఇండ్లు ఉచితంగా ఇస్తామని నేటికీ ఇవ్వకుండా ప్రజలను మభ్య పెడుతున్నారని చెప్పారు. గృహలక్ష్మి దరఖాస్తులకు నాలుగు రోజుల సమయం ఇవ్వటం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్రంలోలక్షల మంది నిరుపేదలు గూడు లేక ఎండకు, వానలకు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే ఇండ్లులేని ప్రతి పేదవాడికి ఇండ్లు నిర్మించుకునేందుకు గృహలక్ష్మీ పథకం వర్తింపజేయాలన్నారు. ప్రజల ఆరోగ్యాలను పాడు చేసే లిక్కర్ నోటిఫికేషన్‌ను 3నెలల ముందే వేసి 15రోజుల గడువు ఇచ్చారని తెలిపారు. ఇంటి దరఖాస్తుకు 4 రోజుల సమయం ఇస్తే కులం, ఆదాయ సర్టిఫికెట్స్ తెచ్చుకోవడానికి వారం సమయం పడుతుందన్నారు. ఇప్పటికైనా సీఎం గృహలక్ష్మి పథకం నిరంతరంగా కొనసాగేలా మార్గదర్శకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి నిర్మాణానికి అయే ఖర్చును రూ.3లక్షల నుండి 6లక్షలకు పెంచాలన్నారు. లేని పక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని అన్నారు.

'గహలక్ష్మి'కి దరఖాస్తు గడువు తేదీని పెంచాలి

- కేవీపీఎస్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి నాగనిగళల బాలపీరు



నవతెలంగాణ-సిటీబ్యూరో/దుండిగల్
గహలక్ష్మి పథకానికి దరఖా స్తు చేసుకోవడానికి గడువు తేదీని పెంచాలని కేవీపీఎస్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి నాగనిగళల బాలపీ రు కోరారు. ఈ మేరకు బుధ వారం ఒక ప్రకటన విడుదల చేశారు. పేదల ఇల్లు నిర్మాణం కోసం రూ.ఐదున్నర లక్షలు ఆర్థిక సాయం చేస్తానని సీఎం కేసీఆర్ అసెంబ్లీలో వాగ్దానం చేసి నేడు గహలక్ష్మి పథకం పేరుతో రూ. 3 లక్షలే ఇస్తామనడం సరికాదన్నారు. ఇల్లు పూర్తి నిర్మాణం జరగాలంటే కనీసం రూ.10-15 లక్షలు అవసరం అవుతుందని, పట్టణాల్లో అయితే రూ.15-20 లక్షలు ఖర్చు అవుతుందని తెలిపారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన వాగ్దానం ప్రకారంగా రూ.ఐదున్నర లక్షలు కాకుండా కేవలం రూ.3 లక్షలే ఇస్తానని చెప్పడం చూస్తుంటే ఇల్లు కట్టుకునే పేదలను ఇంకా అప్పులపాలు చేయడమే అవుతుందన్నారు. పూరిగుడిసెను వదులుకుని ఉన్న ఇంటి స్థలాన్ని వదులుకుని ఇల్లు నిర్మాణం అయిన తర్వాత అప్పులు తీర్చడానికి ధనవంతులకు అమ్ముకోవాల్సిన స్థితి ఏర్పడుతుందన్నారు. ఈ పథకానికి కూడా ఆగ మేఘాల మీద రెండు మూడు రోజులే గడువు ఇవ్వడం సరికాదన్నారు. ప్రభుత్వం పెట్టిన నిబంధన ల ప్రకారంగా ఆయా కార్యాలయాల నుంచి సర్టిఫికెట్లు పొందడానికి వారం రోజుల సమయం పడుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గడువు తేదీని నెలాఖరు వరకు పొడిగించి, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న రూ.ఐదున్నర లక్షలు ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా 2022 వరకు ప్రతీ ఇల్లు లేని పేదవానికీ రూ.10 లక్షలు ఆర్థిక సాయం చేస్తానన్న వాగ్దానాన్ని కూడా అమలు చేయాలని కోరారు.

ఎమ్మార్వోను సన్మానించిన వైస్ చైర్మెన్ పలువుల మాధవరెడ్డి



నవతెలంగాణ-ఘట్కేసర్
ఘట్కేసర్ మున్సిపాల్టీలో ఘట్కేసర్ మండల ఎమ్మార్వోగా బాధ్యతలు చేపట్టిన జి. కృష్ణను మున్సిపాల్టీ వైస్ చైర్మెన్ పలుగుల మాధవరెడ్డి, మున్సిపాల్టీ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బండారి ఆంజనేయులు గౌడ్, బేతాళ నర్సింగ్‌రావు, అనురాధా రాఘవరెడ్డి, రమాదేవి మహిపాల్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు ఎస్.కే షౌకత్‌మీయా, బొట్టు కృపానిధి, బొక్క విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు మేకల నర్సింగ్ రావు, చిలుకూరి గోపాల్ రెడ్డి సల్లూరి నర్సింగ్ రావు బ్రాండ్ అంబాసిడర్ సిరాజ్ మెరుగు నరేష్ గౌడ్ , ఎండీ సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కండ్లకోయ నుంచి గౌడవెల్లి వరకు బీటీ రోడ్డు



నవతెలంగాణ-మేడ్చల్
గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కండ్లకోయ నుంచి మేడ్చల్ మండల పరిధిలోని గౌడవెల్లి గ్రామం వరకు పంచాయతీరాజ్ శాఖ నిధులు రూ.2 కోట్ల 75లక్షల నిధుల వ్యయంతో చేపట్టే బీటీ రోడ్డు పనులను బుధవారం మున్సిపల్ వైస్ చైర్మెన్ దామన్నగారి ప్రభాకర్, కమిషనర్ రాములు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్,బీఆర్ఎస్ నాయకుడు మద్దుల శ్రీనివాస్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. గౌడవెల్లి ప్రజలు కండ్లకోయ గ్రామం మీదుగా వెళ్లాలంటే గుంతలుగా ఉన్న రోడ్డుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇదే విషయాన్ని మంత్రి మల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరిన వెంటనే పంచాయతీరాజ్ శాఖ నుంచి నిధులు మంజూరు చేశారని వెల్లడించారు. కాగా సమస్య పరిష్కారానికి కృషి చేసిన మంత్రి మల్లారెడ్డికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దయానంద్ యాదవ్,గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీ వైస్ చైర్మెన్ ప్రభాకర్, కమిషనర్ రాములు, బీఆర్ఎస్ నాయకులు మద్దుల శ్రీనివాస్ రెడ్డి, రాజమల్లారెడ్డి, కృష్ణగౌడ్, వెంకటేష్ ముదిరాజ్, గౌడవెల్లి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల సుడిగుండంలో సర్కారు బడులు : రాగిడి లక్ష్మారెడ్డి



- మౌలిక వసతులు కల్పించాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలో విదార్థుల నిరసన

నవతెలంగాణ-ఉప్పల్
ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేకపోవడంతో సర్కారు బడులు సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నాయని కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఎంఈవో కార్యాలయంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గంలో 10 డివిజన్‌లోని పాఠశాలలను సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నాయని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా కేజీ టూ పీజీ విద్య ఇస్తామని ఆర్భాటం చేసినప్పటికీ అనేక పాఠశాలలో ఇప్పటికీ అదనపు గదులు, ప్రహరీ గోడలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారని తెలిపారు. కిచెన్ షెడ్లు, మరుగుదొడ్లు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల కొరతతో విద్యకు విఘాతం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేయిస్తుందని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వడం తప్పా..క్షేత్రస్థాయిలో మౌలిక వస్తువులు కల్పనలో పాలకులు పూర్తిగా విఫలమయ్యా రని వెల్లడించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు గదులు లేక విద్యార్థులకు షిఫ్టులవారీగా బోధన చేస్తున్న దుస్థితి నెలకొన్నదని వాపోయారు. కంప్యూటర్, ప్రాక్టికల్ ల్యాబ్స్, మరుగుదొడ్లు లేని పరిస్థితిలో డిగ్రీ ప్రభుత్వ కళాశాల. ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సుధాకర్ శెట్టి, రఫీక్, వినోద్ వంజరి సంతోష్, నరసింహారెడ్డి, మల్లి కార్జున గౌడ్, శ్రీనివాస్ యాదవ్, సాయి, రాకేష్, సాయి రెడ్డి, జగన్, యూసఫ్, మంజుల, ముని బేగం, లీలావతి, సుజాత నాయక్, లక్ష్మి, అల్లు, మాజీద్ అజీజ్, మదన్, రాహుల్ గౌడ్, సన్నీ గౌడ్, బన్నీ గౌడ్, అజయ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా ఈగ రాజు



నవతెలంగాణ-జవహర్‌నగర్
రాజీవ్ గృహకల్ప కాలనీ ముదిరాజ్ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా చుక్క శ్రీనివాస్ ముదిరాజ్, అధ్యక్షులుగా ఈగరాజు ముదిరాజు, ప్రధాన కార్యదర్శిగా వి సురేష్ ముదిరాజ్, కోశాధికారిగా ఆర్ బాలరాజు ముదిరాజ్, సలహాదారులుగా ఎన్. వెంకటేష్ ముదిరాజ్, సురేందర్ ముదిరాజ్ , ఉపాధ్యక్షులుగా రవి ముదిరాజ్, జి శ్రీహరి ముదిరాజ్ ,జి రాములు ముదిరాజ్, సహాయ కార్యదర్శులుగా కే రమేష్ ముదిరాజ్. కీసర మండల యువజన ప్రధాన కార్యదర్శిగా శ్రీశైలం ముదిరాజ్. ఎన్. హరినాథ్ ముదిరాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం .ఆశప్ప ముదిరాజ్, బి కృష్ణ ముదిరాజ్, కే రాముల ముదిరాజ్, చంద్రయ్య ముదిరాజ్ ,కే సురేష్ ముదిరాజ్, జె శరమంద ముదిరాజ్ , టి.లక్ష్మీనారాయణ ముదిరాజ్, పాండు ముదిరాజ్ ,వి.శివ ముదిరాజ్ లను రాజీవ్ గృహకల్ప కాలనీ ముదిరాజ్ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ ఏర్పాటు చేసిన సందర్భంగా బండ్లగూడ నుంచి ఆర్జీకే కాలనీ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జెండా కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ జెండా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృపా సాగర్ ముదిరాజు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, లాలాపేట్ లల్లు ముదిరాజ్ , తెలంగాణ ముదిరాజ్ సంఘం నాయకులు, నాగులు ముదిరాజ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహాసభ ఉపాధ్యక్షులు , అరకుల అనిల్ కుమార్ ముదిరాజ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు, కనకయ్య ముదిరాజ్ ఇందిరమ్మ కాలనీ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కృపా సాగర్ నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు.



మీర్‌పేట్ హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలోని డైమండ్ హిల్స్ కాలనీలో సీసీరోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ పరిశీలించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు.

నవతెలంగాణ-కాప్రా

ఓటరుగా నమోదు చేయించుకోవాలి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



18 ఏండ్లు నిండిన యువతి, యువకులు ఓటరుగా నమోదు చేయించుకోవాలని రంగారెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్య క్షులు, ఆదర్శనగర్ బిల్డింగ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు ఏర్వ.శంకరయ్య సూచించారు. గురువారం నుండి ఆదర్శనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఓటరు నమోదు కేంద్రం ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.30 వరకు కొనసాగుతుందని నూతన ఓటరు గుర్తింపు కార్డులతో పాటు, గుర్తింపు కార్డులో తప్పుల సవరణ, స్థలమార్పిడి, చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు కోటేశ్వరరావు, జె.శ్రీనివాస్, ఓటర్ కార్డ్ జీహెచ్ఎంసీ సిబ్బంది నిఖిల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లారెడ్డి మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో ఫ్రీ హెల్త్ క్యాంప్..

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, షాపూర్ నగర్ సీఎంఆర్ ఇంటర్నేషనల్ ది స్కూల్‌లో బుధవారం మల్లారెడ్డి మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో ఫ్రీ హెల్త్ చెకప్ క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. ప్రధానంగా విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలు, రీజినల్ వ్యాధులపై అవగాహన, ఎలాంటి ఆహారాన్ని తీసుకోవాలి అనే విషయాలపై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శుభాంగి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మల్లారెడ్డి మెడికల్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమమే ధ్యేయం.. అభివృద్ధే లక్ష్యం



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని ప లు ప్రాంతాలలో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం సాయంత్రం దుర్గామాత ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన ప్రగతి నివేదన సభలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో పాటు నియోజకవర్గం కో-ఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ బాలానగర్ పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని నాయకులు, కార్యకర్తలు ప్రజలకు తెలియజేయాలని సూచించారు. గతంలో ఏ పాలకులు చేయనటువంటి పనులను ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో బాలానగర్‌లో చేసి చూపించామని, ట్రాఫిక్ కష్టాలతో ఇబ్బంది పడే ప్రజలకు రూ.400 కోట్ల రూపాయల వయయంతో బాలానగర్ ఫ్లైఓవర్ నిర్మించి ట్రాఫిక్ కష్టాలు కడతేర్చమన్నారు. అలాగే డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్ బస్తీవాసుల కష్టాలు నేటికి తీరాయని అన్నారు. రోడ్లు, మంచినీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను వారికి కల్పించామన్నారు. అదేవిధంగా అనేక ఏండ్లుగా దిల్‌సుఖ్‌నగర్ బస్తీ వాసులకు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వారి బాధలు చూడలేక కార్పొరేటర్లు తన దృష్టికి తీసుకు వస్తే కేంద్ర ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా సొంత నిధులతో వారికి రోడ్డు వేయించిన ఘనత తమకే దక్కుతుందని తెలిపారు. ప్రస్తుతం బాలానగర్‌లో కేవలం డబుల్ బెడ్రూం ఇండ్లు, పింఛన్ల సమస్య తప్ప మౌలిక సదుపాయాలకు సంబంధించి ఎవరు ఫిర్యాదు చేయలేదన్నారు. నేడు బీజేపీ దేశంలో ఎక్కడైనా నిరుపేద ఆడబిడ్డ పెళ్లి చేసుకుంటే లక్ష రూపాయలు ఇస్తుందా అని ప్రశ్నించారు? ఎంపీగా గెలిచిన రేవంత్ రెడ్డి ఏమైపోయాడో తెలియదని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. అనంతరం చరబండ రాజు కాలనీలోని నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ రెండవ అంతస్తును ప్రారంభించి కళ్యాణి నగర్‌లో షటిల్ కోర్టుకు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్ర ఆచార్య నరేందర్ గౌడ్, ఫతేనగర్, కూకట్ పల్లి, కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ పండాల సతీష్ గౌడ్, మందడి శ్రీనివాసరావు, తదితర నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి నిరంతర కృషి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. బుధవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శివ నగర్ - (ఏ) శివ నగర్ -(బి) లో ప్రగతి యాత్రలో భాగంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించారు. డివిజన్ పరిధి శివ నగర్ -(ఏ) లో రూ.17 లక్షల వ్యయంతో నిర్మాణం చేపడుతున్న కమ్యూనిటీ హాల్ 10 లక్షల వ్యయంతో చేపడుతున్న భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులకు స్థానికులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే కాలనీలో పూర్తి చేసిన రోడ్లు, డ్రయినేజీ వంటి అభివృద్ధి పనులు పరిశీలించారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సహకారంతో విజవంతంగా 97 రోజులు పూర్తి చేశానని గడిచిన 9 ఏండ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచామన్నారు. అనంతరం కాలనీలో మిగిలి ఉన్న పనులకు కూడా వ్యయప్రణాళికలు రూపొందించి వాటిని పూర్తి చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్నఅధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు జీహెచ్ఎంసీ డి.ఈ రూపా దేవి, జలమండలి జీఎం.విష్ణు ప్రసాద్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సీనియర్ నాయకుల సయ్యద్ రషీద్, కృష్ణ గౌడ్, వేణు యాదవ్, శివ నగర్ కాలనీ వాసులు రత్నేశ్వర్ రావు పాల్గొన్నారు.

దేశవ్యాప్త మహాపడావ్ జయప్రదం చేయండి



- ఏఐటీయుసీ రాష్ట్ర కౌన్సిల్ పాలబిందెల శ్రీనివాస్

నవతెలంగాణ-దుండిగల్

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ వ్యాప్తంగా 9,10 తేదీలలో జరుగుతున్న మహపడావ్ (మహా ధర్నా)ను జయప్రదం చేయాలని ఎఐటీయుసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఎఐటీయుసీ అధ్వర్యంలో నిజాంపేట్ వార్డు కార్యాలయం వద్ద మహపడావ్ వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమనికి ఏఐటీయూసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నయని వాటకి నిరసనగా దేశ వ్యాప్తంగా మహపడావ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం అన్నారు. అనేక త్యాగాలు,రక్త తర్పనాలతో పోరాడి తెచ్చుకున్న కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చిన ప్రధాని మోడీ వెంటనే ఆ 4 కోడ్లు వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆశి యాదయ్య, భాగ్యమ్మ, నర్సమ్మ, అమృతమ్మ, లక్ష్మి, యాదమ్మ, సత్తమ్మ, పుషమ్మ ముత్తమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్: జాతీయ కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద జరిగే" మహా పహాడ్ " ధర్నాకు తరలి వెళ్తున్న ఏఐటీయూసీ నాయకులు, తెలంగాణ ఏఐటీయూసీ మున్సిపల్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి యేసు రత్నం, ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కే.స్వామి, జిల్లా మున్సిపల్ అధ్యక్షులు రాములు, ఏఐటీయూసీ కుత్బులాపూర్ నియోజక వర్గం అధ్యక్షులు వి.హరినాథ్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు సాయిలు, కుత్బుల్లాపూర్ ఏఐటీయూసీ నాయకులు కార్యకర్తలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ రాజ్యంతోనే ప్రజల కష్టాలు తీరుతాయి



- నందికంటిశ్రీధర్

నవతెలంగాణ-మల్కాజిగిరి

ఇందిరమ్మ రాజ్యంతోనే ప్రజల కష్టాలు, తీరుతాయని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. మల్కాజిగిరి సర్కిల్ 139 వ (ఈస్ట్ ఆనంద భాగ్) డివిజన్‌లో తిరుమల్ నగర్, సప్తగిరి కాలనీ, ఎన్ఎండీసీ కాలనీలో బుధవారం నాడు కాలనీ నేస్తం-కాంగ్రెస్ హస్తం అనే నినాదంతో పాదయాత్రలో పాల్గొన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభయాస్తాలు, యూత్ డిక్లరేషన్ హామీలను గడప గడపకు తీసుకు వెళ్లి అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.500 సిలిండర్, పెన్షన్స్ రూ.4000 వరకు పెంపు, నిరుద్యోగ భృతి రూ.4000, ఆరోగ్యశ్రీ రూ.5 లక్షలకు పెంపు, పేదలకు ఇండ్ల నిర్మాణం కోసం రూ.5 లక్షల వరకు సహాయం, చదువుకున్న 18 సం॥ రాలు పైబడిన యువతులకు ఎలక్ట్రికల్ స్కూటర్స్ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు ఉమేష్ సింగ్, బి.కె శ్రీనివాస్, బుచ్చిబాబు, సూర్య ప్రకాష్, జీవన్, వేణు, మజీద్ పాల్గొన్నారు.

జిల్లా ఇంటర్ విద్యాధికారికి ఘన సన్మానం

నవతెలంగాణ-సిటీబ్యూరో



తెలంగాణ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ నూతన జిల్లా కమిటీ ఏర్పాటైన సందర్భంగా టీజీఎల్ఏ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు మబ్బు పరశురాం ఆధ్వర్యంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఇంటర్ విద్యాధికారి కిషన్ నాయక్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయనను జిల్లా కమిటీ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కిషన్‌నాయక్ మాట్లాడుతూ టీజీఎల్ఏ నూతన జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ ప్రభుత్వ కళాశాలల అభివద్ధికి తోడ్పాటు అందించాలని, పేద విద్యార్థులకు నాణ్యమైన ఇంటర్ విద్యను అందించుటకు కషి చేయాలన్నారు. టీజీఎల్ఏ జిల్లా అధ్యక్షులు మబ్బు పరశురాం మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్ల సంఖ్య పెంచడానికి, గతంలో కంటే జిల్లా ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి తమ సంఘం ద్వారా పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పిడమర్తి ఉపేందర్, జిల్లా కోశాధికారి రవి, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, వాసంతి స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, గౌరవ సలహాదారులు రహీముద్దీన్, జాయింట్ సెక్రెటరీ శారద, గౌరీశంకర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ విజయ్‌కుమార్, లేడీ సెక్రెటరీ పద్మజ, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కండ్లద్దాల పంపిణీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి



ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, కూకట్‌పల్లి నియోజకవర్గంలో వివిధ డివిజన్‌లలో ఉచిత మెగా వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం కంటి పరీక్షలు చేసుకున్న వారికి కళ్ళ అద్దాలు మమ్మా రెడ్డి ప్రేమ్ కుమార్, అందజేశారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ కార్పొరేటర్ కే.మహేందర్, బీజేపీ నాయకులు, పద్మయ్య, వినోద్, డివిజన్ అధ్యక్షులు మనోహర్, తూము శైలేష్, సాయి రామ్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేని తన నివాసం వద్ద కార్యాలయంలో కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎటువంటి సమస్యలు ఉన్నతన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారంలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు.



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/దుండిగల్

ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తిరుమలలో శ్రీవెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మెన్ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మెన్ నాగరాజు యాదవ్, కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, నాయకులు పోలీస్ గోవింద్ రెడ్డి, బాలకృష్ణా రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-దుండిగల్

ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు 2023 -2024 విద్యా సంవత్సరానికిగాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సుభాష్ నగర్ వివేకానంద విద్యా మందిర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండవ శ్రీనివాస్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జులై 10 నుండి ఆగస్టు నెల 31వ తేదీ వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా అభ్యర్థులు అడ్మిషన్ పొందవచ్చు అని పూర్తి వివరాల కోసం ఫోన్ నెంబర్ 9866134372 మరియు 9849734372 సంప్రదించవచ్చు అన్నారు.

కాలనీల అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. బుధవారం ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పరిధిలోని ICRISAT కాలనీలో రూ.15 లక్షలతో యూజీడీ పనులను ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు, కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈఈ. లక్ష్మణ్, సునీల్ కుమార్, వాటర్ వర్క్స్ మేనేజర్ వేణు గోపాల్ నాయుడు, ఏఈ . శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ రజినీకాంత్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బద్దం పరశురాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-మల్కాజిగిరి

'గహలక్ష్మి' దరఖాస్తు గడువు పెంచాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి.సత్యం

నవతెలంగాణ-సిటీబ్యూరో



గహలక్ష్మి పథకానికి దరఖాస్తు గడువును నెల రోజుల వరకు పెంచాలని సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం ఒక ప్రకటనలో కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో మీసేవా కేంద్రాలు అందుబాటులో లేకపోవడం, సాంకేతిక లోపం వల్ల రాష్ట్ర ప్రభుత్వ విధించిన గడువు లోపు లబ్దిదారులు దరఖాస్తు చేసుకోలేకపోతు న్నారని, ఫలితంగా కొంతమంది అర్హులు ఈ పథకానికి దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దరఖాస్తు గడువును మరో నెల రోజులు పొడిగించాలని, లబ్దిదారుల ఎంపిక విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. మొదటి విడతగా ప్రతి నియోజక వర్గానికి 3 వేల ఇండ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, అయినప్పటికీ మార్గదర్శకాల్లో పేర్కొన్న కొన్ని అంశాల వల్ల కొంతమంది నిజమైన లబ్దిదారులు దూరమవుతున్నారని తెలిపారు. వేలాది ఆహార భద్రతా కార్డులు ప్రభుత్వం దగ్గర పెండింగ్‌లో ఉన్నందున అర్హులైన లబ్దిదారులు దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ విషయం మార్గదర్శకాల్లో సవరణలు చేసి అర్హులైన లబ్దిదారులకి ఇండ్లు మంజూరు చేయాలని పార్టీ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ తరుపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బీజేపీ నేతల పాదయాత్రలు ఎన్నికల ప్రచారపు ఆర్భాటాలు

- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

నవతెలంగాణ-బాలానగర్



కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక బీజేపీ నేతలు విష రాజకీయాలు చేస్తున్నారని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ధ్వజమెత్తారు. బుధవారం కార్పొరేటర్ వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి డివిజన్ పరిధిలోని నేతాజీ కాలనీలో జీహెచ్ఎంసీ, ఏఈ. పవన్, నేతాజీ కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులతో కలిసి అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులను పరిశీలించారు. అందుకు ఎమ్మెల్యే కృష్ణారావు రూ.50 లక్షలు ప్రత్యేక నిధులు మంజూరు చేశారని, ఈ ఆ బడ్జెట్‌లో కొంత సరిపోనందున మళ్ళీ మరో రూ.50 లక్షల నిధులు మంజూరు చేసి వినాయక టెంపుల్ వరకు 900 డయా పైపులు వేసేవిధంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. మరో రెండు రోజుల్లో నేతాజీ కాలనీలో పైపులైను పనులు ప్రారంభమవుతాయని తెలిసి కావాలని రాజకీయ దురుద్దేశ్యంతో దుష్ప్రచారాన్ని లేవనెత్తుతున్న వారి ప్రచారంలో స్థానికులు లేకపోవడం విశేషమన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న విధానం చూసి ఓర్వలేక అధికార కాంక్షతో అబద్దాలను ప్రచారం చేస్తూ నీచ రాజకీయాలు చేస్తున్న బీజేపీ నాయకుల తీరును కార్పొరేటర్ తీవ్రంగా ఖండించారు. దినదినాభివృద్ధిని బీజేపీ నేతలు జీర్ణించుకోలేక అసత్యపు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. రాంనర్సయ్య, కంచి స్వామి, కంచి రాజ్ కుమార్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

భార్య,అత్తను కొట్టి.. ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-బాలానగర్



మద్యంమత్తులో భార్య, అత్తను కొట్టిన ఓవ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. బాలానగర్ సీఐ కె.భాస్కర్ కథనం ప్రకారం. నాగర్ కర్నూల్, పెద్దాపూర్‌కు చెందిన ఆకుల మద్దిలేటి(30) భార్య నిర్మలతో కలసి డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్ గుడిసెలో ఉంటూ కూలిపని చేసుకుంటూ జీవిస్తునాడు. కొంతకాలంగా మద్యానికి బానిసగా మారి తాగిన ప్రతిసారీ చనిపోతానని భార్యను బెదిరించేవాడు. మంగళవారం రాత్రి కూడా మద్యం సేవించి భార్యతో గొడవ పడి కొట్టాడు. పక్కనే ఉంటున్న నిర్మల తల్లి నీలమ్మ వచ్చి అడ్డుకోగా ఆమెను నెట్టేశాడు. దీంతో తల్లీకూతుళు ఇంటినుంచి బయటికి వెళ్లిపోయారు. అదే ప్రాంతంలో ఉంటున్న చెల్లి గాయత్రిని తన భర్త ఏం చేస్తున్నాడో చూసి రావాలని నిర్మల పంపించడంతో ఇంట్లో మద్దిలేటి ఉరేసుకుని వేలాడుతూ కనిపించాడు. ఈ విషయాన్ని అక్కకు చెప్పడంతో వారు ఇంటికొచ్చి చూడగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. మృతుడిని గాంధీ మార్చురీ తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యలపై కార్పొరేటర్ జూపల్లి పాదయాత్ర

నవతెలంగాణ-కూకట్‌పల్లి



కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని దేవీ నగర్, కేరళ కాలనీ, గాయత్రి నగర్‌లో ప్రజా సమస్యలపైన, అన్ని విభాగాల అధికారులతో కలసికూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవి నగర్‌లో నూతనంగా వేసిన రోడ్డుని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారాలతో డివిజన్ అభివృద్ధి చేస్తున్నామన్నారు. అలాగే గాయత్రి నగర్‌లో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు పనులు త్వరగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. కేరళ కాలనీలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్టుకొమ్మలను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ శివా ప్రకాశ్ , వాటర్ ఎంటోమోలజీ సూపర్వైజర్ నరేశ్, ఏస్. ఆర్.పి వినయ్ కాంత్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ సూర్య, స్ట్రీట్ లైట్ సూపర్వైజర్ బద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

'కథ చెబుతారా ఓ కొడతాం' నీతి కథల పోటీల విజేతలు'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ హైదరాబాద్ ఆధ్వర్యంలో బుధవారం హిమాయత్ నగర్ లోని టిటిడి కళ్యాణ మండపంలో 'కథ చెబుతారా ఓ కొడతాం' నీతి కథల పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో జూనియర్స్ విభాగం ఐదు నుండి పది సంవత్సరాలలోపు విభాగంలో 36 మంది విద్యార్థులు, సీనియర్స్ విభాగం పది నుండి 15 సంవత్సరాల విభాగంలో 41 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సీనియర్స్ విభాగంలో ఎం.కృతిక ఎనిమిదవ తరగతి విద్యా భారతి స్కూల్ ప్రథమ బహుమతి, ఎ.పణిశ్రీ 9వ తరగతి బ్రిలియంట్ టెక్నో హైస్కూల్ ద్వితీయ బహుమతి, పి.రక్షిత ఎనిమిదవ తరగతి విద్యాభారతి స్కూల్ తృతీయ బహుమతి, జూనియర్స్ విభాగం ఐదు నుండి పది సంవత్సరాలలోపు విభాగంలో కె.జ్ఞానవేద యూకేజీ హిందూ పబ్లిక్ స్కూల్ ప్రథమ బహుమతి, కె.నేహానందిని ఐదవ తరగతి హిందూ పబ్లిక్ స్కూల్ ద్వితీయ బహుమతి, టి.జయశ్రీ నాలుగవ తరగతి రమాదేవి పబ్లిక్ స్కూల్ తృతీయ బహుమతి పొందారు. విజేతలకు తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ సహాయ కార్య నిర్వహణాధికారి చతుర్వేదల సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ.విజయలక్ష్మి, ప్రోగ్రామ్ అసిస్టెంట్ గూడూరు హరినాథ్, ధర్మ ప్రచార మండలి సభ్యులు టి.సురేందర్, కర్ర హరిలాల్, ధనలక్ష్మి, మాధురిలు విద్యార్థులకు బహుమతులను అందజేశారు.న్యాయ నిర్ణేతలుగా రిటైర్డ్ హెడ్ మాస్టర్ జి.పద్మావతి, రిటైర్ టీచర్ మాధవి, విశ్వేశ్వరరావు, రిటైర్డ్ టీచర్ రామలక్ష్మి వ్యవహరించారు.

'ఎంఎల్ఆర్ఐటీ'లో 'మేరా మట్టి మేరా దేశ్' ప్లాంటేషన్

నవతెలంగాణ-సిటీబ్యూరో



మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జాతీయ సేవా పథకం విభాగం ఆధ్వర్యంలో ప్రధాని 'మన్ కీ బాత్'లో ప్రస్తావించిన "మేరా మాతి మేరా దేశ్" అనే కార్యక్రమాన్ని భారత యువజన వ్యవహారాల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వ క్రీడల మంత్రిత్వ శాఖ సూచనల మేరకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఆర్ఐటీ చైర్మెన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు, డీన్ డాక్టర్ రాధికాదేవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నాయిని ఉదయ్ రంజన్‌గౌడ్, కార్గిల్ యుద్ధంలో ఆపరేషన్ విజయ్‌లో పాల్గొన్న ఎం.అశోక్‌కుమార్, భారత వైమానిక దళంలో దేశానికి సేవలందించిన పంకజ్ కుమార్, శ్రీవాస్‌తో కలిసి 75 మొక్కలను నాటారు. ఈ "మేరీ మాతి మేరా దేశ్" కార్యక్రమంలో భాగంగా మన దేశంలోని ధైర్య హదయాల త్యాగాలను స్మరించుకోవడానికి ఎంఎల్ఆర్ఐటీకి చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 75 మొక్కలు నాటారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నాయిని ఉదయ్ రంజన్‌గౌడ్ అధ్యాపకులు, వాలంటీర్లను పంచప్రాన్ ప్రతిజ్ఞ చేయించారు. కాలేజీ చైర్మెన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, ఎం.అశోక్ కుమార్, పంకజ్ కుమార్ శ్రీవాస్‌ను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి, విద్యార్థులందరూ దేశానికి సేవలందించిన వీరులు, వారి త్యాగాలను గుర్తుంచుకుని ప్రతి ఒక్కరూ దేశ సేవకు తమవంతు కషి చేయాలని సూచించారు. కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న ఎం.అశోక్ కుమార్, భారత వైమానిక దళానికి చెందిన పంకజ్ కుమార్ శ్రీవాస్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లందరితో సంభాషించారు. సైన్యం, వైమానిక దళంలో మన దేశం కోసం పని చేసిన వారి అనుభవాలను పంచుకున్నారు. దేశం కోసం సేవ చేయడం గొప్ప వరమనీ, విద్యార్థులు, ప్రజలందరూ దేశ సేవకు కృషి చేయాలని సూచించారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో అరుంధతి హాస్పిటల్‌కు చెందిన హెచ్ఓడీలు డాక్టర్ ఎం.సత్యనారాయణ గుప్తా, డాక్టర్ బలరాం, డాక్టర్ ఎం.చిరంజీవి, డాక్టర్ కె.సాయి ప్రసాద్, డాక్టర్ బాలాజీ, డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు, ఫ్యాకల్టీ సభ్యులు, ఎన్ఎస్ఎస్ అసోసియేషన్ బాడీ సభ్యులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదు ప్రక్రియ పై అధికారులకు అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ పురపాలక సంఘం కౌన్సిల్ హాల్‌లో మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రావు తాసిల్దార్ సుచరిత ఆధ్వర్యంలో ఎన్నికల నమోదు ప్రక్రియ పై సూపర్వైజర్లకు బూత్ లెవెల్ ఆఫీసర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను పోగుచేసి వారికి అవగాహన కల్పించి ఫామ్ 6 ద్వారా నూతన ఓటర్లు నమోదు, ఫామ్ 7 ద్వారా ఓటరు తొలగింపులు, ఫామ్ 8 సవరణలు ద్వారా 8ఎ ద్వారా నియోజకవర్గ నుంచి నియోజకవర్గ వరకు మార్పులు చేర్పులు, ఓటర్ హెల్ప్ లైన్ ద్వారా స్వయంగా ఓటర్ నమోదు చేయించుకోవడానికి వెసులుబాటు సౌకర్యం, ప్రజలకి వివరించేందుకు వీఆర్‌వోలు అందరికీ అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈనెల 21 నుండి సెప్టెంబర్ 19 వరకు నూతన ఓటర్ల నమోదు ప్రక్రియ చేపటకు ఎలక్షన్ కమిషన్ అనుమతించింది. ఈ వ్యవధిలో పోలింగ్ స్టేషన్ల గుర్తింపు సౌకర్యాలు, కల్పన ఓటర్ల నమోదుకు ప్రోత్సహించడం లాంటి కార్యక్రమాలు చేపట్టాల్సిందిగా వీఆర్ఓ అందరికీ కమిషనర్ తాసిల్దారు వివరించారు. రేపటినుండి వారం రోజుల లోపల మున్సిపాల్టీ పరిధిలో 0 నుండి 23 సం"ల వయస్సు మధ్యలో ఉన్నటువంటి అనాధలను కూడా ఇంటింటి సర్వే చేపట్టడం ద్వారా గుర్తించి ప్రభుత్వానికి నివేదించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నర్సింలు రెవెన్యూ ఆఫీసర్ సునంద సూపర్వైజర్లు బీఎల్‌వోలు, రెవెన్యూ మున్సిపాలిటీ సహాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు జ్యోత్స్నా శివారెడ్డి బియ్యం సరఫరా



నవతెలంగాణ-బాలానగర్

ఇటీవల భారీ వర్షాల కారణంగా ములుగు నియోజకవర్గంలో మోరంచపల్లిలో అనేక మంది జల ప్రవాహంలో జరిగిన ప్రాణనష్టంతో పాటు అనేక కుటుంబాలకు జీవనాధారమైన పాడిపంటలు, పాడి పశువులు చనిపోయి సర్వం కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వరద బాధితులను మానవతా దృక్పథంతో ఆదుకోవాలనే సంకల్పంతో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకురాలు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కందాడి జ్యోత్స్నా శివారెడ్డి ములుగు వరద బాధితులకు 15 క్వింటాళ్ల బియ్యం బస్తాలను సేకరించి బుధవారం ములుగు ఎమ్మెల్యే సీతక్కకు తన సహకారాన్ని అందజేయడానికి జ్యోత్స్నా శివారెడ్డి తన బృందాన్ని ములుగుకు పంపారు. ఈ మేరకు సీతక్క జ్యోత్స్న శివారెడ్డిను ప్రశంసించారు.

ఓయూలో రక్తదానం



నవతెలంగాణ-ఓయూ

రక్తదానం విషయంలో ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరమని ఓయూ వీసీ ప్రొ. రవిందర్ అన్నారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్, పబ్లిక్ హెల్త్ ల్యాబ్స్, నారాయణగూడతో కలిసి ఓయూ ఆరోగ్య కేంద్రంలో సంయుక్తంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని రిజిస్ట్రార్ ప్రొ. పి. లక్ష్మీనారాయణ, ఓఎస్డీ ఓయూ ముఖ్య వైద్యాధికారి డాక్టర్ ఎం. శ్రీనివాస రావుతో కలిసి వీసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపత్కాలంలో ఇతరులకు ఆదుకునేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేయటం ద్వారా ఇతరులకు సహాయం చేయటమే కాకుండా రక్తదాతల ఆరోగ్యానికి కూడా మంచిదని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు, అధ్యాపకులు, ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేశారు.

గ్లోక బ్రాండ్ అంబాసిడర్‌గా ఏషియన్ బ్యూటీ క్వీన్ విజయ గౌరీ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

గ్లోక హుమేనిటేరియన్ ఫౌండేషన్ జాతీయ స్వచ్ఛంద సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఏషియన్ బ్యూటీ క్వీన్ 2023 విజయ గౌరీని ఎంపిక చేసినట్టు ఫౌండేషన్ వ్యవస్థాపకులు గంట స్వామి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గ్లోక ఫౌండేషన్ మహిళాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణపై చేస్తున్న ప్రాజెక్టులకు విజయ గౌరీ బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తూ వాటి ప్రమోషన్, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.ఈ నెల 15 నుంచి 2024 ఆగస్టు 15వ తేదీ వరకు ఒక సంవత్సర కాలం పాటు విజయ గౌరీ అంబాసిడర్‌గా పని చేస్తారని, ఫౌండేషన్ ద్వారా మిషన్ గ్రీన్ ఇండియా ప్రమోట్ చేస్తారని ఆయన వెల్లడించారు.

ఓటరు జాబితాలో పేరు సరిచూసుకోండి

- హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం తప్పులు లేని ఓటరు జాబితా ఉండాలనే లక్ష్యంతో హైదరాబాద్ జిల్లాలోని ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో చెక్ చేసుకోగలరని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసి కమీషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. ఓటరు జాబితాలో పేరులో ఉన్న అక్షర దోషాలు, మిస్ మ్యాచ్ ఫోటోలు, జాబితాలో ఫోటోలు, ఇంటి నెంబర్, అడ్రస్, పుట్టిన తేదీ, జెండర్, మొబైల్ నంబర్ నమోదు, ఓటరుతో ఉన్న కుటుంబ సభ్యుల పేర్లు, రిలేషన్ లాంటి జాబితాలో తప్పుగా నమోదైన చో అంతే కాకుండా ఒకే కుటుంబానికి సంబంధించిన ఓటర్లు అదే నియోజకవర్గం ఒకే పోలింగ్ స్టేషన్‌లోనే కాకుండా అదే నియోజకవర్గంలో గల వేర్వేరు పోలింగ్ స్టేషన్‌లో గాని బార్డర్ (పక్క) నియోజకవర్గంలో ఉన్నచో, సంబంధించిన తప్పులు అన్నింటినీ సరి చేసుకొనుటకు జాబితాలో మార్పులు, చేర్పుల కోసం కేంద్ర ఎన్నికల కమిషన్ రెండవ స్పెషల్ సమ్మరీ రివిజన్‌ద్వారా వెసులుబాటు కల్పించింది. ఈ నేపథ్యం లో ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల కోసం అన్నింటికీ ఫారం-8 ద్వారా ఆన్ లైన్ ద్వారా, www.voters.gov.in లేదా ఓటర్ హెల్ప్ లైన్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకొని నమోదు చేసుకోగలరని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. నిబంధనల ప్రకారం ఓటర్ల జాబితాలో పేరు లేకుండా కేవలం ఈపీఐసీ కలిగి ఉన్న తమ ఓటు హక్కు వినియోగం చేసుకునే అవకాశం లేనందున అలాంటి వారు ఫారం-6 ద్వారా పైన తెలిపిన వెబ్ సైట్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. వెబ్ సైట్ నమోదు సందర్భంగా అవసరమైన సహాయం కొరకు ఓటర్ హెల్ప్ లైన్ నెంబర్ 1950 కి కార్యాలయ పని వేళలో ఉదయం 10-30 గంటల నుంచి సాయంత్రం 5 గంటలకు సంప్రదించ వచ్చునని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి కోరారు.



కాంట్రాక్ట్ ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-ఓయూ

ఓయూలో వివిధ విభాగాల్లో గత 20 నుంచి 30సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు ఉద్యోగులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇతర శాఖల్లో కాంట్రాక్టు ఉద్యోగులను ఏ విధంగా రెగ్యులరైజ్ చేసిందో తమను కూడా రెగ్యులర్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇన్ని సంవత్సరాల నుంచి చాలి చలని వేతనాలతో దుర్భరంగా జీవితాలు సాగిస్తున్నట్టు ఆవేదన వ్యక్తం చేశారు. .కార్యక్రమంలో సూర్య చందర్,కట్టా. వెంకటేష్, అభిలాష్, అంజయ్య, శ్రీకాంత్,విరేష్, అంజయ్య,రాము,శ్రీనివాస్, సంతోష్, రాజేష్, వెంకట్, అరుణ్,రాగిణీ, కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.



రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ కోర్టులో తల సేమియా రోగులకు సంబంధించి రక్తదాన శిబిరం బుధవారం నిర్వహించారు. ఇందులో పలువురు న్యాయవాదులు న్యాయమూర్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా మహిళా న్యాయవాదులు, న్యాయవాదుల సైతం తల సేమియా రోగుల కోసం రక్తదానం చేశారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా న్యాయమూర్తి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి ఎస్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించుకోవడం శుభ పరిణామం అని అన్నారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి కొండ రవీందర్ పాల్గొని మాట్లాడారు. అన్ని కార్యక్రమాల్లో న్యాయవాదులు అందరూ కూడా సమిష్టిగా ముందుకు వచ్చి కార్యక్రమాలలో పాల్గొంటారని కితాబు ఇచ్చారు. ఈ ఎస్ శశిధర్ రెడ్డి, మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కె పట్టాభి రామారావు, లోక అదాలత్ సెక్రటరీ ఇందిరా, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డీ కొండ రవీందర్, పటోళ్ల మాధవరెడ్డి, ఇతర బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నవతెలంగాణ-సిటీబ్యూరో



రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-ఓయూ

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని సెక్రటేరియట్ ముట్టడించిన ఏఐఎస్ఎఫ్ నాయకులపై పోలీసులు దాడి చేశారని నిరసిస్తూ ఓయూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను బుధవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్, ఇతర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘాలను, మీడియాను అనుమతించొద్దని ఇచ్చిన జీవోను వెంటనే వెనక్కి తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ విడుదల చేయాలని విద్యారంగ సమస్యల పరిష్కరించాలని గత 15 రోజులుగా దశలవారీగా పోరాటం చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా బుధవారం ఏఐఎస్ఎఫ్ నాయకులు సెక్రటేరియట్ ముట్టడించేందుకు యత్నించగా వారి పైన డీసీపీ వెంకటేశ్వర్లు, ఇతర పోలీసు అధికారులను అత్యుత్సాహం ప్రదర్శిస్తూ విద్యార్థి సంఘాల నాయకులు అని చూడకుండా భౌతికంగా దాడులు చేస్తూ బూతులు తిట్టారని ఆరోపించారు. ఈ చర్యలకు కారణమైన వారందరినీ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, గిరిజన శక్తి, రీసర్చ్ స్కాలర్స్ ,విద్యార్థులు పాల్గొన్నారు.




వెంకటేశ్వర కాలనీ డివిజన్ పరిధిలోని గౌరీ శంకర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్లో ఓటరు నమోదు కార్యక్రమం ఏర్పాటు చేశారు. నూతనంగా ఓటు నమోదు చేసుకోవాలని స్థానిక డివిజన్ కార్పొరేటర్ మన్నే కవిత రెడ్డి ఈ సందర్భంగా కోరారు. ప్రతి ఒక్క యువతీ,యువకుడు జీహెచ్ఎంసీ నిర్వహిస్తున్న ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

నవతెలంగాణ
హైదరాబాద్
గురువారం । 10 ఆగస్టు । 2023

వృద్ధుడు అదృశ్యం



నవతెలంగాణ-అడిక్‌మెట్

వృద్ధుడు అదశ్యమైన ఘటన నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విద్యానగర్ సరోజ అపార్ట్మెంట్‌లో 77 ఏండ్ల దోసల మల్లేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. బుధవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో బేగంపేటలోని రసూల్ పురా కంటి పరీక్ష కేంద్రానికి కంటి పరీక్షలకు వెళుతున్నానని చెప్పి ఇంట్లో నుంచి బయలుదేరిన అతను ఎంతసేపైనా ఇంటికి రాలేదు. దాంతో అతని కుమార్తె లావణ్య తన తండ్రి ఫోన్ నుంచి కంటి పరీక్షా శిబిరానికి ఫోన్ చేసి సమాచారం అడగగా నిర్వాహకులు కంటి పరీక్షకు రాలేదని తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులతో కలిసి బంధువులను స్నేహితులను ఆరా తీసినా ఎటువంటి ప్రయోజనం లేకపోవడంతో స్థానిక నల్లకుంట పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా మహేష్ బాబు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఓయూ

సినీ హీరో మహేష్ బాబు జన్మదిన వేడుకలు తార్నాక లోని గ్రేటర్ నగర డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి తో పాటు ఆయన అభిమానులు ప్రవీణ్ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహేష్ బాబు అభిమానులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగేశ్వర రావు, నాను నాయక్ పాల్గొన్నారు.

చదువు మానేసిన వారికి ఓపెన్ స్కూల్స్ ఓ వరం

- హోంమంత్రి మహమూద్ అలీ
- గోడపత్రికను ఆవిష్కరించిన మంత్రి



నవతెలంగాణ-సిటీబ్యూరో

అర్థాంతరంగా చదువు మానేసిన వారికి ఓపెన్ స్కూల్ వరం అని.. ఉన్నత విద్యను తిరిగి కొనసాగించేందుకు గొప్ప అవకాశమని రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. ఈ మేరకు బుధవారం విద్యాశాఖ అధికారులు హోంమంత్రి చేతుల మీదుగా టెన్త్, ఇంటర్ అడ్మిషన్స్‌కు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. అంతకుముందు హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ చేతుల మీదుగా సంబంధిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ చదువును మధ్యలో మానేసిన వారికి తెలంగాణ ప్రభుత్వం సార్వత్రిక విద్య ద్వారా పది, ఇంటర్‌లను పూర్తి చేసే అవకాశాన్ని కల్పిస్తుందని, 14 ఏండ్ల నుంచి 50 ఏండ్ల వయసు గల వారు వీటిల్లో చేరేందుకు అర్హులని తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన వారు రెగ్యులర్ చదువులకు సమాన స్థాయిలో వారికి జారీ చేసిన సర్టిఫికెట్లను ప్రభుత్వం పరిగణిస్తుందని, ఉపాధి, ఉద్యోగావకాశాలను పొందేందుకు పలువురికి ఈ విధానం జిల్లాలో ప్రయోజనకరంగా నిలుస్తుందని హైదరాబాద్ డీఈవో ఆర్.రోహిణీ, కో-ఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో విద్యాశాఖ ఆధ్వర్యంలో టెన్త్, ఇంటర్ అధ్యయన కేంద్రాలు 106 ఉన్నాయని, వారాంతం, సెలవు దినాల్లో ప్రవేశాలు పొందిన వారికి తరగతులను నిర్వహిస్తూ స్టడీ మెటీరియల్‌ను అందిస్తామని వారు తెలిపారు.

నేటితో అపరాధ రుసుము లేకుండా..

తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాల కోసం నేటితో ఎలాంటి అపరాధ రుసుము లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈనెల 11 నుంచి 31వరకు అపరాధ రుసుము చెల్లించాల్సి ఉంటుంది. విద్యార్థులు సమీప ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాలు గల పాఠశాలల్లో ప్రిన్సిపాళ్లను సంప్రదించి ప్రవేశాలు పొందాలి. మీసేవా, టీఎస్, ఆన్‌లైన్ కేంద్రాల్లో ఆన్‌లైన్‌లోనే ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాలకు తెలంగాణఓపెన్‌స్కూల్.ఓఆర్‌జీ వెబ్‌సైట్‌లో చూడాలని వివరించారు. మరిన్ని వివరాలకు జిల్లా కో-ఆర్డినేటర్ నంబర్ 8008403516కు సంప్రదించవచ్చునని సూచించారు.



గుట్టుచప్పుడు కాకుండా గంజాయి సరఫరా

- ఇద్దరు నిందితుల అరెస్టు
- 16 కిలోల గంజాయి స్వాధీనం



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగర కమిషనరేట్ పరిధిలో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరు నిందితులను వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 16 కిలోగంజాయి, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. బుధవారం డీసీపీ పీ.రాధాకిషన్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీ ఈస్ట్‌గోదావరి జిల్లాకు చెందిన యర్రా లవ రాజు, కొప్పనాటి అజయ్ కుమార్‌లు సులువుగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. గంజాయి విక్రయిస్తే పెద్దఎత్తున డబ్బులు సంపాదించవచ్చని పథకం వేశారు. విశాఖపట్నం ఏజెన్సీప్రాంతాల నుంచి గంజాయిని తవక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న నిందితులు.. హైదరాబాద్‌లో విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో అరకు వెళ్లిన నిందితులు కిలో గంజాయికి రూ.2500 చొప్పునచెల్లించి 16కిలోల గంజాయిని కొనుగోలు చేశారు. అయితే హైదరాబాద్‌కు తీసుకొస్తున్నారని టాస్క్‌ఫోర్సు పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు డీసీపీ రాధాకిషన్ ఆదేశాలతో లంగార్‌హౌజ్ వద్ద ప్రత్యేక నిఘా వేసిన పోలీసులు.. ఇద్దరు నిందితులను అరెస్టుచేశారు. తదుపరి విచారణ కోసం నిందితులను లంగార్‌హౌజ్ పోలీసులకు అప్పగించినట్టు డీసీపీ తెలిపారు.

క్రిస్టియన్ సమాజానికి అండగా ఉంటాం

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

క్రిస్టియన్ సమాజానికి ప్రభుత్వపరంగా వ్యక్తిగతంగా అండగా ఉంటామని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారం గోల్నాకలోని హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ వారి 31 వ వార్షికోత్సవం సందర్భంగా హైటెక్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొ న్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఎమ్మెల్యే కేక్ కట్ చేసి చర్చ్ ఫాదర్, సేవకులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా చర్చి సేవలు అందించడం సామాన్యమైన విషయం కాదని, ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తూ హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ చరిత్ర సృష్టించాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని అన్ని మతాల వారికి న్యాయం జరుగుతోందని, ఇటీవల ఆయన "కేసీఆర్ కానుక" ద్వారా 21 నుంచి 55 వయసు వరకు ఉన్న అర్హులైన క్రిస్టియన్ సోదరిమణులకు లక్ష రూపాయల లబ్దిని చేకూ రుస్తున్నట్టు పేర్కొన్నారు. ఎద్ద సంఖ్యలో క్రిస్టియన్ సోదర సోదరీ మణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లో ప్రెషర్ మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి

- కార్పొరేటర్ పద్మ వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-అంబర్‌పేట

లో ప్రెషర్ మంచినీటి సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని బాగ్‌అంబర్ పేట కార్పొరేటర్ బి పద్మ వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం బాగ్ అంబర్ పేట డివిజన్ పరిధిలో కార్పొరేటర్ మంచినీటి సరఫరా జరుగుతున్న సమయంలో ఎరుకల బస్తీ నుంచి అన్ని బస్తీలలో ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ కలుషిత మంచినీటి సరఫరాను డ్రయినేజీ సమస్యలను ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లోని ఎరుకల బస్తీలో డ్రయినేజీ సమస్య తురాబ్ నగర్‌లో కలుషిత మంచినీటి సమస్య డ్రయినేజీ సమస్య వడ్డెర బస్తీలో కలుషిత మంచినీటి సమస్య డ్రయినేజీ మాన్యువల్స్ సమస్య, బురుజు గల్లి గౌడ సంఘం ఎదురుగా కలుషిత మంచినీటి సమస్య, కురుమ బస్తీలో కలుషిత మంచినీటి సమస్య తక్కువ ప్రెషర్‌తో మంచినీటి సరఫరా, డ్రయినేజీ సమస్య, పోచమ్మ బస్తీలో తక్కువ ప్రెషర్‌తో మంచినీటి సరఫరా, పోచమ్మ బస్తీ మెయిన్ రోడ్డు గల్లీలో కలుషిత మంచినీటి సమస్య, మల్లికార్జున నగర్‌లో డ్రయినేజీ సమస్య, బతుకమ్మ కుంటలో మంచి నీటి సమస్య డ్రయినేజీ సమస్యలతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వీటిని అధికారుల దష్టికి ఎన్ని సార్లు తీసుకుపోయినా పరిష్కారం కావడంలేదని, సమస్యల పరిష్కారానికై ప్రజలతో కలిసి ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గ్రేటర్ మాజీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి , బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కష్ణ గౌడ్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు చుక్కజగన్, ప్రధాన కార్యదర్శి రమేష్ ముదిరాజ్, బీజేపీ నాయకులు మిరియాల శ్రీనివాస్, అచ్చిని రమేష్, రంగంపల్లి రాజు, సాయన్న, గోవింద అర్జున్, రామ్ రెడ్డి, నర్సింగ్ రావు ముదిరాజ్,మహంకాళి వెంకటేష్, శివకుమార్, సుజాత, శ్రవణ్, బీజేపీ డివిజన్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

మత్స్య శాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

- తెలంగాణ మత్స్య శాఖ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్



నవతెలంగాణ - అడిక్‌మెట్

రాష్ట్ర మత్స్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలని మత్స్య శాఖ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద మత్స్య శాఖ కాంట్రాక్టు ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఆయన హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ ద్వారా మెరిట్ ఆధారంగా మత్స్య శాఖలో ఫిషరీష్ ఫీల్డ్ ఆఫీసర్ (ఎఫ్ఎఫ్ఓ), విషరీష్ అసిస్టెంట్ (ఎఫ్ఏ), ఫిషర్ మెన్ (ఎఫ్ఎం) డేటా ఎంట్రీ ఆపరేటర్స్‌గా 193 మంది నియమితులయ్యారని తెలిపారు .రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ, రొయ్య పిల్లల పంపిణీ, సమీకృత మత్స్య అభివద్ధి పథకం (ఐఎఫ్‌డీఎస్), బీఆర్ఎస్‌పీఎంఎంఎస్‌వై లను 5 లక్షల మంది మత్య సహకార సంఘాల సభ్యులకు, సుమారు (38) లక్షల మత్స్యకారా కుటుంబాలకు, 4000 మందికి మత్స్య రైతులకు చేరవేసి తొలి ఏడాది రూ. 2,252 కోట్ల విలువైన మత్స్య సంపదను సష్టించడం జరిగిందన్నారు. ఏడు సంవత్సరాలలో మత్స్య సంపదలు 32 వేల కోట్లకు పెంచడంలో కీలక భూమిక పోషించిన మత్స్య శాఖ కాంట్రాక్ట్ ఉద్యోగులను మత్స్యశాఖ అభివద్ధిని దష్టిలో ఉంచుకొని తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. రెగ్యులరైజేషన్‌పై స్పష్టమైన ఉత్తర్వులు వచ్చే వరకు ఇలాగే నిరసనలు ఆందోళనలు కొనసాగిస్తాము అని హెచ్చరించారు. మత్స్యశాఖ కాంట్రాక్టు ఉద్యో గుల సంఘం నాయకులు ఏసుదాసు, కిరణ్ ,భవ్య శ్రీ శ్వేత, మౌనిక, కవిత, శ్రీ కన్య, పూర్ణచందర్ ,హరీష్ ,తదితరులు పాల్గొన్నారు

ఆదివాసి భాషా, సాంస్కృతిపై విస్తృతంగా పరిశోధన జరగాలి

- ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-ఓయూ

ఆదివాసీల బాషా సాంస్కృతిపై విస్తృతంగా పరిశోధన జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మి నారాయణ అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఓయూలోని ఎన్‌సీసీ గేటు నుంచి విద్యార్థులు ఆర్ట్స్ కళాశాల వరకు ఆదివాసీ వేషధారణతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీని రిజిస్ట్రార్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట ఆకుపచ్చ జెండాను ప్రొ. రేగ రాజేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆదివాసీలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రొ. ఆప్కా నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 74 సంవత్సరాలైనా నేటికీ ఈ దేశ మూలవాసులైన ఆదివాసీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని పేర్కొన్నారు. దేశంలోనే ఆదివాసి ప్రజల హక్కులు చట్టాలు అమలు జరగకపోవడంతో అడవులకే పరిమితమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఆదివాసుల జీవితాల్లో మార్పు లేదని గుర్తు చేశారు. గుసాడి, డోలు నత్యాలతో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆదివాసి ప్రొఫెసర్లు గుమ్మడి అనురాధ, కిషోర్, ఏఈ డబ్ల్యూ సి ఏ జాతీయ అధ్యక్షులు గొంది వెంకటరమణ, ఆదివాసి మహిళా చైతన్య శక్తి రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ పద్మజ వెంకటలక్ష్మి, ఆదివాసి రీసెర్చ్ స్కాలర్స్ సాగబోయిన పాపారావు, కల్తీ వెంకన్న, ఆరెం అరుణ్, హైపతిరావు, ఏఎస్ఎఫ్ ఓయూ అధ్యక్ష కార్యదర్శులు మడావి అజయ్, పూనెం వివేకవర్ధన్, అడిగిమెట్ హాస్టల్ విద్యార్థినిలు, కొమరం భీమ్ స్టడీ సర్కిల్ విద్యార్థులు, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..

ఇక ఆర్ట్స్ కళాశాల వద్ద ఆదివాసి విద్యార్థులు ఉద్యోగులు సందడి చేశారు. వారి వారి కళలు సాంస్కృతిక కార్యక్రమాలు,వారి వేష ధారణ లో ప్రదర్శించారు.



ఖైరతాబాద్ మండల్ నూతన రెవెన్యూ అధికారి నయుముద్దీన్‌ను సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్, పీ నాగరాజ్, తాఫైల్,సాయిలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛం అందజేశారు.
నవతెలంగాణ-బంజారాహిల్స్

కబ్జాల నుంచి హౌసింగ్ బోర్డ్ స్థలాలను కాపాడాలి

- సీపీఐ(ఎం) నగర కార్యదర్శి ఎం శ్రీనివాస్



నవతెలంగాణ-ముషీరాబాద్

బాగ్ లింగంపల్లిలోని హౌసింగ్ బోర్డ్ స్థలాలను కాపాడాలని సీపీఐ(ఎం) నగర కార్యదర్శి ఎం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బాగ్ లింగంపల్లిలో కబ్జాకు గురైన స్థలాలను సీపీఐ(ఎం) ముషీరాబాద్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాగ్ లింగంపల్లిలోని హౌసింగ్ బోర్డ్ ఖాళీ స్థలాలను స్థానిక బీజేపీ నాయకులు కబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. వాటి చుట్టూ ఉన్న ప్రహరీ గోడలు, కంచెలను తొలగించి రేకుల షెడ్డులు వేసి యథేచ్ఛగా కబ్జాలు చేస్తున్నారన్నారు. వీటిపై హౌసింగ్ బోర్డు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, అధికారులు, బీజేపీ నాయకులు కుమ్మక్కై, కబ్జాలు చేస్తున్నారన్నారని విమర్శించారు. ఈ కబ్జాలపై సీపీఐ(ఎం) అనేకసార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. హౌసింగ్ బోర్డ్ బిల్డింగ్‌ను, గోడలను డామేజ్ చేసి 3 నెలల నుంచి ఆఫీస్ అకామిడేషన్ బిల్డింగు కబ్జా చేసి ఫ్లెక్సీలు పెట్టిన బీజేపీనాయకులపై ఎందుకు అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేయరని ప్రశ్నించారు. సీపీఐ(ఎం) ముషీరాబాద్ నియోజకవర్గం కార్యదర్శి ఎం దశరథ్ మాట్లాడుతూ బాగ్‌లింగంపల్లిలో కబ్జాలకు గురైన హౌసింగ్ బోర్డ్ స్థలాలపై పూర్తిస్థాయి విచారణ జరగాలని అధికారులను డిమాండ్ చేశారు. ఒక్క బాగ్ లింగంపల్లిలోనే వాటర్ వర్క్ ఆఫీసు పక్కన ఆనుకొని ఉన్న హెచ్ఐజి టు 4 ఆఫీస్ అకామిడేషన్ బిల్డింగ్‌ను, పక్కనే ఉన్న ఖాళీ స్థలాన్ని షెడ్లు వేసి మరీ కబ్జా చేశారని తెలిపారు. పాలమూరు బస్తికి ఆనుకొని ఉన్న 800 గజాల స్థలాన్ని కబ్జా చేసినట్టు తెలిపారు. మానస ఎంక్లేవ్ పక్కన ఉన్న 1500 గజాల స్థలాన్ని కబ్జా చేసి ప్రహరీ గోడ నిర్మించారని.. వీటి కబ్జాల వెనుక మొత్తం స్థానిక బీజేపీ నాయకులు ఉన్నారన్నారు. ఈ కబ్జాలపై ఎంక్వయిరీ చేసి కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ ముషీరాబాద్ జోన్ కార్యదర్శి వర్గ సభ్యులు కే రమేష్, ఏ శ్రీరాములు, కే రాజు, శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

- నేడు రవాణా రంగ బంద్
- తెలంగాణ రవాణా రంగ కార్మికుల ఐక్యత సమితి జేఏసీ



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రవాణా రంగ కార్మికుల సమస్యలను పరిష్కరిం చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలంగాణ రవాణా రంగ కార్మికుల ఐక్యత సమితి జేఏసీ విమర్శిం చింది. బుధవారం జేఏసీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జేఏసీ కన్వీనర్లు ఎస్. దయానంద్, రుద్రాక్ష మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణలో వివిధ జిల్లాలలోని ఆటో షోరూం, ఆటో డీలర్లు ఆయా షోరూంలలో ఆటోలను బ్లాక్ చేసి హైదరాబాద్‌లో ఉన్న షోరూమ్ ల ద్వారా అమ్మకాలు జరుపుతున్నారని ఆరోపిం చారు. ఇలా చేయడం వల్ల ఆయా జిల్లాల్లో ఉన్న ఆటో డ్రైవర్లు జీవనోపాధికి ఆటో కొనుక్కోవలసిన అవసరం వస్తే హైదరాబాద్‌కు వచ్చి కొనుగోలు చేయడం భారంగా మారుతుందన్నారు. అసలు మోసం ఇక్కడే జరుగుతుందని, ఆయా జిల్లాలలో ఆటోలు లేనందున ఆటో కొనుగోలు చేయడానికి హైదరాబాద్ షోరూం, డీలర్ల వద్దకు వచ్చి కొనుగోలు చేయడం ద్వారా ఒక్కొక్క ఆటోపై దాదాపు రూ.50 వేల అధిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా షోరూం డీలర్లు ఈ విధానం మాను కోవాలని, లేకపోతే తమ ఐక్యత సమితి చర్యలు చేపడు తుందని ఆటో డీలర్లను హెచ్చరించారు. ఆటో డ్రైవర్ల సమస్యలపై ఈ నెల 5న తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పోలీసులు ఆటో డ్రైవర్లను మార్గ మధ్యలో నిర్దాక్షిణ్యంగా అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలిం చడాన్ని తమ జేఏసీ తీవ్రంగా ఖండిస్తున్న దన్నారు.రాష్ట్రవ్యాప్తంగా గురువారం అర్ధరాత్రి వరకు ఒక రోజు 'రవాణా రంగ బంద్'కు పిలుపునిచ్చారు.రవాణా రంగ కార్మికులు ఈ బంద్ కు సహకరించి విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఐక్యత సమితి జేఏసీ కన్వీనర్లు టి.రాజశేఖర్ రెడ్డి, బి.రామకృష్ణారెడ్డి, పి.సంపత్ రెడ్డి, రాంపల్లి మల్లేష్ గౌడ్, మల్లికార్జున్, ఈశ్వర్ పాండే, గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ స్వామి జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలి

- తెలంగాణ ముదిరాజ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి యాదగిరి ముదిరాజ్



నవతెలంగాణ-అంబర్‌పేట

నగర మాజీ మేయర్ కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ సంక్షేమ ముదిరాజ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి యాదగిరి ముదిరాజ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో కలిసి మంత్రిని కలిసి ప్రభుత్వం ఉత్సవాలకు అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా పుట్టి యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ కృష్ణస్వామి మునిరాజ్ నగర పాలకుడిగా పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారని, సమాజసేవా దృక్పథంతో మతసామరస్య సంస్థలను స్థాపించి ప్రజాదరణ పొందారని అన్నారు. కష్ణస్వామి ముదిరాజ్ 130వ జయంతి వేడుకలను ఆగస్టు 25న ఎస్‌కే సత్యకమల పంక్షన్ హాల్ గోవిందే నగర్. అంబర్ పేట్ నందు ఘనంగా నిర్వహిస్తామన్నారు. వేడుకలకు నగరంలోని ముదిరాజ్ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్రనాయకులు చింతల నవీన ముగిరాజ్, యం. సతీష్ ముదిరాజ్, గొప్ప అంజయ్య ముదిరాజ్, తూర్పు రామచందర్ ముదిరాజ్, కొరివి లక్ష్మణ్ మునిరాజ్, వి. బాల రాజ్ ముదిరాజ్, చింతల సత్యనారాయణ ముదిరాజ్, నగర అధ్యక్షుడు మహేష్ ముదిరాజ్, మోరశ్రీరాములు ముదిరించే, అనంతయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ట్యాంక్ బండ్ పై గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



ప్రజా గాయకుడు గద్దర్ విగ్రహాన్ని నగరంలోని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాల మహానాడు జాతీయ కమిటీ ఆధ్వర్యంలో బుధ వారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట అనేక మంది మాల మహానాడు కార్యకర్తలు నిరసన, ధర్నా చేపట్టారు.అనంతరం అంబేద్కర్ విగ్రహనికి, గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పిల్లి సుధాకర్, జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి, మలి దశ ఉద్యమంలో గద్దర్ కీలక పాత్రను పోషించారని, పీడిత వర్గాల కోసం అనేక పాటలు పాడి, ఆటలు ఆడి తన జీవితాన్ని త్యాగం చేశారని గుర్తు చేశారు.అభినవ అంబేద్కర్ అయిన గద్దర్ పేరిట ఒక మ్యూజియంను ఏర్పాటు చేయాలని, ఒక విశ్వ విద్యాలయం, ఒక జిల్లాకు గద్దర్ పేరు పెట్టాలని, అలాగే సాంస్కృతి సారధి సంస్థకు గద్దర్ పేరును నామకరణం చేయాలని, ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని, ప్రతి ఏడాది ఆయన పేరిట ప్రభుత్వం అవార్డులను ప్రకటించి ప్రదానం చేయాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్లను ప్రభుత్వం అమలు చేసేంత వరకు మాల మహానాడు ఉద్యమిస్తుందని హెచ్చరించారు. మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యం, నాయకులు శ్రీరాములు, వెంకటస్వామి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలపై ప్రజలకు అవగాహన

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ఎన్నికలు త్వరలో రానున్న నేపథ్యంలో ఈవీఎంలపై ప్రజల్లో అపోహలను తొలగించేందుకు అధికారులు అవగాహన నిర్వహిస్తున్నారు. అబిడ్స్ లోని



గోషామహల్ జిహెచ్ఎంసి -14 కార్యాలయంలో ఈవీఎం, వీవీ ప్యాట్ ఏర్పాటు చేసి కార్యాలయంలో సందర్శ నకు వచ్చే ప్రజలకు వాటిపై అవగాహన కల్పిస్తున్నారు. బ్యాలెట్ పేపర్‌లో ఓటు వేసేందుకు బటన్ నొక్కితే ఏ విధంగా కనిపిస్తుందనే వివరాలు తెలుపుతున్నారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని ఓటర్లు వినియోగించుకోవాలని డిప్యూటీ కమిషనర్ డి బాలయ్య కోరారు. ప్రతీరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు మాక్ పోలింగ్ తరహాలో ఈవీఎంలపై ప్రజలకు అవ గాహన కల్పిస్తున్నామన్నారు. జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఇంజినీరింగ్ డీఈ సుధాకర్ పోలింగ్ కోసం వినియోగించే ఈవీఎంలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మాక్ పోలింగ్, నమూనా బ్యాలెట్, ఈవీఎం మిషన్, వీవీ ప్యాట్ ఏర్పాటు చేసి ప్రజలకు, ఓటర్లకు అపోహలు తొలగిస్తున్నామన్నారు.

సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జోనల్ కమిషనర్ వెంకటేష్

నవతెలంగాణ-బంజారాహిల్స్



ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ వెంకటేష్ దోత్రే (ఐఏఎస్) అన్నారు. బుధవారం తొలి సారిగా జూబ్లీహిల్స్ డివిజన్‌లోని వార్డ్‌ను ఆయన సందర్శిం చారు. వార్డ్ ఆఫీస్‌లోని ప్రతీ డిపార్ట్మెంట్ కి సంబంధించిన అధికారులతో మాట్లాడి డివిజన్‌లో ఉన్న సమస్యలపై ఆరా తీశారు. వీలైనంత త్వరగా సమస్యలును పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అంతేకాకుండా త్వరలోనే జూబ్లీహిల్స్ డివిజన్- ఫిలింనగర్లో పాదయాత్ర చేసి సమస్యలను గుర్తించి వెనువెంటనే సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటేష్, డిప్యూటీ కమిషనర్ వి.ప్రశాంతి, స్థానిక కార్పొరేటర్ వెల్దంద వెంకటేష్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇన్‌చార్జ్ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సంజయ్ సింగ్, జీహెచ్ఎంసీ అధికారులు ఈఈ విజయ్ కుమార్, ఏఈ వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు దీపాదేవి, జ్యోతి, శంకర్,ఎల్లయ్య, ఆంధ్ర శ్రీను, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా లైబ్రేరియన్స్ డే వేడుకలు

నవతెలంగాణ-ఓయూ

జాతీయ లైబ్రేరియన్స్ డే వేడుకలు ఓయూ న్యాయ కళాశాల లైబ్రరీ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ రంగ నాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయాలకు రంగ నాథన్ అందించిన సేవలు ప్రశంసించారు. ఇక ప్రస్తుతం లైబ్రరీలో లైబ్రేరియన్స్ కషి, చొరవ ఎనలేనిదని లా కళశాల ప్రిన్సిపాల్ డా.డి.రాధిక యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ డా.ఆచల మునిగల్, డా.ఆర్.రత్నాకర్ రావు, సవిత,స్వామి, సతీష్‌తో పాటుగా గ్రంథాలయ ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలు లబ్దిదారులకు చేరేలా ఏర్పాట్లు

- డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

నవతెలంగాణ-ఓయూ

మైనారిటీల సంక్షేమానికి ప్రాముఖ్యతను కల్పిస్తున్నామని, ప్రభుత్వ పథకాలు లబ్దిదారులకు చేరేలా ఏర్పాట్లు జరుపుతున్నామని డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ముషీరాబాద్ మండలం పరిధిలో 36 మంది లబ్దిదారులకు షాదిముబరాక్ చెక్కులను బుధవారం సితాఫలమండీ తన క్యాంపు కార్యాలయంలో ఆయన అందించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమలులో ఉన్నన్ని సంక్షేమ పథకాలు ఏ ఇతర రాష్ట్రాల్లో లేవని, చిన్న పిల్లలు మొదలుకొని వయో వృద్ధుల వరకు అన్ని వర్గాల వారికీ వివిధ సదుపాయాలను కల్పిస్తున్నారని తెలిపారు. రూ.36 లక్షలకు పైగా విలువ చేసే చెక్కులను అందించారు. ముషిరాబాద్, మారే డ్‌పల్లి తహశీల్దార్‌లు పద్మా సుందరి,వెంకట లక్ష్మి కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, బీఆర్ఎస్ నేతలు తీగుల్ల కిషోర్ కుమార్, రామేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

కండ్ల ఆరోగ్యానికి...

ఈ రోజుల్లో చిన్న వయసులోనే కండ్ల సమస్యలతో బాధపడే వారు చాలా మంది ఉన్నారు. ఉద్యోగం చేసే చోట అదే పనిగా కంప్యూటర్ చూడటం, బయట తిరిగేపుడు దుమ్ము పడటం కండ్ల సమస్యలకు కారణం కావచ్చు. ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్‌ఫోన్ సర్వసాధారణమైంది. ఫోన్ ఎక్కువగా వాడటం కూడా కండ్ల సమస్యలకు కారణం కావచ్చు. అందువల్ల కండ్ల కాపాడుకోవడం తప్పనిసరి. అందుకు ఏమేం చేయాలో చూద్దాం...

- సాధారణంగా కంటి రెప్పలు మూసి తెరవటం చేస్తుంటాం. దీని వల్ల కండ్లు తాజాగా ఉంటాయి. కంటి అలసట నివారించేందుకు ఇది ఉపయోగపడుతుంది.
- కంప్యూటర్‌పై పని చేసేవారు కండ్ల రెప్పలు మూసి తెరవటం చాలా తక్కువగా చేస్తూ ఉంటారు. కాబట్టి వారు తమ కళ్ళను ప్రతి మూడు నాలుగు సెకన్లు ఒకసారి మూసి తెరుస్తూ వ్యాయామం చేయాలి.
- దగ్గరగా ఉన్న వస్తువుల వద్ద ఎక్కువ సమయం గడిపిన తర్వాత దూరపు వస్తువులను చూడటం ఒక అలవాటుగా పాటించాలి. వాకింగ్ లేదా కూర్చొని ఉండగా చుట్టూ దూరంగా ఉన్న వస్తువులను చూడటానికి ప్రయత్నిస్తూ ఉండాలి.
- కంటి చూపులో ఎలాంటి సమస్య అయినా కనీసం ఏడాదికి ఒకసారి చెకప్‌కు వెళ్లాలి. కంటి సంబంధిత రోగాలను గుర్తించడం, సరైన చికిత్సకు ఇలా చేయడం చాలా అవసరం.
- ఎయిర్ కండిషన్డ్ గాలి కండ్లలో తేమ లేకుండా చేస్తుంది. అందుకే ఏసీ ప్యానెల్‌ను కిందికి



లేదా ముఖానికి దూరంగా ఉండేలా చూసుకోవాలి. ఎయిర్ కండీషనర్ గాలి కండ్లను పొడిబార్చడం, అంధత్వం తో పాటు ఇతర కంటి రుగ్మతలకు కారణం కావచ్చు.
- దుమ్ము, ధూళీ వంటి వాటితో కండ్లు పాడయ్యే అవకాశం ఉంది. కాబట్టి దుమ్ము, ధూళీ, రసాయనాలతో పని చేసేవారు తప్పనిసరిగా రక్షణకు కండ్లద్దాలు ధరించాలి.
- కండ్లు ఒత్తిడిగా ఉన్నాయని భావిస్తే చల్లటి నీటితో కడగాలి. దీనిని రోజువారీ పనిగా అలవాటు చేసుకోండి. నీటితో కండ్లను కడగటం వల్ల అధిక ఒత్తిడి నుండి ఉపశమనం పొందటానికి, వాటిని తాజాగా ఉంచటానికి సహాయం చేస్తుంది.
- పడుకొనే ముందు కంటి మేకప్‌ను తొలగించుకోవాలి. రాత్రి కంటి మేకప్ తీయకపోతే ఇరిటేషన్ రావచ్చు. అంతేకాక ఆ మేకప్ కండ్లలోకి వెళ్ళే అవకాశం ఉంటుంది.
- నిద్ర లేకపోవడం వల్ల అలసట, తలనొప్పి, చూపు మసక బారేలా చేస్తుంది. చక్కటి నిద్ర మంచి చూపుకు, కంటి కండరాల విశ్రాంతికి సహాయం చేస్తుంది.
- తరుచూ గుడ్లు తీసుకోవడం వల్ల అందులోని పోషక పదార్థాలు చురుకైన చూపుకు సహాయపడతాయి. అలాగే వయసు సంబంధిత కంటి వ్యాధులను తగ్గిస్తాయి.
- ఆహారంలో కనీసం వారంలో రెండు సార్లు చేపలు ఉండేలా చూసుకోవాలి. చేపలలో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు ఉండుట వల్ల డ్రై-ఐ సింద్రోం నివారించేందుకు ఉపయోగపడుతుంది.
- నీరు అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు ఉత్తమమైన నివారణ మార్గంగా చెప్పవచ్చు. తరచుగా మసకగా ఉన్న దృష్టి నిర్జలీకరణ వల్ల కావచ్చు. అందువల్ల నీటిని తాగుతూ ఉండాలి.
- ఆహారంలో పాలకూర ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. పాలకూర అనేక కంటి సంబంధిత సమస్యలను నిరోధించడానికి సహాయపడుతుంది.

హాట్ హాట్ సూప్స్

చల్లని వాతావరణంలో వేడి వేడిగా కాఫీ, చాయ్, సమోసా, పకోడీ వంటి వాటిని తీసుకోవడానికి ఇష్టపడతాం. కానీ ప్రతిసారీ అవే టేస్ట్ చేస్తే రొటీన్‌గా అనిపిస్తుంటుంది కదా..! ఈ మధ్య కాలంలో టీ ఎక్కువ తాగినా అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. అందువల్ల వాటి స్థానంలో ఆరోగ్యం కోసం వేడివేడిగా సూప్ లాంటివి ఏవైనా తీసుకుంటే బాగుంటుంది కదా.! తక్కువ సమయంలో ఇంట్లోనే తయారు చేసుకునే ఈ సూప్‌లు తాగడం వల్ల ఆరోగ్యానికి ఆరోగ్యం... రుచికి రుచి...

లెమన్ కొరియాండర్ సూప్



కావలసిన పదార్థాలు : క్యాబేజీ తరుగు - పావుకప్పు, క్యారెట్ తరుగు - పావుకప్పు, బీన్స్ తరుగు - పావుకప్పు, నిమ్మరసం, కొత్తిమీర తరుగు - రెండు చెంచాల చొప్పున, ఆలూముక్కలు - అరకప్పు (ఉడికించి, చిదిమిన పేస్టు), మిరియాలు- ఎనిమిది, ఉప్పు - తగినంత.

తయారు చేసే విధానం : తరిగిన కూరగాయ ముక్కలన్నింటినీ ఒక గిన్నెలో వేసి అవి మునిగే వరకు నీళ్ల పోసి ఉడికించాలి. దానిలో నీళ్ల సగమయ్యాక స్టవ్ ఆపేసి వడకట్టాలి. కూరగాయ ముక్కలు ఉడికించిన ఈ నీటిలో మిరియాలపొడి, ఉప్పు, కొత్తిమీర వేసి ఐదు నిమిషాల పాటు మరిగించాలి. చివరిగా నిమ్మ రసం, ఉడికించి పెట్టుకున్న ఆలూ ముక్కల పేస్టును ఈ నీటిలో కలపాలి. రెండు నిమిషాల పాటు ఉడికించి స్టవ్ ఆపేస్తే సరి లెమన్ కొరియాండర్ సూప్ రెడీ.

మటన్ షోర్బా



కావలసిన పదార్థాలు : బోన్లెస్ మటన్- పావుకేజీ, మటన్ లెగ్ బోన్స్- అర కేజీ, పంచదార - చెంచా, పెరుగు- రెండు కప్పులు, మైదాపిండి- రెండు చెంచాలు, అల్లం- చిన్న ముక్క, దాల్చిన చెక్క- రెండు ముక్కలు, జీలకర్ర, ధనియాలు- రెండు చెంచాలు, లవంగాలు- నాలుగు, మిరియాలు - ఐదు, ఉప్పు - తగినంత.

తయారు చేసే విధానం : గిన్నెలో మటన్ ముక్కలు, బోన్స్, నీళ్ల, పంచదార, ఉప్పు, లంవంగాలు, మిరియాలు, ధనియాలు, జీలకర్ర, దాల్చిన చెక్క, అల్లం వేసి ఐదు కప్పుల నీళ్ల పోసి బాగా మరిగించాలి. మటన్ ముక్కలు ఉడికాక స్టవ్ ఆపేసి దానిలోని నీళ్లని వడకట్టాలి. మిగిలిన పదార్థాల్లోంచి మటన్ ముక్కలు, బోన్‌లను వేరు చేసి పెట్టుకోవాలి. మరొక గిన్నెలో పెరుగు, మైదాపిండి తీసుకొని కలపాలి. ఈ మిశ్రమాన్ని వడకట్టిన నీళ్లలో కలిపి బాగా మరిగించాలి. తర్వాత మటన్ ముక్కలు, బోన్స్ కూడా దానిలో వేయాలి. నీళ్ల ఉడికిపోతూ పైకి బుడగలు వచ్చేటప్పుడు మంట తగ్గించి ఐదునిమిషాల అలా ఉంచేసి, తర్వాత స్టవ్ ఆపేయాలి. అంతే ఘుమఘుమలాడే మటన్ షోర్బా రెడీ.

క్యారెట్ బెల్ పెప్పర్ సూప్

కావలసిన పదార్థాలు :
క్యారెట్ రెడ్ క్యాప్సికమ్, గ్రీన్ క్యాప్సికమ్, టొమాటో- అరకప్పు ముక్కల చొప్పున, ఎండు మిర్చి గింజలు, లవంగాలు, యాలకలు- అర చెంచా చొప్పున, మిరియాలు- పావు చెంచా, ఉప్పు- తగినంత.

తయారు చేసే విధానం :
ఒక గిన్నెలో క్యారెట్, క్యాప్సికం, టొమాటోలు ముక్కలు వేసి రెండు కప్పుల నీళ్ల పోసి అవి మెత్తగా అయ్యేవరకు ఉడికించాలి. స్టవ్ ఆపేసాక ముక్కల్ని మెత్తగా మెదపాలి. ఈ మిశ్రమాన్ని మరొక గిన్నెలోకి తీసుకొని ఎండుమిర్చి గింజలు, లవంగాలు, యాలకులు, ఉప్పు, మిరియాలు వేసి పావు కప్పు నీళ్ల పోసి కలపాలి. ఈ మిశ్రమాన్ని చిన్నమంటపై రెండు నిమిషాల పాటు ఉడికించి స్టవ్ ఆపేయాలి. దీన్ని వేడి వేడిగా తింటే చాలా టేస్టీగా ఉంటుంది.



చికెన్ కార్న్‌తో..

కావలసిన పదార్థాలు :
చికెన్- అరకేజీ, మొక్కజొన్న గింజలు- ఒక కప్పు, అల్లం పేస్టు- మూడు చెంచాల్లు, కొత్తిమీర తరుగు, జీలకర్ర- రెండు చెంచాల చొప్పున, పసుపు- అర చెంచా, వెల్లుల్లి - నాలుగు రెబ్బలు (తరిగి ఉంచుకోవాలి), ఉప్పు- తగినంత, నూనె- ఒక చెంచాలు, లవంగాలు, మిరియాలు- నాలుగు.

తయారు చేసే విధానం :
ఒక గిన్నెలో చికెన్ వేసి ముక్కలు మునిగేవరకు నీళ్ల పోసి, కొద్దిగా ఉప్పు, లవంగాలు, మిరియాలు వేసి మరిగించాలి. నీళ్ల సగానికి సగం అయ్యాక స్టవ్ ఆపేసి చికెన్ స్టాక్‌ను వడకట్టుకోవాలి. మొక్కజొన్న గింజలను మెత్తగా రుబ్బి పెట్టుకోవాలి. పాన్‌లో నూనె వేసి జీలకర్ర, అల్లం, వెల్లుల్లి వేసి వేయించాలి. వేగాక మొక్కజొన్న గింజల మిశ్రమం, పసుపు వేసి కొద్దిసేపు ఉడికించాక చికెన్ స్టాక్ పోయాలి. తర్వాత ఉప్పు, కొత్తిమీర తరుగు వేసి రెండు నిమిషాలాగి స్టవ్ ఆపేస్తే సరి. చికెన్ కార్న్ సూప్ తయారవుతుంది.



టొమాటో షోర్బా



కావలసిన పదార్థాలు :
శెనగపిండి- చెంచా, ఆవనూనె -చెంచా, జీలకర్ర - చెంచా, టొమాటో - ఎనిమిది (మీడియం సైజువి తరిగి పెట్టుకోవాలి), కరివేపాకు రెబ్బలు- నాలుగు, కారం - అర చెంచా, పంచదార, నిమ్మరసం- రెండు చెంచాల చొప్పున, నెయ్యి, కొత్తిమీర - ఒక్కో చెంచా చొప్పున.

తయారు చేసే విధానం :
శెనగపిండిలో ఒక కప్పు నీళ్ల పోసి బాగా కలపాలి. ఒక గిన్నెలో రెండు కప్పుల నీళ్ల పోసి టొమాటో ముక్కలు వేసి నాలుగు నిమిషాల పాటు మరిగించాలి. కొద్దిసేపటి తరువాత స్టవ్ ఆపేసి కరివేపాకు, కారం వేసి మెత్తగా చేయాలి. ఈ టొమాటో ప్యూరీని మరొక గిన్నెలోకి తీసుకొని, శెనగపిండి మిశ్రమం వేసి ఉడికించాలి. కొద్దిసేపటి తరువాత ఉప్పు, చక్కెర, నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఐదు నిమిషాల పాటు సన్నటి మంటపై ఉడికించి స్టవ్ ఆపేయాలి. కొత్తిమీర చల్లి, నూనె, ఎండుమిర్చి, ఆవాలు, జీలకర్రతో తాలింపు వేసి దాన్ని టొమాటో షార్బాపై వేసి సర్వ్ చేయాలి.

వెజిటేబుల్స్‌తో...

కావలసిన పదార్థాలు :
కారెట్ ముక్కలు - అరకప్పు, బఠానీ - అరకప్పు, ఉప్పు - రుచికి సరిపడా, స్వీట్ కార్న్ - అరకప్పు, ఆలూ - ఒకటి, క్యాబేజీ - అర కప్పు (తరిగినవి), బీన్స్ - అరకప్పు (తరిగినవి), అల్లం - రెండు చెంచాలు (తరిగి పెట్టుకోవాలి), మిర్యాలపొడి - అర చెంచా, కార్న్ ఫ్లోర్ - రెండు చెంచాలు

తయారు చేసే విధానం :
ఆలూ ముక్కలను మిక్సి జార్‌లో వేసి కొంచెం నీళ్ళు పోసి మెత్తని పేస్టులా చేసుకోవాలి. స్టవ్ మీద గిన్నె పెట్టి కొన్ని నీళ్ళు పోసి కారెట్ ముక్కలు, బఠానీ, స్వీట్ కార్న్, క్యాబేజీ, బీన్స్, అల్లం ముక్కలు అన్నింటినీ వేసి ఐదు నిమిషాల పాటు ఉడికించుకోవాలి. బాగా ఉడికిన తర్వాత గిన్నెలో కార్న్‌ఫ్లోర్ తీసుకుని అందులో కొన్ని నీళ్ళు పోసి ఉండలు లేకుండా కలిపాలి. ఈ మిశ్రమాన్ని ఉడికించుకుంటున్న వెజిటేబుల్స్ గిన్నెలో పోయాలి. అందులోనే ఆలూ పేస్టును కూడా పోయాలి. సన్న మంట కలుపుకుంటూ ఉడికించుకోవాలి. ఇందులో రుచికి సరిపడా ఉప్పు వేసుకోని కలుపుని దించుకోవాలి. అంతే వెజిటేబుల్ సూప్ రెడీ.



రేవంత్‌రెడ్డి.. తెలంగాణకు పట్టిన వ్యాధి

(మొదటిపేజీ తరువాయి)

సభలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీపై ఫైర్ అయ్యారు. హంతకుడే సంతాపం తెలిపినట్టుగా 50 ఏండ్ల నుంచి ఏమి అభివృద్ధి చేయకుండా ఇప్పుడు ఒకసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తామని రేవంత్ రెడ్డి అంటున్నాడని విమర్శించారు. మీ నాయకులంతా ఢిల్లీలో ఉంటారని, గల్లీలో ఏం జరిగినా మీరు ఢిల్లీకి వెళ్లాలని, కానీ బీఆర్ఎస్ పార్టీలో నాయకులు అందరూ గల్లీలోనే ఉంటారని, ఎవరికీ ఏ ఆపద వచ్చినా గల్లీ నాయకులను కలవచ్చని తెలిపారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఇవన్నీ ఒక్క కేసీఆర్ తోటే సాధ్యమయ్యాయన్నారు. నేటి పరిస్థితుల్లో కుంభకోణాల కాంగ్రెస్‌ను, మతోన్మాద బీజేపీని నమ్మొద్దని స్పష్టంచేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే ప్రతి ఒక్కరికి జన్ ధన్ పేరిట దనాధన్ అకౌంట్ తీసి ప్రతిఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు పడతాయన్నారని.. ఏ ఒక్కరికైనా ఇంతవరకు పడ్డాయా.. అని ప్రశ్నించారు. పొద్దున లేచిన్నుంచి హిందూ ముస్లిం పంచాయతీ తప్ప ఏమీ లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రూ.400 సిలిండర్ ధర ఉంటే పిరమాయే అన్న బీజేపీ.. ఇప్పుడు తమ ప్రభుత్వంలో రూ.1200లకు పెంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా రూ.70 ఉన్న పెట్రోల్‌ను రూ.115కు పెంచారని, బ్యారెల్ ధర తగ్గినా పెట్రోల్, డీజిల్ ధర పెంచారని, దాంతో కూరగాయలు, నిత్యావసర వస్తువుల ధరలూ పెరిగాయని తెలిపారు. బీజేపీ వాళ్లు ఎవరైనా కలిస్తే.. ఈ తొమ్మిందేండ్లలో వారు చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలు గల్లబట్టి నిలదీయాలని సూచించారు. నిజామాబాద్ ఎంపీ అరవింద్ తనకంటే వయస్సులో పెద్దవారైన, తండ్రితో సమానమైన సీఎం కేసీఆర్ గురించి చిల్లర మల్లరగా మాట్లాడుతున్నారని, ఇది పద్ధతేనా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని సంస్కారవంతంగా మాట్లాడే ప్రయత్నం చేయాలని, అరవింద్ ఎక్కడ పోటీ చేసినా డిపాజిట్ దక్కకుండా ఓడిస్తామని తెలిపారు.

సంపదపై సమాన హక్కు ఇవ్వండి

(మొదటిపేజీ తరువాయి)

ఒక్కరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రయివేటు పరం చేస్తున్నారన్నారు. బ్రిటీష్‌పాలకులపైనా, స్వతంత్ర్యం వచ్చాక మన పాలకులపైనా పోరాడి, కొట్లాడి తెచ్చుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడానికి మోడీ ఎవరు? అని ప్రశ్నించారు. బ్రిటీష్ పాలకుల కంటే దుర్మార్గంగా ఆయన వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కుల, మత, ప్రాంతాల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతూ ఓట్లు సాధించి గద్దెనెక్కడంపైనే బీజేపీ దృష్టి ఉందని ఆరోపించారు. మోడీ పచ్చి ఫాసిస్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. హక్కుల గురించి, పాలకుల విధానాల గురించి ప్రశ్నించే మేధావులు, రచయితలు, కార్మిక, రైతు సంఘాల నేతలు, ప్రజాస్వామికవాదులను ఉపా చట్టం కింద నిర్బంధించి వారు జైల్లోనే మగ్గేలా చేస్తున్న మోడీ సర్కారు తీరును ఎండగట్టారు. వలస కార్మికులు, కాంట్రాక్టు కార్మికుల వివరాలు కేంద్రం వద్ద లేవనటం దుర్మార్గమన్నారు. దేశంలో నిరుద్యోగం తీవ్రస్థాయిలో పెరిగిపోతున్నదనీ, అది యువతను పెడదోవ పట్టిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. దేశభక్తి ముసుగేసుకున్న మోడీ సర్కారు కార్పొరేట్లకు దేశాన్ని అమ్మేస్తున్నదని విమర్శించారు. దేశ రక్షణకు సంబంధించిన డిఫెన్స్ రంగంలోకి విదేశీ పెట్టుబడులకు ఎలా అవకాశం ఇస్తారని నిలదీశారు. ఢిల్లీ రైతాంగ పోరాటం విరమణ సందర్భంగా మోడీ సర్కారు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ సర్కారును గద్దె దింపాలంటే ఐక్యపోరాటాలను ఉధృతం చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. మహాపడావ్‌లో ఆర్డీ చంద్రశేఖర్(ఐఎన్‌టీయూసీ), జె.వెంకటేశ్, ఎం.వెంకటేశ్ (సీఐటీయూ), ఎం.నర్సింహ్మా(ఏఐటీయూసీ), ఎం.శ్రీనివాస్ (ఐఎఫ్‌టీయూ), రెబ్బా రామారావు(హెచ్ఎంఎస్), వి.ప్రవీణ్(ఐఎఫ్‌టీయూ), అనురాధ(ఐఎఫ్‌టీయూ), వి.వి.రత్నాకర్‌రావు(టీఎన్‌టీయూసీ), ఆంజనేయులు (ఏఐయూటీయూసీ), కార్మిక సంఘాల నాయకులు బి.వెంకటేశ్, అజయ్‌బాబు, మల్లేశ్‌యాదవ్, ఏ.నాగేశ్వర్‌రావు(మెడికల్ రిప్స్), పావని, సునీత, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయం కాదు.. బాధితులను ఆదుకోండి

(మొదటిపేజీ తరువాయి)

మాకినేని బసవపున్నయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం, నిత్యావసర వస్తువులను అందించారు. జయశంకర్- భూపాలపల్లి జిల్లా పరిధి మొరంచపల్లి గ్రామంలో వరద బాధితులకు పార్టీ జిల్లా కమిటీతో పాటు మాకినేని బసవపున్నయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వరదల్లో చనిపోయి, నష్టపోయిన సుమారు 170 కుటుంబాలకు రూ.1.20లక్షల ఆర్థిక సాయం అందజేశారు.

ఆ సందర్భంగా పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ.. బాధిత ప్రజలకు తమ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మోరంచపల్లిలో గత నెల 27న ఆకస్మాత్తుగా వచ్చిన వరదలతో గ్రామంలోని ప్రజలు సర్వం కోల్పోయారని తెలిపారు. నలుగురు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక స్వచ్ఛంద సంస్థలు, ట్రస్టులు ఆయా పార్టీలు ఎంతో మంది సాయం చేశారని, కానీ ప్రభుత్వాలు మాత్రం ఇప్పటికీ స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుల చట్టం కింద ఈ గ్రామాన్ని దత్తత తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి బందు



సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు గుర్రం దేవేందర్, వెలిశెట్టి రాజయ్య, ప్రీతి, శ్రీకాంత్, నాయకులు రవి, వంగాల లక్ష్మి, కోమల, శ్రీలత తదితరులు పాల్గొన్నారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలో ప్రాజెక్టునగర్ గ్రామంలో వరదలతో నష్టపోయిన 40 కుటుంబాలకు ప్రేరణ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులను అందించారు. అలాగే గ్రామానికి చెందిన రెహమాన్ కుటుంబంలో ముగ్గురు వరదల్లో కొట్టుకుపోయి మృతి చెందగా.. వారి కుటుంబానికి రూ. 20 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. వరదలు ముంచెత్తి 15 రోజులు కావస్తున్నా ఇప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి పరిహారం అందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరదల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం భారీగా జరిగి ప్రజలు కష్టాల్లో ఉంటే.. సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ధర్నాలు, రాస్తారోకోలు, ప్రజా పోరాటాల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి వరదల వల్ల నష్టపోయిన ప్రజల పక్షాన పోరాడుతున్నామని స్పష్టంచేశారు. వరదల నుంచి శాశ్వతంగా గ్రామానికి విముక్తి కలిగేలా సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు. పోడు భూములు సాగుచేసుకుంటున్న ప్రతి ఒక్కరికీ పట్టాలివ్వడంలో ప్రభుత్వం విఫలమైందని తెలిపారు.

అనంతరం ప్రాజెక్టునగం లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, జిల్లా కమిటీ సభ్యులు పొదిల చిట్టిబాబు, అంబాల పోశాలు, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గొంది రాజేష్, జిల్లా కమిటీ సభ్యులు కొట్టెం కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌కు అఖిలపక్షాన్ని పంపాలి

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పడిన రాష్ట్రానికి తొమ్మిదేండ్లుగా కేంద్రం అన్యాయమే చేస్తోందని, రాష్ట్రంపై కేంద్రానికి ఎందుకంత వివక్ష అని ప్రశ్నించారు. బుధవారం అవిశ్వాసంపై జరిగిన చర్చలో నామా నాగేశ్వరరావు మాట్లాడారు. 'దేశం అంటే రాష్ట్రల సమూహం. ప్రధాని స్థానంలో ఉన్నవారికి చిన్న రాష్ట్రం, పెద్ద రాష్ట్రం, మద్దతిచ్చే రాష్ట్రం, మద్దతుగా లేని రాష్ట్రం అన్న వ్యత్యాసం ఉండరాదు. కానీ తెలంగాణను కేంద్రం విస్మరిస్తోంది. తొమ్మిదేండ్లుగా అన్యాయం చేస్తూనే ఉంది' అని దుయ్యబట్టారు. ఏపీ విభజన చట్టం ప్రకారం తెలంగాణకు స్టీల్‌ప్లాంట్, ఖాజీపేట కోచ్‌ఫ్యాక్టరీ, ఐఐఎం, ట్రైబల్ యూనివర్సిటీలు ఇవ్వాల్సి ఉన్నా ఇవ్వలేదన్నారు. మెడికల్ కళాశాలలు, నవోదయ విద్యాలయాలు ఒక్కటీ ఇవ్వకుండా తెలంగాణను విస్మరించిందన్నారు. ఐటీఐఆర్ ప్రాజెక్టు మంజూరైనా దాన్ని రద్దు చేశారని, దీనిపై కేంద్రం సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ నీళ్ల ఇస్తున్న తొలి రాష్ట్రం తెలంగాణే అని కేంద్రం స్వయంగా మెచ్చుకుందని, అయితే ఈ ప్రాజెక్టుకు రూ.25 వేల కోట్ల సాయం అందించాలని నిటి ఆయోగ్ చెప్పినా కేంద్రం పెడచెవిన పెట్టిందన్నారు.

కేంద్రం ఏమాత్రం సహకారం అందించకున్నా, విద్యుత్ పంపిణీలో, తలసరి ఆదాయంలో రాష్ట్రం దేశంలోనే తొలి స్థానంలో ఉందని గుర్తు చేశారు. ఇక కేంద్ర ప్రభుత్వ 9ఏండ్ల హయాంలో దేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్ ధరలు విపరీతంగా పెరిగాయని, ప్రతి ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. ఇక మణిపూర్ ఘటనలు సిగ్గుతో తలవంచుకోవాల్సిన విషయాలని, ఇలాంటి సంఘటనల వల్ల దేశం ప్రతిష్ట అంతర్జాతీయంగా దిగజారిందని అన్నారు. ఈ అన్ని అంశాల దృష్ట్యా అవిశ్వాస తీర్మానానికి మద్దతిస్తున్నట్టు తెలిపారు.

గాంధీ మునిమనవడు అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

ద్వారా వెల్లడించారు. 'ఆగస్టు 9న క్విట్ ఇండియా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇంటి నుంచి బయలుదేరిన నన్ను స్వతంత్ర భారత చరిత్రలో తొలిసారిగా శాంత క్రూజ్ పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. తాతయ్యను బ్రిటీష్ పోలీసులు అరెస్టు చేసిన చారిత్రాత్మక తేదీనే నన్ను కూడా అరెస్టు చేసినందుకు గర్వ పడుతున్నాను' అని తుషార్ గాంధీ ట్వీట్ చేశారు. 'పోలీస్ స్టేషన్ నుంచి బయలుదేరడానికి నాకు అనుమతి లభించిన వెంటనే నేను ఆగస్టు క్రాంతి మైదాన్‌కు వెళ్తాను. ఆగస్టు కాంత్రి దిన్‌ను, అమరవీరులను స్మరించుకుంటాను' అని కూడా మరో ట్వీట్ చేశారు. మరికొద్ది సేపటి తరువాత తనకు అనుమతి లభించిందని, ఆగస్టు క్రాంతి మైదాన్‌కు వెళుతున్నట్లు తుషార్ గాంధీ ట్వీట్ చేశారు.

మరోవైపు, తీస్తా సెతల్వాద కూడా ఇదే విధంగా ట్వీట్ చేశారు. 'మహారాష్ట్రలో పోలీసు రాజ్యం. ఇరవై మంది పోలీసుల బృందం జుహూలోని నా ఇంటి బయట నిలబడి నన్ను జీజీ పారిల్ మోర్చాలో పాల్గొననీయకుండా అడ్డుకుంది' అని ట్వీట్ చేశారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను కూడా పోస్ట్ చేశారు. 2002 గుజరాత్ అల్లర్ల కేసులో సుప్రీంకోర్టు గత నెల 19న బెయిల్ మంజూరు చేయడంతో తీస్తా సెతల్వాద ప్రస్తుతం బయట ఉన్నారు. కాగా, తనపై నమోదైన 2002 గుజరాత్ అల్లర్ల కేసును కొట్టివేయాలని తీస్తా సెతల్వాద్ దాఖలు చేసిన పిటీషన్‌ను అత్యవసరంగా విచారించడానికి గుజరాత్ హైకోర్టు బుధవారం తిరస్కరించింది. సాధ్యమైనంత త్వరగా పిటీషన్‌ను విచారిస్తామని జస్టిస్ సందీప్ భట్ నేతృత్వంలోని సింగిల్ జడ్జి ధర్మాసనం తెలిపింది. 2002 గుజరాత్ అల్లర్ల కేసులో అప్పటి గుజరాత్ ప్రభుత్వంలోని ఉన్నతాధికారులను ఇరికించేందుకు కుట్ర పన్నారని, నకిలీ సాక్ష్యాలను రూపొందించారనే ఆభియోగాలను తీస్తా సెతల్వాద్ ఎదుర్కొంటున్నారు.

కేరళ కాదు..కేరళం

రాష్ట్రం పేరును మార్చాలని ఎందుకు కోరుతున్నామో సీఎం వివరించారు. 'మలయాళంలో రాష్ట్రం పేరును 'కేరళం' అని పిలిచేవారు. కానీ, ఇతర భాషల్లో మాత్రం కేరళ అని పిలుస్తున్నారు. స్వాతంత్ర్య పోరాటం కాలం నుంచి మలయాళం మాట్లాడే వర్గాల కోసం ఐక్య కేరళను ఏర్పాటు చేయాలన్న డిమాండ్ బలంగా ఉంది. అయితే స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్ లో మన రాష్ట్రం పేరును కేరళ అని రాసి ఉంది. అందువల్ల రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం దీన్ని 'కేరళం'గా సవరించి, రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్ లో పేర్కొన్న అన్ని భాషల్లో 'కేరళం'గా పేరు మార్చడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాం' అని పినరయి విజయన్ వివరించారు.

విచారణ నుంచి తప్పకున్న సుప్రీంకోర్టు జడ్జి

అక్టోబర్‌లో ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. హైకోర్టు సైతం ట్రయల్ కోర్టు తీర్పును సమర్థించింది. దీంతో విద్యార్థి నాయకుడు ఈ ఏడాది మేలో సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

ఈ అంశం మే 18న మొదటిసారిగా సుప్రీంకోర్టు ముందుకు వచ్చిన తర్వాత, ఢిల్లీ పోలీసులు కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడానికి మరింత సమయం కోరడంతో గతనెల 12న ఒకసారి, ఆపై అదే నెల 24న మరోసారి వాయిదా పడింది.

జస్టిస్ మిశ్రా ఈ ఏడాది మే 19న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అల్లర్లకు సంబంధించిన కేసుల్లో కల్పిత సాక్ష్యాలపై గుజరాత్ పోలీసు ఎఫ్ఐఆర్‌లో సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంపై జస్టిస్ ఎ.ఎస్ ఓకాతో విభేదించినందుకు ఆయన చివరిగా వార్తల్లో నిలిచారు. దీంతో ఈ కేసును త్రిసభ్య ధర్మాసనం విచారించగా ఆమెకు బెయిల్ మంజూరు చేసింది.

ముస్లిం వ్యాపారాలపై నిషేధం

(మొదటిపేజీ తరువాయి)

విడుదల చేశారు. హర్యానాలోని 50 పంచాయతీలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. హర్యానాలోని నూహ్ జిల్లాలో ఇటీవల మతపరమైన ఘర్షణలు జరిగాయి. ఇద్దరు హెూంగార్డులతో సహా ఆరుగురు మరణించగా పలువురు గాయపడ్డారు. హింసాత్మక సంఘటనల నేపథ్యంలో నూహ్ జిల్లాకు పొరుగున్న ఉన్న రేవారి, మహేందర్‌గఢ్, ఝజ్జర్ జిల్లాలకు చెందిన పంచాయతీలు ఒకే విధమైన లేఖలు విడుదల చేశాయి.

మరోవైపు, హిస్సార్ జిల్లాకు చెందిన కొంతమంది పంచాయతీ సభ్యులు కూడా ఇలాంటి డిమాండ్లు చేశారు. ముస్లిం ఉద్యోగులను తొలగించాలంటూ అన్ని షాపులకు రెండు రోజులు గడువు ఇచ్చారు. అలా చేయని షాపులు, వ్యక్తులను తాము బహిష్కరిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు దీనిపై స్పందించారు. ముస్లిం వ్యాపారుల ప్రవేశాన్ని నిషేధిస్తూ లేఖలు జారీ చేసిన పంచాయతీలకు షోకాజ్ నోటీసులు పంపాలని బ్లాక్ కార్యాలయాలను నార్నౌల్ సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ ఆదేశించారు.

హర్యానాలోని నూహ్ జిల్లాలో ఇటీవల మతపరమైన ఘర్షణలు చెలరేగాయి. గురుగ్రామ్, ఫరీదాబాద్, పల్వాల్, రేవారి, పానిపట్, భివానీ వంటి ప్రాంతాలకు ఇవి వ్యాపించాయి. ఈ హింసాత్మక సంఘటనలకు సంబంధించి 142 కేసులు నమోదయ్యాయి. అల్లర్లకు సంబంధించి పోలీసులు 312 మందిని అరెస్ట్ చేశారు. 106 మందిని అదుపులోకి తీసుకున్నారు.

నోరు అదుపులో పెట్టుకో..

(మొదటిపేజీ తరువాయి)

సీపీఐ (ఎం) స్పష్టం చేసింది. ఈ విషయంపై ఒక వర్గం మీడియా చేస్తున్న దుష్ప్రచారాన్ని పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్టు పొలిట్‌బ్యూరో ఆ ప్రకటనలో పేర్కొంది.

సీపీఐ(ఎం) రాజకీయ విధానాలు, సిద్ధాంతాలు తెరచిన పుస్తకంలా ఉంటాయన్నది వాస్తవం. అలాగే బీజేపీ హిందూత్వ, మతతత్వ భావజాలాన్ని సీపీఐ(ఎం) నిర్ద్వంద్వంగా తోసిపుచ్చుతోందన్న విషయం కూడా వారికి బాగా తెలుసు. అందుకే ఈ విధంగా దుష్ప్రచారాన్ని నిర్వహిస్తోందని సీపీఐ(ఎం) ధ్వజమెత్తింది.

నవతెలంగాణ



కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై..

ఐక్యంగా పోరాడుదాం

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి : సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో 'క్విట్ మోడీ' కార్యక్రమం

నవతెలంగాణ- విలేకరులు

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించేందుకు కార్మికులు, ఉద్యోగులు ఐక్యంగా పోరాడాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్ పిలుపు నిచ్చారు. బుధవారం క్విట్‌ఇండియా దినోత్సవం సందర్భంగా ఆ ఉద్యమ స్ఫూర్తితో బీజేపీ నుంచి దేశాన్ని కాపాడుకునేందుకు జాతీయ కార్మిక, ఉద్యోగ సంఘాలు 9,10 తేదీల్లో మహా పడావ్‌కు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా రాష్ట్రంలోని కార్మిక, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం జిల్లాల్లోని కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు నిర్వహించారు.

సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో చుక్క రాములు పాల్గొని మాట్లాడారు. తొమ్మిదేండ్ల బీజేపీ పాలనలో కార్మికులు, ఉద్యోగులకు భద్రత లేకుండా పోయిందన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. వేతనాల కోడ్‌తో కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి మంగళం పాడారని, పారిశ్రామిక సంబంధాల కోడ్ చట్టంతో సమ్మె హక్కును కాలరాశారని, సామాజిక భద్రతా కోడ్, వృత్తి సంబంధిత రక్షణ, ఆరోగ్యం-పని పరిస్థితుల కోడ్‌లతో పీఎఫ్, ఈఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులపై గొడ్డలి వేటు వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ పాలనలో సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థల్లో వంద శాతం వాటాలను కారు చౌకగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో పక్క పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలతో నిత్యవసరాల ధరల్ని పెరిగి ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. మతం, కులం, భాష, ప్రాంతం పేరిట భావోద్వేషాలను రెచ్చగొడుతూ.. దేశ స్వావలంబనకే ముప్పు వాటిల్లేలా పరిపాలన చేస్తున్న బీజేపీకి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా సమరశీలంగా పోరాడాలన్నారు.

ఖమ్మం ధర్నా చౌక్‌లోని పాత కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. మోడీ పాలనలో స్వదేశీ, విదేశీ పారిశ్రామికవేత్తల ఆర్థిక ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, 4 లేబర్ కోడ్‌లను తెచ్చారని, 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పొడిగించి పని భారం పెంచారని విమర్శించారు. యూనియన్లు పెట్టుకునే హక్కును నిరాకరిస్తున్నారని, కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనాలివ్వాలన్న చట్టబద్ధ ఆదేశాలను, న్యాయస్థానాల తీర్పులను బుట్టదాఖలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక సంక్షేమం, సాంఘిక భద్రత, ఉపాధి, ఉద్యోగ రక్షణ లేకుండా పోతున్నదన్నారు. దాంతో ఆర్థిక అసమానతలు తీవ్రమౌతున్నాయని, ఆర్థిక మాంద్యం మరింత ఉధృతం అవుతుందని, ఉపాధి కల్పన స్తంభించి నిరుద్యోగం పెరిగిందని తెలిపారు. మోడీ ప్రభుత్వ కార్పొరేట్ సంస్థల అనుకూల విధానాల వల్ల కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బ తింటున్నాయని తెలిపారు. బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఐక్య సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన మహా పడావ్ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతోందని విమర్శించారు. నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించి, క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందామన్నారు. సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఎదుట కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా చేశారు. పెద్దపల్లి జిల్లాకేంద్రంలో బస్టాండ్ వద్ద ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. 'క్విట్ మోడీ.. సేవ్ ఇండియా' అంటూ నినాదాలు చేశారు.

వీఆర్‌ఏలకు జూ.అసిస్టెంట్స్ హోదా వద్దు : హైకోర్టులో రిట్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని సుమారు 17 వేల మంది వీఆర్‌ఏలకు ప్రభుత్వం జూనియర్ అసిస్టెంట్స్ హోదా ఇవ్వాలన్న జీవో 81ని రద్దు చేయాలని కోరుతూ రెవెన్యూ శాఖలోని ఆఫీస్ అసిస్టెంట్లు హైకోర్టులో రిట్లు దాఖలు చేశారు. ఆదిత్య ,ఇతర ఆఫీస్ అసిస్టెంట్లు వేసిన ఈ రిట్‌ను గురువారం హైకోర్టు విచారించనుంది. వీఆర్‌ఏలకు ఇస్తే అభ్యంతరం లేదనీ, అయితే, చట్ట ప్రకారం ఆఫీస్ అసిస్టెంట్లకు ఇచ్చాకే ఇవ్వాలనీ, ప్రభుత్వ నిర్ణయం స్టేట్ మినిస్టీరియల్ సర్వీస్ రూల్స్, స్టేట్ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ ఆర్డర్లకు వ్యతిరేకమని ప్రకటించాలని కోరారు.

నవచిత్రం

ఆ.. యూనివర్సల్ ఎమోషన్ అందరికీ కనెక్ట్ అవుతుంది

చిరంజీవి నటిస్తున్న మాస్-యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళా శంకర్'. మెహర్ రమేష్ దర్శకత్వంలో రామబ్రహ్మం సుంకర ఈ భారీ బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను నిర్మించారు. ఈ చిత్రం ఈనెల 11న విడుదల కానున్న నేపథ్యంలో నిర్మాత అనిల్ సుంకర విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలను పంచుకున్నారు.

'చిరంజీవితో సినిమా చేయడం అనేది ఎవరికైనా ఒక కల.. ఆ కల ఇంత త్వరగా నెరవేరుతుందని ఊహించలేదు. చాలా మంది స్టార్స్‌తో సినిమాలు చేశాను. అయితే చిరంజీవి అనుభవం మా అందరికీ కలిసొస్తుంది. ఆయన చాలా చురుగ్గా ఉంటారు. మనతో మాట్లాడుతూనే .. సడన్ గా షాట్ రెడీ అయ్యిందని వాళ్ళు రాకముందే తెలుసుకొని వెళ్ళిపోతారు. ఆయన సమయపాలన అద్భుతం. 'వేదాళం' రీమేక్‌ను ఎఎం రత్నం చేద్దామని అనుకున్నారు. ఆయన నాకు బాగా క్లోజ్. వేరే వాళ్లకి అయితే ఇచ్చేవాళ్ళు కాదేమో. చిరంజీవితో సినిమా చేస్తున్నపుడు యూనిక్ సబ్జెక్ట్ కాకుండా రీమేక్ చేయడానికి కారణం 'భోళా శంకర్' సబ్జెక్ట్ నాకు చాలా ఇష్టం. ఈ సబ్జెక్ట్ వల్లే మాకు చిరంజీవి డేట్స్ వచ్చాయి. అలాగే చిరంజీవి ఈ సినిమా చేయడానికి మూలకారణం మెహర్ రమేష్. ఆయనకి కూడా ఈ సబ్జెక్ట్ చాలా ఇష్టం. రెండేళ్ళ క్రితమే ఈ సబ్జెక్ట్ చిరంజీవితో చెప్పారట. చిరంజీవికి చాలా బాగా నచ్చింది. ఈ సినిమా ఓపెనింగ్స్ విషయంలో మేము అనుకున్న ఓపెనింగ్స్ వస్తాయి. ఇదొక మాస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. అవుట్ పుట్ పై చిరంజీవి, మేము చాలా హ్యాపీగా ఉన్నాం. ఖచ్చితంగా వర్క్ అవుట్ అవుతుంది. ఆల్రెడీ వర్క్ అవుట్ అయిన ఫీలింగ్ ఉంది. బ్రదర్, సిస్టర్ ఎమోషన్ యూనివర్సల్. అందరికీ కనెక్ట్ బాగా అవుతుంది. ఇందులో సిస్టర్ పాత్రలో కీర్తి సురేష్ ఉండాలని ముందే నిర్ణయించుకున్నాం. మహతి సాగర్ ఆల్రెడీ ప్రూవ్ చేసుకున్నారు. పెద్ద స్టార్ సినిమా ఇస్తేనే నెక్స్ లెవల్‌కి వెళ్తారు. కొత్తవాళ్ళు పెద్ద మ్యూజిక్ డైరెక్టర్స్‌గా ఎదిగితే ఇండస్ట్రీకి కూడా మంచి పరిణామం. మహతి చాలా మంచి పాటలు ఇచ్చాడు. రీరికార్డింగ్ కూడా అద్భుతంగా చేశాడు. మహేష్ బాబుతో సినిమా చిత్రీకరణ చేసేటప్పుడు నేను ప్రతిరోజు సెట్‌లో వుంటాను. నాకు,మహేష్‌కి మధ్య ఆ బాండింగ్ ఉంటుంది. మిగతా సినిమా చిత్రీకరణలకు నేను ఉండను. అయితే భోళా శంకర్ చేసేటప్పుడు 'ఒక హీరోగా చెబుతున్న. ప్రతిరోజు మీరు సెట్‌లో ఉండాలి. నిర్మాత సెట్‌లో ఉంటే చిరంజీవి చాలా ఆనందపడతారు' అని మహేష్ చెప్పారు. 120 వర్కింగ్ డేస్‌లో దాదాపు 40 రోజులు చింజీవితో ఉన్నాను. ఇది చాలా మెమరబుల్ జర్నీ. మా 14 రీల్స్‌లో నెక్స్ ప్రాజెక్ట్‌గా బెల్లంకొండ శ్రీనివాస్‌తో ఓ సినిమా చేస్తున్నాం' అని తెలిపారు.



అనిల్ సుంకర





'గృహలక్ష్మి'ల గగ్గోలు

మూడు లక్షల కోసం ముప్పు తిప్పలు

- దరఖాస్తుల కోసం తీరని వెతలు
- అందుబాటులో లేని తహసీల్దార్లు
- ఆదాయ సర్టిఫికెట్ కోసం అగచాట్లు
- నేటితో ముగియనున్న మూడురోజుల గడువు
- నిరంతర ప్రక్రియ అంటున్న అధికారపక్ష వర్గీయులు

తేదీ పొడిగించాలని రాష్ట్రవ్యాప్తంగా డిమాండ్లు

మూడు లక్షల రూపాయల గృహలక్ష్మి పథకం కోసం మహిళలు ముప్పు తిప్పలు పడుతున్నారు. దరఖాస్తులకు మూడ్రోజులు మాత్రమే సమయం ఇవ్వడం.. గురువారం నాటితో గడువు ముగుస్తుండటంతో తహసీల్దార్ కార్యాలయాలకు పరుగులు తీస్తున్నారు. చాలా మంది మహిళలకు ఆదాయ సర్టిఫికెట్ లేకపోవడంతో ఇప్పటికిప్పుడు దానిని తెచ్చేందుకు తంటాలు పడుతున్నారు. పలు మండలాల్లో తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ఎవరూ అందుబాటులో లేకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు. సకాలంలో సర్టిఫికెట్లు ఇవ్వకపోతే తమకు లబ్ధి చేకూరు తుందో లేదోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే, అధికారులు మాత్రం అందు బాటులో ఉన్న ధ్రువీకరణలతో దరఖాస్తు చేస్తే సరిపోతుందని, విచారణ సమయం నాటికి నిర్దేశిత సర్టిఫికెట్లు పొందాలని చెబుతున్నారు. మరోవైపు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి బుధవారం మధ్యాహ్నం 'గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియని, దరఖాస్తుల విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని' ప్రకటించారు. అయినప్పటికీ దరఖాస్తుదారుల్లో టెన్షన్ తగ్గడం లేదు. సకాలంలో దరఖాస్తు చేయకపోతే తమను ఎక్కడ అనర్హులుగా పరిగణిస్తారోనని ఆవేదన వెలిబుచ్చుతున్నారు. గడువు పెంచాలని రాష్ట్రవ్యాప్తంగా డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. ఆందోళనలు జరుగుతున్నాయి. గడువు అంటూ ఏమీ లేదని, ఇదొక నిరంత ప్రక్రియ అని అధికారపక్ష వర్గీయులు అంటున్నారు.

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఆయా తహసీల్దార్ కార్యాలయాల్లో గృహలక్ష్మి పథకం దరఖాస్తులు వేసేందుకు బాక్స్‌లు ఏర్పాటు చేశారు. ఆరుబయట ఏర్పాటు చేసిన ఈ బాక్స్‌లకు ఎలాంటి భద్రతా లేదు. దరఖాస్తులు వేసేందుకు వీలుగా బాక్స్‌లకు రంధ్రం ఉన్నా తాళం వేయకపోవడం, పర్యవేక్షణ సిబ్బంది లేకపోవడంతో దరఖాస్తుదారులు మూత తీసి అప్లికేషన్‌లను పెట్టెల్లో వేస్తున్న దృశ్యాలు పలుచోట్ల కనిపించాయి.ఖమ్మం అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో వందలాది దరఖాస్తులతో రెండు పెట్టెలు నిండాయి. దరఖాస్తుదారుల అనుమానాలు నివృత్తి చేయడం కోసం బాక్స్‌ల వద్ద ఉండాల్సిన సిబ్బంది ఎక్కడ తిరుగుతున్నారో అర్థంకాని దుస్థితి. దీంతో దరఖాస్తుదారులు పలుచోట్ల గందరగోళానికి గురవుతన్నారు. కొన్ని తహసీల్దార్ కార్యాలయాల్లోనే ఈ ప్రక్రియ పకడ్బందీగా సాగుతోంది.

అందుబాటులో లేని తహసీల్దార్లు : ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో తహసీల్దార్ల బదిలీలు జరిగాయి. నూతన తహసీల్దార్లు కొందరు ఇప్పటికీ బాధ్యతలు తీసుకోలేదు. బాధ్యతలు తీసుకున్నవారిలో కొందరు సెలవులు, ఎన్నికలు, జీవో 58 విచారణ తదితర పనుల నిమిత్తం క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. ఆయా కారణాలతో తహసీల్దార్లు అందుబాటులో లేకపోవడంతో దరఖాస్తుదారుల్లో అయోమయ స్థితి నెలకొంది. ముఖ్యంగా ఆదాయ సర్టిఫికెట్ విషయంలో ఆందోళన నెలకొంది. గృహలక్ష్మి పథకంపై వినతిపత్రం ఇచ్చేందుకు ఆయా మండలాల నేతలు తహసీల్దార్ కార్యాల యాలకు వస్తున్నారు. వారు అందుబాటులో లేకపోవడంతో వెనుదిరుగుతున్నారు. ఖమ్మం రూరల్, కామేపల్లి, మరికొన్ని మండలాల్లో ఈ పరిస్థితి రెండ్రోజులుగా కొనసాగుతోంది. తహసీల్దార్లు లేనిచోట ఆర్‌ఐలైనా ఉండి సమాధానం చెప్పే పరిస్థితి లేదు.

మార్గదర్శకాల విషయంలోనూ గందరగోళం

మార్గదర్శకాలు, సర్టిఫికెట్ల విషయంలోనూ గందర గోళం నెలకొంది. ప్రభుత్వం, ప్రభుత్వాధికారుల నుంచి ఈ స్కీంపై పూటకో ప్రకటన ఇస్తుండటంతో దరఖాస్తుదారుల్లో గందరగోళ స్థితి నెలకొంది. తెల్లరేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, ఎలక్షన్ ఓటర్ గుర్తింపు కార్డు ఉంటే చాలనీ, కుల, ఆదాయ ధ్రువీకరణలతో పనిలేదని కొందరు అధికారులు చెబుతు న్నారు. దరఖాస్తుదారుని ఇంటి వద్దకు విచారణ నిమిత్తం వచ్చినప్పుడు సమర్పిస్తే సరిపోతుందంటున్నారు.

ఖాళీ స్థలం దస్తావేజులు, అదే గ్రామానికి చెందిన వారిగా నిరూపించుకునే ఆధారాలు ఉండాలంటున్నారు. బుధవారం మంత్రి ప్రశాంత్‌రెడ్డి ప్రకటనలో మాత్రం గ్రామకంఠంలో ఉన్న పాత ఇండ్లు, స్థలాలకు దస్తావేజు పేపర్లు ఉండవని, ఇంటి నంబర్ లేకుంటే ఖాళీ స్థలం ఉన్నా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇలా ప్రభుత్వం, అధికారుల నుంచి వెలువడుతున్న అస్పష్ట ప్రకటనలతో దరఖాస్తుదారులు అయోమయానికి గురవుతున్నారు.

తహసీల్దార్ కార్యాలయాలకు పోటెత్తిన అర్జీదారులు

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు చేసుకునేందుకు పల్లెల నుంచి తహసీల్దార్ కార్యాలయాలకు.. వార్డుల నుంచి మున్సిపాలిటీ కార్యాలయాలకు జనాలు పోటెత్తుతున్నారు. రెండ్రోజుల్లో ఒక్క ఆదిలాబాద్ జిల్లాలోనే 22వేల దరఖాస్తులు వచ్చినట్టు రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయాలు దరఖాస్తుదారులతో కిటకిటలాడు తున్నాయి. గడువు తక్కువగా ఉండటంతో గ్రామాల నుంచి మండల కేంద్రానికి భారీగా తరలివస్తున్నారు. ఆయా కార్యాలయాల్లో అధికారులు ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేశారు. గురువారంతో ఈ ప్రక్రియ ముగియగానే దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టనున్నట్టు అధికారవర్గాలు చెబుతున్నాయి. తొలి విడతలో నియోజకవర్గానికి 3వేల మంది లబ్దిదారులకు మంజూరు చేయడంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 30వేల మందికి సొంతింటి కల నెరవేరనుంది. మరోపక్క ప్రభుత్వం విధించిన గడువు మరీ తక్కువగా ఉందని.. అందరూ సకాలంలో దరఖాస్తులు చేయలేని పరిస్థితి ఉందని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు చెబుతున్నారు. మరికొంత కాలం గడువు పొడిగించాలని డిమాండ్ చేస్తున్నారు.

గడువు పొడిగించాలి



గృహలక్ష్మి పథకానికి దరఖాస్తుల కోసం ప్రభుత్వం మూడ్రోజులు మాత్రమే గడువు విధించడం సరికాదు. అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోలేకపో తున్నారు. ఇప్పటికీ చాలా మందికి దరఖాస్తుల విషయం తెలియదు. కొన్ని ధ్రువపత్రాలను సమకూర్చు కోవడంలోనూ జాప్యం జరుగుతోంది. ప్రభుత్వం ఈ అంశాలపై దృష్టిసారించి దరఖాస్తులకు గడువు పొడిగించాలి.

- దర్శనాల మల్లేష్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి.

అధికార పార్టీ నేతల పెత్తనం

దరఖాస్తు గడువు అయిపోయిందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తమ ప్రజాప్రతినిధులతో కలెక్టర్‌కు దరఖాస్తులు పంపించొచ్చని కూడా మంత్రి చెప్పారు. మంత్రి ఈ ప్రకటన చేయడానికి ముందే అధికార పార్టీ నేతలు తమకు సంబంధించిన దరఖాస్తులను సేకరించారు. తొలివిడత ప్రతి నియోజకవర్గానికీ 3000 ఇండ్లు మాత్రమే అనడంతో వేల సంఖ్యలో ఉన్న దరఖాస్తుదారుల్లో హడావుడి మొదలైంది. ఈ పథకం విషయంలో జిల్లాకో రూల్ ఉండటంతోపాటు దరఖాస్తు విధానంలోనూ తేడాలున్నాయి. అధికారికంగా ఎలాంటి దరఖాస్తూ అందుబాటులో లేకపోవడంతో స్థానిక ప్రెస్సుల్లో జీవో ఎంఎస్ నంబర్ 25, జూన్ 21, 2023న 'గృహలక్ష్మి దరఖాస్తు' పేరిట ముద్రించిన వాటిని కొనుగోలు చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలో 22 రకాల వివరాలతో దరఖాస్తు ఉండగా మరో జిల్లాలో మరో రకంగా ఉండటం గమనార్హం.

వారసత్వంగా వస్తోంది.. కాగితాలు ఏమీ లేవు

మా మామ నుంచి మాకు వారసత్వంగా ఇంటి స్థలం వచ్చింది. వారసత్వంగా వస్తున్న మా ఇంటి స్థలానికి ఎలాంటి కాగితాలూ లేవు. మరి మా పరిస్థితి ఎంటో అర్థం కావట్లేదు.

- సైదా, ఎం.వెంకటాయపాలెం, ఖమ్మం రూరల్

అధికారపార్టీ నేతలే పెత్తనం చేస్తున్నారు

అధికార పార్టీ నేతలు గృహలక్ష్మి స్కీం విషయంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అప్లికేషన్‌లు తీసుకుని వారికి అనుకూలమైన వారికి వచ్చేలా ప్రయత్నిస్తున్నారు. మా గ్రామంలో 200 మందికి పైగా ఇండ్లులేని వారుంటే 30 మందికి ఇస్తామంటున్నారు. గడువు తక్కువగా ఉంది. తహసీల్దార్లు అందుబాటులో లేరు. దరఖాస్తుదారులు ఆందోళనలో ఉన్నారు.

- నంద్ర ప్రసాద్, ఎంపీటీసీ ఎం.వీ.పాలెం.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.